ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, ఫిబ్రవరి 27, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- II నంబరు --3

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 8

## MONDAY, THE 27th FEBRUARY, 2006

12 L.A. VI S. VOL-- II No. - 3

8 - Phalgun , 1927 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా.(శ్రీమతి) కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఆరవ సమావేశము : తొమ్మిదవరోజు )**

**సోమవారము, ఫిబ్రవరి 27, 2006**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీ సమర్పణ
6. ప్రకటన
7. ప్రభుత్వ బిల్లు

   **2006,** ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ, ఆంధ్రప్రదేశ్ (స్వదేశీ మద్యం, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ), ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ చట్టముల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.1/2006) (ఆమోదించబడినది)

8. **2006-07** సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ (కొనసాగింపు)


---------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Today, I have received six adjournment motions. The adjournment motion notice given by Dr. N. Janardhan Reddy and others regarding lack of interest of the State Government in protecting the interests of the State in distribution and utilisation of Krishna Waters has been disallowed.

The adjournment motion notice given by Dr. G. Vijaya Rama Rao and others regarding fixing up of time frame for the implementation of Girglani Commission Report, to identify the non-locals in the remaining departments and to declare Hyderabad as part of the VI Zone has been disallowed.

The adjournment motion notice given by Sri Nomula Narasimhaiah and others regarding ill health and deaths of tribals in agency areas due to viral fevers and other diseases has been disallowed.

The adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding non-taking up of preventive measures for the prevention and treatment of viral fevers and T.B. in the tribal areas of Visakhapatnam has been disallowed.

The adjournment motion notice given by Sri G. Kishan Reddy regarding adoption of a resolution for the injustice done to the State in the railway budget for the year 2006-07 has been disallowed.

The adjournment motion notice given by Sri Komireddi Ramulu regarding injustice done to Andhra Pradesh State in railway budget and requesting to include Karimnagar-Nizamabad railway line work has also been disallowed.

Today, there is lot of agenda. We have 304s listed in the business and the General Discussion on Budget is also continuing. We have packed agenda today. So kindly cooperate. Now, I will take up the question hour. Question No.5012. Minister for School Education.

(తెలుగుదేశం పార్టీ  సభ్యులు కృష్ణా జలాలపైన అఖిల పక్షంలో చర్చించాలని ప్లకార్డ్సు ప్రదర్శించారు)

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు గిర్‌గ్లాన్ కమీషన్ నివేదిక అములుపై నిర్దిష్ట కాలపరిమితి విధించాలని ప్లకార్డ్సు ప్రదర్శించారు)

(సిపిఐ (ఎం), సిపిఐ పార్టీల సభ్యులు  మన్యం వాసులను విషజ్వరాల నుండి కాపాడాలని  ప్లకార్డ్సు ప్రదర్శించారు)

(భారతీయ జనతా పార్టీ సభ్యులు రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఖండించండని ప్లయికార్డ్సు ప్రదర్శించారు)

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: ఈ రోజు 304 ఉన్నాయి, బడ్జెట్‌పైన చర్చ ఉన్నది, బిల్లుు ఉన్నాయి, కావున దయచేసి కోపరేట్ చేయండి. పాలసీ మ్యాటర్ కాబట్టి we will take it up in the Demands for Grants.

(అంతరాయం)

విజయరామరావుగారు ఈ రోజు బడ్జెట్‌పైన మీరే మాట్లాడబోతున్నారు, ఇంతవరకు బడ్జెట్‌పైన ఒకే సభ్యుడు మాట్లాడాడు, ఇంకా వారి ఉపన్యాసం కూడా పూర్తి కాలేదు. నిన్న, మొన్న బడ్జెట్‌పైన చర్చ పూర్తి కాలేదు. ఈ రోజు బడ్జెట్ పైన మాట్లాడాలి.

(అంతరాయం)

You may take it up in your budget speech.

నరసింహయ్యగారు, వెంకటరెడ్డిగారు ఈ రోజు బడ్జెట్ పైన మీరే మాట్లాడుతున్నారు. ఇప్పుడు మాత్రం క్వొశ్చన్ అవర్, నరసింహయ్యగారు 6 అడ్జర్నమెంటు మోషన్సు నాకు వచ్చాయి, 6 అడ్జర్నమెంటు మోషన్సు తీసుకొని వాటి మీద మినిష్టర్‌గారిని మాట్లాడాలి అంటే ఎట్లా వుంటుంది. అడ్జర్నమెంటు మోషన్సు డిస్అలౌ చేశాను. మీకు మాట్లాడడానికి అవకాశాలు ఉన్నాయి, ఈ రోజు budget మీద మీరు మాట్లాడండి.

DR. G. VIJAYA RAMA RAO (Station Ghanpur): This is a burning issue, sir.

మిష్టర్ స్పీకర్: విజయరామారావు గారు ఈ రోజు బడ్జెట్‌పైన చర్చ ఉన్నది మీరు మాట్లాడబోతున్నారు. సాధ్యము అవుతుంది కాబట్టే మీకు చెబుతున్నాను.

(INTERRUPTIONS FROM SRI P. KESAV)

Kesav garu, the matter raised by you in the adjournment motion is about the Krishna Waters. Today, you will get an opportunity to speak in the budget and you can definitely seek clarification from the Government.

(INTERRUPTIONS FROM SRI NOMULA NARASIMHAIAH, SRI CHADA VENKAT REDDY AND DR. G. VIJAYA RAMA RAO)

You meet me in tea break and I will find a way out. You will not get an opportunity to speak now because all the adjournment motions have been disallowed.

Kesav garu, you send your request to me, I will consider it and let you know the position.

Vijayara Rama Rao garu, on Girglani Commission's report, you have an option of speaking in the budget today. You can avail that occasion.

(INTERRUPTIONS FROM DR. G. VIJAYA RAMA RAO)

You have made your point and I have disallowed it. I have made it very clear and asked you to meet me in tea break. If you want a specific discussion on it then you give me a notice under a different rule and I will examine it.

ఉ.8.40

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): హెల్త్ మినిస్టర్‌గారిని మీవద్దకు పిలవండి సర్.

MR. SPEAKER: During tea break, we will sort it out.

డా. జి. విజయరామారావు: బడ్జెట్‌లో మాట్లాడటం సాధ్యమయ్యే పని కాదు.

MR. SPEAKER: If you don't want to speak on the subject during the budget speech, meet me in my chambers so that I will try to take it up under different rule.

డా. జి. విజయరామారావు: ఆల్‌రెడి డిఫరెంట్ రూల్‌క్రింద ఇచ్చాము. ఈ అంశాన్ని 304 క్రింద టేకప్ చేయమని నోటీసు ఇచ్చినప్పటికీ అది ఈనాటివరకు రాలేదు.

MR. SPEAKER: You meet me in my chamber, I will find a way out.

డా. జి. విజయరామారావు: రూల్ ప్రకారం ఇచ్చాము కాబట్టే అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్: సభా సమయాన్ని వృథాచేయవద్దు. Let us not waste the time of the House.

DR. G. VIJAYARAMARAO: Is it not important? ఒక నిర్దిష్టమైన కాలపరిమితిని ప్రభుత్వం నిర్దేశించాలని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మీరు ఒక ఫ్లోర్ లీడర్. చర్చ చేయవద్దని నేను చెప్పటంలేదు, పద్ధతి ప్రకారం, రూల్‌క్రింద చర్చ చేపట్టాలి. మీరు ఈవిధంగా మాట్లాడుతూపోతే, you are only wasting your energy. You meet me in my Chambers, I will find a way out.

డా. జి. విజయరామారావు: మీ కార్యాలయంలోనే నోటీసు ఫైల్‌చేశాము.

మిస్టర్ స్పీకర్: ఇప్పటికే 10 నిమిషాలు అయిపోయింది. ఇది సమయం వృథాచేసే కార్యక్రమమే. డిస్‌ఎలౌ చేసినప్పటికీ under different rule మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తానని చెబుతున్నాను. While disallowing the adjournment motion, I have shown the option. You have to avail those options.

డా. జి. విజయరామారావు: చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం. ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్ నగర్): మేము లేవనెత్తిన విషయంపై కూడా ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MR. SPEAKER: This is not proper. You are representing a political party.

డా. జి. విజయరామారావు: ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం. రోజూ కాంట్రవర్షియల్ స్టేట్స్‌మెంట్స్ వస్తున్నాయి. రాజకీయ నాయకులు ఎవరికీ తోచినట్లు వారు మాట్లాడుతున్నారు, గందరగోళం సృష్టిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మీరు నా ఛాంబర్‌కు రండి, ఈ అంశాన్ని ఏవిధంగా చర్చించాలో మార్గాన్ని చూపిస్తాను. ఇప్పుడు ఈవిధంగా మాట్లాడుతూపోతే మీ సమయాన్ని, సభా సమయాన్ని వృథా చేసినట్లు అవుతుంది. దయచేసి సహకరించండి. I made it abundantly clear. You meet me in my chamber, I will advise you and guide you also. Kindly cooperate.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది సర్.

MR. SPEAKER: It is applicable to every one of you. సమయం ఈవిధంగా వృథాచేసి మరలా మాకు మాట్లాడటానికి అవకాశం రావటంలేదంటే ఎట్లా? Kindly cooperate.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, కరీంనగర్-నిజామాబాద్ రైల్వే లైన్ విషయంలో మీ ఛాంబర్‌లో ఒక మీటింగ్ పెట్టండి. You please call for a meeting.

MR. SPEAKER: You meet my in my Chambers, I will find a way out.

DR. G. VIJAYARAMARAO: Our Party is sincerely obliging your orders.

MR. SPEAKER: That is the reason why, I have came forward to help you.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): ముఖ్యమంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి సర్.

డా. జి. విజయరామారావు: కేబినెట్‌లో నిర్ణయం జరిగిన తరువాత కూడా కాలపరిమితి నిర్ధారించబడలేదు. స్థానికేతరులను గుర్తించే ప్రక్రియ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం చర్యలు చేపట్టటంలేదు. అన్ని శాఖలలోను అధ్యయనం చేయవలసిన అవసరం ఉన్నది.

MR. SPEAKER: You give me notice under different rule, I will examine it and permit you.

డా. జి. విజయరామారావు: ప్రభుత్వం పట్టించుకోవటంలేదు.

మిస్టర్ స్పీకర్: నేను చెప్పేది కూడా అదే. నేను ఇచ్చే సలహా మీరు పట్టించుకోండని చెబుతున్నాను. You meet me in my Chambers, I will find a way out. Please resume your seats. సమయం వృథాచేస్తే ఎవరికి లాభం?

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వివాహాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయుట

ప్రశ్న సంఖ్య.71 (5012)

సర్వశ్రీ ఎమ్. రాజశేఖర్ (చిలకలూరిపేట), నాదెండ్ల మనోహర్(తెనాలి) – గౌరవనీయులైన పాఠశాల విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మొదటి భార్యనుండి విడాకులు తీసుకోకుండా అనేకమంది రెండవ వివాహం చేసుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) రెండవ వివాహం చేసుకున్న వ్యక్తులకు చట్ట ప్రకారం శిక్షపడడం లేదనే విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, వివాహాల రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరిచేసేందుకు ప్రభుత్వంవద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?

**పాఠశాల విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ప్రభుత్వం ఇప్పటికే 2002లో 15వ చట్టాన్ని తీసుకొచ్చింది. దీనిని ఆంధ్రప్రదేశ్ వివాహాల నిర్బంధ రిజిస్ట్రేషన్ చట్టం అని పిలవడమవుతున్నది. ఈ చట్టం క్రింద నియమావళిని కూడా 24-9-2003 తేదీగల డబ్ల్యు.డి.సి.డబ్ల్యు. అండ్ డి.డబ్ల్యు (ప్రోగ్రాం) శాఖ ఎం.ఎస్.నం.35 జి.ఓలో జారీచేయడమైనది.

శ్రీ ఎమ్. రాజశేఖర్: అధ్యక్షా, పెద్దల సమక్షంలో శాస్త్రబద్దంగా వివాహంచేసుకుని చిన్నచిన్న కారణాలతో భార్యను వదిలేసి కోర్టునుండి చట్టబద్దంగా విడాకులు పొందకుండా వివాహంచేసుకున్న వ్యక్తులు చాలామంది ఉన్నారు. అంతేకాకుండా మొదటి వివాహం సప్రెస్‌చేసి రెండవ వివాహం చేసుకుంటున్న వ్యక్తులు కూడా ఉన్నారు. అమ్మాయిలకు ఏవేవో మాయ మాటలు చెప్పి ఏ గుడిలోకో తీసుకెళ్లి వివాహంచేసుకునే వ్యక్తులు కూడా ఉన్నారు. వారివారిమీద రిపోర్ట్ చేసినప్పుడు కోర్టులలో విచారణకు వచ్చినప్పుడు సాక్షాలు సరిగాలేవని, మ్యారేజ్‌కు సంబంధించిన సర్టిఫికెట్స్‌తో ఋజువుచేయలేకపోయారని పేర్కొంటూ రెండవ వివాహము చేసుకున్న వ్యక్తులకు శిక్షలు పడటంలేదు. మ్యారేజ్ అనేది కంపల్సరీగా రిజిస్టర్‌చేయాలి. మంత్రిగారు మాట్లాడుతూ 2002లో మ్యారేజ్ రిజిస్ట్రేషన్ యాక్ట్ తీసుకువచ్చామని చెప్పారు. ఇది ఎక్కడా అమలులోలేదు. ఇంతవరకు మ్యారేజ్ రిజిస్ట్రేషన్స్ సక్రమంగా కావటంలేదు. గ్రామాలలో ఉన్న వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేయటంకోసం పట్టణాలకు రావటంలేదు. వివాహం అయిన స్త్రీకి భద్రత కల్పించాలంటే మ్యారేజ్ రిజిస్ట్రేషన్స్ తప్పనిసరిగా జరగాలి. అందుకు కావలసిన మెషినరీ ఏర్పాటుచేయాలి. మ్యారేజ్ రిజిస్ట్రేషన్స్ ఎప్పటినుండి కంపల్సరీగా అమలులోకి తీసుకువస్తారో తెలియచేయాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.
ఉ.8.50 A.M.

శ్రీ నాదెండ్ల మనోహర్: సర్, మీ ద్వారా నేను మంత్రి గారిని కోరేదేమంటే నేషనల్ కమీషన్ ఆన్ ఉమెన్ కూడా వితిన్ థర్టీ డేస్ మేరేజ్ రిజిస్ట్రేషన్ కంపల్సరీగా చేయాలని గతంలో ప్రతిపాదించడం జరిగింది. సుప్రీం కోర్టు కూడా డైరెక్షన్స్ ఇవ్వటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2002వ సంవత్సరంలో ఈ చట్టాన్ని తెచ్చామని చెబుతున్నారు. ఈ చట్టాన్ని మండల్ లెవెల్‌లో కాని, గ్రామ లెవెల్‌లో కాని అమలు చేయడానికి ఏ విధంగా తీసుకెళతారో ఏవిధమైన ప్లాన్ చేశారో తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్ అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ మేరేజ్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఆల్‌రెడీ చట్టం వుందని చెప్పడం జరిగింది. అయితే ఇది కేవలం ప్రజానీకం కోసమేనా లేక చట్ట సభల్లో వున్న శాసనసభ్యులకు కూడా వర్తిస్తుందా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఈ మధ్య విశాఖపట్నం జిల్లాలోని పరవాడ ఎమ్ ఎల్ ఎ శ్రీ గండి బాబ్జి గారు విశాఖపట్నం జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా వున్నారు. వారు మొదటి భార్య వుండగానే.........

(మైక్ కట్ అయ్యింది)

మిస్టర్ స్పీకర్: అయ్యన్న పాత్రుడు గారూ, మీరొక విషయం వినండి. మిగతా సభ్యులపైన ఏదైనా అలిగేషన్ చేయాలంటే నోటీసు ఇవ్వాలి. అలా నోటీసు ఇవ్వకుండా అలిగేషన్ చేయడం - this is not proper. If there is any allegation, you are entitled to raise the matter by giving a notice as per the rules.

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు: ఇది అలిగేషన్ కాదు సర్..... వాస్తవాలున్నాయి. అలిగేషన్ అనుకుంటే నోటీసు కూడా ఇస్తాను. అధ్యక్షా, చట్టాలు చేసే వ్యక్తులు ప్రజలకు ఆదర్శంగా వుండాల్సిన అవసరముంది. చట్టాలను ఉల్లంఘించినవారిపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో మీరు చెప్పాల్సిన అవసరముంది సార్. ఆయన మొదటి భార్య గండి అరుణ.

MR. SPEAKER: You have made your point.

جناب سید احمد پاشاہ قادری ۔ شرعی اعتبار سے مسلمانوں کو دوسری شادی کرنے کیلئے طلاق لینے کی کوئی ضرورت نہیں ہے اور نہ ہی دوسری شادی کرنے کیلئے پہلی بیوی کی اجازت لینا ضروری ہے ۔ کیونکہ شرعی اعتبار سے مسلمان وقت واحد میں چار بیویاں رکھ سکتا ہے ۔ مسلمانوں میں شرعی اعتبار سے دوسری شادی کرنا کوئی جرم نہیں ہے ۔ مسلمانوں کی شادی رجسٹرڈ ہوتی ہے ۔سارے آندھرا پردیش میں شادیوں کا ریکارڈ قاضی صاحبان کے پاس تقریباً 150 سال کا ریکارڈ موجود ہے ۔ جب بھی مسلمان مرد و عورت کا نکاح ہوتا ہے وہ درج رجسٹرڈ ہوتا ہے ۔نکاح کی تکمیل کے بعد ریکارڈ کے طور پر ایک کاپی دلہے اور دوسری دلہن کو دی جاتی ہے اس کے بعد ایک کاپی خود قاضی صاحب اپنے ریکارڈ میں رکھتے ہیں ۔ ایک کاپی وقف بورڈ کو ریکارڈ کیلئے روانہ کرتے ہیں اور ایک کاپی محکمہ آرکائیز میں رکھتے ہیں ۔ میں ان باتوں کی وضاحت ضروری سمجھتے ہوئے اِن کی وضاحت کردیا ۔ اسلئے مسلمانوں کو Compulsory Registration of Marriage Act 15 of 2002 سے مستثنیٰ قراردیا گیا ۔

---

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER: The question is very clear. ఈ సభలో వున్న వ్యక్తులపై if you want to make an allegation - మీరు ఏదైనా అలిగేషన్ చేయాలనుకుంటే ముందుగా నోటీసు ఇవ్వాలి. Without giving the notice, you are trying to make an allegation against the Member. It cannot be allowed. I am just enlightening you the rule position. Let the Minister complete his reply.

(ఈ దశలో గౌరవ తెలుగుదేశం సభ్యులు శ్రీ సి హెచ్ అయ్యన్నపాత్రుడు, శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు, శ్రీమతి పీతల సుజాత ప్రభృతులతో వెళ్లి స్పీకర్ గారికి నోటీసు అందజేశారు.)

MR. SPEAKER: Let the Minister reply I will come back to you. You please go back to your seats. What is this? మీరు అలిగేషన్ చేయడానికి ముందు నోటీసు ఇవ్వలేదు. మధ్యలో ఇస్తున్నారు.దానిని ఎగ్జామిన్ చేస్తాను. మీరు వెళ్లి కూర్చోండి.

(ఈ దశలోతెలుగుదేశం సభ్యులు తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు.)

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి: అధ్యక్షా, వివాహాల రిజిస్ట్రేషన్ చట్టాన్ని 2002వ సంవత్సరంలో చేయడం జరిగింది. అలాగే 2003వ సంవత్సరంలో దానికి సంబంధించిన నియమావళిని జారీ చేయడం జరిగింది. అయితే ఈ చట్టం ప్రకారం వివాహాల రిజిస్ట్రార్లను మాత్రం ఇంకా నియమించలేదు.ఈ కారణంగా ఈ చట్టం అమలుకావడం లేదు. నెల రోజుల్లోగా వివాహాల రిజిస్ట్రార్లను నియమించి వివాహ రిజిస్ట్రేషన్ చట్టాన్ని అమలుచేయడానికి ప్రయత్నిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది చాలా సున్నితమైన సమస్య. చట్టాల వల్ల ఈ సమస్య పూర్తిగా నివారించబడడం కష్టమని ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసు. అయినా కూడా ప్రభుత్వం సాధ్యమైనంతవరకు పునర్వివాహాలను నివారించడానికి, బాల్యవివాహాలను అరికట్టడానికి ఈ వివాహ రిజిస్ట్రేషన్ చట్టాన్ని చేయడం జరిగింది. ఇటీవల సుప్రీం కోర్టు కూడా ఈ విషయమై ప్రస్తుతం వివాహాల రిజిస్ట్రేషన్లను విధిగా జరపాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. ఈ విషయాన్నిటిని కూడా దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చేసిన వివాహ రిజిస్ట్రేషన్ల చట్టాన్ని అమలుపరుస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ హెచ్. అప్పయ్య దొర (టెక్కలి) : చాలా కాలానికి అవకాశం వచ్చింది అధ్యక్షా, according to section 5 of Hindu Marriages Act, the marriage shall be solemnised in accordance with the rights and ceremonies of that particular community.

ఉ.9.00

SRI H. APPAIAH DORA: Speaker sir, section 5 of Hindu Marriage Act says that marriage shall be solemnised in accordance with the rights and ceremonies of the Hindu Community. The marriage will become binding and valid only after the seven steps are taken around the sacred fire. So it requires a little change in the Hindu Marriage Act itself.

What is meant by solemnsation? It means the performance of all the ceremonies. If we do not make change in the Hindu Marriage Act then every case under Section 494 of I.P.C., would be thrown out by the courts because solemnisation was not done with due performance of the ceremonies and customs, which are there in that community. Such being the case, I would like to submit to the august House that the word "solemnisation" should be replaced by some other expression in Section 5 of Hindu Marriage Act, 1955. Then only these marriages will be valid. What is required in this particular case is that a little change in the solemnisation. The marriage is not valid unless all the rights and ceremonies are performed, for example if only six steps are taken around sacred fire and the seventh step is not performed then the marriage becomes invalid as per the provisions of the Hindu Marriages Act.

(INTERRUPTIONS)

Please hear me. It is only because of this simple reason there are so many failures under Section 494 of I.P.C.

Section 5 of Hindu Marriages Act contemplates solemnisation of the marriage. Such solemnisation means due performance of all the ceremonies existing in that particular community, which includes "Saptapadi". If, the seventh step is not taken around the sacred fire then such a marriage is not valid.

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

MR. SPEAKER: Let him complete.

SRI H. APPAIAH DORA: I am not going against the verdict of the Supreme Court. My submission is that unless the word "Solemnsation" is replaced by some other expression, all these marriages would be invalid. కశ్యపస్య భరద్వాజ విశ్వామిత్రంచ గౌతమ జామదగ్ని వశిష్టశ్యసప్తైతే ఋషిపుంగవః, సప్తపదదేవతాతుభ్యమిదం సంప్రతతే నమః అంటే ఏడుగురు దేవతల సాక్షిగా నేను వివాహము చేసుకుంటున్నాను. నేను అగ్ని దేవుని సాక్షిగా వివాహము చేసుకుంటున్నానని అర్థం . That is the reason why it is incorporated in section 5 of Hindu Marriages Act, 1955 that if seventh step is not taken around the sacred fire, the marriage

becomes invalid. Therefore, I would like to submt to this august House that it requires a little change in the Central Government Legislation, for which this House has to recommend to the Union Government.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: పెద్దలు ఇచ్చిన సలహాను ఈ వివాహాల రిజిస్ట్రేషన్ చట్టాన్ని అమలు చేసే సమయంలో వారు ఇచ్చిన సలహాలను పరిగణనలోనికి తీసుకుంటాము. యాక్ట్ చెప్పాలంటే ఖచ్చితంగా చెబుతాను.

/అంతరాయం/

వద్దంటే ఎలా? ప్రశ్నలు వేశారు, సమాధానం చెబుతానంటే వద్దంటే ఎలా?

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు: సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం ఇది తప్పు ఈ రోజు సామాన్య ప్రజలే కాకుండా శాసనసభ్యులు చట్టాలు తెలిసిన వ్యక్తులు తప్పు చేస్తే శిక్షించవలసిన అవసరం ఉందా, లేదా? ఇంతకముందు ఆయన పార్లమెంట్ శాసనసభ్యుడు. గండిబాబ్జి అనే వ్యక్తి విశాఖపట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు . ఈ చట్టాన్ని ఉల్లంఘించారు...........

/అంతరాయం/

మిస్టర్ స్పీకర్: మీకు అవకాశం ఇచ్చింది అలిగేషన్ చేయడానికి కాదు. Without giving notice you should not make allegation. You should give notice in the right form. I would like to enlighten you about the rule position.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): పాయింట్ ఆఫ్ ఆర్డర్. Sir, my point of order is based on Rule 280 and 281 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. According to Rule 280, a Member while speaking shall not make a personal charge against a Member. Further, Rule 281 says that " No allegation of a defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the Member has given intimation to the Speaker and also to the Minister concerned. Provided that the Speaker may at any time prohibit any Member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation. " నోటీసు ఇచ్చారా? ఆ మెంబర్ హౌస్‌లో లేరు. పర్సనల్లీ ఎలిగేషన్ చేయవలసిన అవసరం ఏమి ఉంది? అది మా మెంబర్స్ అడిగిన ప్రశ్న. If they have anything to add then they can add to it without referring to the name of the Member.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్: పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు. He is only quoting about the rule. ది ఇష్యూ ఈజ్ వెరీ క్లియర్.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూల్): యస్ సర్. It is very clear and the Election Commission of India has also made it very clear.

మిస్టర్ స్పీకర్ : నోటీస్ ఇవ్వాలి. ఆ కన్‌సర్న్డ్ మెంబర్ హౌస్‌లో ఉండాలి. సబ్జెక్ట్ మీద మీరేమైనా అడిగితే అడగండి.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు: అక్కడున్న వాస్తవం చెబుతున్నాను. ఎవరైతే ఉన్నారో అతని మొదటి భార్య ఉండగా రెండవ భార్య విజయబాబ్జీ అనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉంది. ఆవిడ...........

/అంతరాయం/

మిస్టర్ స్పీకర్: ఖచ్చితంగా రూల్ పొజిషన్ చెప్పాను. అయ్యన్నపాత్రుడు గారూ I have enlightened you about the rule position. ప్రశ్న మధ్యలో నోటీసు పంపారు. You are trying to make an allegation against a Member, who is not present in the House and you have not given notice well in advance. This is not the procedure. మీరు ఆరోపణ చేసినప్పుడు ఆ మెంబర్ హౌస్‌లో ఉండాలి. మీరు ప్రశ్న మధ్యలో నోటీసు పంపారు. The Member is not present in the House and he has a right to defend himself. This is not proper. As per the rules, you have to give notice to the Member concerned also. The procedure is very clear.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, మా మెంబర్ మాట్లాడేది ఓన్లీ ఫ్యాక్ట్స్ హౌస్ దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికీ నోటీసు ఇవ్వాలంటే ఇచ్చాము. నోటీసు ఇచ్చినప్పుడు మన రూల్సు , సాంప్రదాయాలు ఎలా ఉన్నాయంటే నోటీసు ఇచ్చిన తరువాత, ఎవరైతే ఫ్యాక్ట్స్ చెబుతారో వారికి పర్మిషన్ ఇవ్వాలి. హౌస్‌లో ఆ సభ్యుడు ఉంటే పర్సనల్ ఎలిగేషన్ చెప్పుకోవచ్చు. సభ్యుడు లేనట్లయితే కూడా రెయిజ్ చేయవచ్చు. తరువాత వారు సభకు వచ్చినప్పుడు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవచ్చు. ఆ విధంగా కౌల్ అండ్ షక్దర్‌లో క్లియర్‌గా ఉంది.

MR. SPEAKER: I have just enlightened the House. We are in the midst of Question Hour. క్వశ్చన్ అవర్ మధ్యలో ఉన్నాము. Ayyanna Patrudu's contention is that it is a fact. The question before me is that he is trying to make an allegation against a Member. మీరు నోటీసు ఇప్పుడే ఇచ్చారు. ఇప్పుడే మాట్లాడుతానంటే ఎలా? Is this the procedure? You are well aware that a notice has to be given well in advance. ఈ ప్రశ్నకు సంబంధించి అనుబంధ ప్రశ్న అడగడానికి గౌరవ సభ్యులకు అవకాశం ఇచ్చాను. అలిగేషన్సు, ఆరోపణలు చేయడానికి కాదు. అలిగేషన్ చేయాలంటే వారు అడ్వాన్సుగా నోటీసు ఇవ్వాలండీ. అటువంటి పరిస్థితులు ఇక్కడ లేవు. అనుబంధ ప్రశ్నలు ఉంటే అడగవచ్చు. In the first instance, he is entitled to speak on the subject but he cannot make allegation against the Member. Secondly, he is also entitled to make allegation, provided that he should serve notice under proper rule.

ఉ.9.10

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : సార్, వారు చెప్పింది ఫ్యాక్ట్ అనడం పొరపాటు . you cannot misuse the House for personal allegation. వాళ్ల చర్చ చేయాలనుకుంటే అందరిమీద చర్చ చేద్దాం . ఎవరెవరికి ఎవరితో సంబంధాలున్నాయో చర్చ చేద్దాం , వారి నాయకులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎవరితో సంబంధాలున్నాయో డిబేట్ చేద్దాం . కాని అది సబబు కాదు . We cannot have a debate over this issue, this is not the forum for that.

శ్రీ కె. రోశయ్య : స్పీకర్ సార్, గౌరవ సభ్యులందరికీ నా మనవి ఏమంటే, ఈ సభ గౌరవాన్ని, ప్రతిష్టను దిగజార్చవద్దని, ఎటువైపునుంచైనా సరే. మొదటి భార్య నుంచి విడాకులు పొందకుండా రెండో వివాహం చేసుకుంటున్నారు, ఇలాంటి దురాగ తాలు జరుగుతున్నాయి, వాటిని ఎలా అరికట్టాలి, చట్టంలో ఏమి మార్పులు తీసుకరావాలి, రిజిస్ట్రేషన్స్ ఎలా చేయాలనే ప్రశ్న వచ్చింది ఈ రకమైన సంఘటనలు అక్కడక్కడ జరుగుతున్నాయని పత్రికలలో వస్తున్నాయి, వాటిని ఎలా నివారించాలనే విష యంపై ఆలోచన చేయడానికి ప్రశ్న వస్తే, ఈ సభలో ఒక గౌరవ సభ్యులుగా వున్నటువంటి వారి గురించి, ఆయన ప్రస్తుతం ఇక్కడ లేకపోయినా, పర్సనల్ ఇష్యూ వస్తే, అటువైపు వాళ్లు ఒకరి గురించి చెబితే ఇటువైపు వాళ్లు అక్కడ కూర్చున్న అర డజను మంచి పేర్లు చెబుతున్నారు. దీనివల్ల సభ ప్రతిష్ట పెరుగుతుందా, అని అడుగుతున్నాను. మనం ఎక్కడికి పోతున్నాం .

(ఈ దశలో టిడిపి సభ్యులు డా. ఎన్. జనార్ధన్ రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ – ఆయన డిసిసి అధ్యక్షులు కూడా – అని అన్నారు.)

సార్, జనార్ధన్‌రెడ్డిగారు ఏదో మాట్లాడుతున్నారు. పాపం, ఆయనకు అలవాటు, వాళ్ల సభ్యులు మాట్లాడుతున్నపుడు కూడా ఊరుకోరు, మధ్యలో మాట్లాడుతుంటారు. సార్, రామకృష్ణుడుగారు ఐదు సంవత్సరాలు స్పీకర్‌గా చేశారు, అనుభవం వున్నది, న్యాయవాదిగా అన్ని విషయాలు తెలిసినటువంటి వారు. సభలో చర్చ దారి తప్పుతున్నపుడు దారిలో పెట్టడానికి వారు ప్రయత్నం చేయాలి, కాని దానికి బదులుగా దారి తప్పుతున్న పరిస్థితులకు గరిటెడు ఆజ్యం పోయడానికి ప్రయత్నం చేస్తే ఎలా? పర్సనల్ అలిగేషన్స్ ప్రశ్నోత్తరాల సమయంలో వుంటాయా? ఆవిధంగా చేయడం సబబుగా వుంటుందా? ఒక మెంబర్‌కు సంబంధించిన ప్రశ్నకు ఉపప్రశ్నలుంటాయా? అనేక మందిపై ఆరోపణలుంటాయి, అవి నిజమని నేను చెప్పను. ఆరోపణలు, ప్రత్యారోపణలు, నీవు రెండు, నీవు మూడు, ఐదుగురు అంటే మనం ఎక్కడికి పోతున్నాం అధ్యక్షా? దీని వల్ల మన గౌరవం పెరుగుతుందా? మనల్ని ప్రజలు ఎన్నుకుని ఇక్కడికి పంపించింది ప్రజా సమస్యలను చర్చించడానికి. అంతేగాని ఒకర్నొకరు బండ బూతులు తిట్టు కుంటూ సభ ప్రతిష్టను దిగజార్చడానికి కాదు . ముందు మా మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి మనమంతా హుందాగా ప్రవర్తిద్దాం . దయచేసి మీరు ఈ సభను గౌరవంగా నడుపుకోవడానికి ప్రయత్నం చేయండని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు మా అందరికంటె సీనియర్ సభ్యులు . వారు కౌన్సిల్ లో చేశారు, అలాగే ఇక్కడ కూడా మెంబర్‌గా వున్నారు. సభా సంప్రదాయాలు వారికి తెలియనివి కావు. అన్నీ తెలుసుండీ కూడా కిరణ్ కుమార్ రెడ్డిగారు క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తుంటే ఎందుకు మౌనంగా కూర్చున్నారు? పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయకుండా చూడవలసిన బాధ్యత లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారిది. మీరు రూలింగ్ ఇచ్చారు, క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదని. తర్వాత మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. హౌస్‌ను సక్రమంగా నడుపుకోవ లసిన బాధ్యత లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారిది కదా ! ఎందుకు వారు ఆవిధంగా చేయలేదు? అధ్యక్షా, నేను చెప్పిందేమంటే, ఇది అలిగేషన్ కాదు, మెంబర్ వాస్తవం మాట్లాడుతున్నారు, అలిగేషన్ కానపుడు నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదన్నాను. పర్టి క్యులర్ మెంబర్ ఇక్కడ లేకపోయినా తర్వాత అతనికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే అవకాశం ఉంది. ఈరోజు లేకపోతే రేపు చెప్పుకోవచ్చు . కౌల్ అండ్ షక్థర్ బుక్‌లో ఈ విషయం చాలా క్లియర్‌గా వుంది, కావాలంటే చూడమని చెప్పాను. రూల్స్‌కు, సంప్రదాయాలకు నేను వ్యతిరేకంగా నేను చెప్పలేదు. మనం ఏవైతే రూల్స్, సంప్రదాయాలను అనుసరిస్తున్నామో వాటి గురించి మాత్రమే చెప్పాను. కిరణ్ కుమార్‌రెడ్డిగారు చర్చ పెట్టమన్నారు. ఈ హౌస్ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండవలసిన అవసరం వుంది. హౌస్ ఆదర్శంగా వుండకుండా, ఇక్కడ వున్న వారు తప్పులు చేస్తూ, ప్రజలు ఆదర్శవంతంగా వుండాలని చెబుతున్నారు, ఇది ఎంతవరకు సబబు? మీరు చెప్పినట్లుగానే ఎంక్వైరీ వేయండి, ఏవిధమైన సంఘటనలు జరుగుతున్నాయి, ఈ సభలో వున్న వారిలో ఎవరెవరు ఏవిధమైన క్రైమ్స్ చేస్తున్నారో విచారించడానికి ఒక హౌస్ కమిటీని వేయండి, తేలుద్దాం .

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు కిరణ్‌కుమార్ రెడ్డిగారు లేచి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే నేను సమర్థించలేదు. బహుశా వారు ఆ విషయాన్ని నోటీసు చేసినట్లు లేదు.

(ఈ సందర్భంగా టిడిపి సభ్యులు శ్రీ వై. రామకృష్ణుడు మైకు లేకుండా మాట్లాడుతూ– మీరు లేవలేదు కదా – అన్నారు)
మీరు లేచి మాట్లాడుతున్నపుడు మీకు అడ్డం రావడం నా సాంప్రదాయం కాదు, అప్పుడు మీరు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, తమరు చెప్పారు, ఇది పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్రింద కాదు, క్లారిఫికేషన్ కోసం అన్నట్లుగా తమరు ఉద్దేశ్యపడి అనుమతించారు. స్పీకర్ గారి అనుమతిని ప్రశ్నించే సాంప్రదాయం గల వాణ్ణి కాదు నేను. నాకు అనుకూలంగా వుంటే చెప్పనీయండి, , నాకు ఇష్టం లేకుంటే మీరెందుకు వారిని అనుమతించారని ప్రశ్నించే సాంప్రదాయం కాదు నాది, అందుకనే మౌనంగా వున్నానే తప్ప నేను సమ

ర్థించలేదు, క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ వుంటుందని నేను పొరపాటున కూడా చెప్పలేదు. అన్ని అనుభవాలున్న వారు, దయచేసి ఆలోచించండి. మీరు ఇది ఫ్యాక్ట్ అని చెప్పినంత మాత్రాన అది నిజం అయిపోతుందా? ఈ విషయంపై హౌస్ కమిటీ వేయమని అడుగుతున్నారు. హౌస్ కమిటీ ఛైర్మన్‌గా వారే వుండాలి, ఉండి విచారణ చేయమనండి. సార్, మనం ఎక్కడికి పోతున్నాం, దయచేసి ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, సభ్యులు అయ్యన్నపాత్రుడిగారికి, మిగతా వారందరికీ నేను చేయదలుచుకున్న విజ్ఞప్తి ఏమంటే, ఇదేమంత ముఖ్యమైన విషయం కాదు. ఇంతకంటె అత్యంత ప్రజా ప్రాముఖ్యత గల అంశాలు చాలా వున్నాయి. దీన్ని చర్చించడం వల్ల సభా గౌరవం పెరుగుతుందా? పెరగదు. సార్, రాష్ట్రంలో వున్న బిసి ల అభివృద్ధికి సంబంధించి, వారి ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన ప్రశ్న వుంది, దానికి సప్లిమెంటరీ రాలేదు. ఆర్‌టిసి, విద్యుత్ మీటర్లు తదితర విషయాలున్నాయి. గౌరవ సభ్యులందరికీ మనవి చేసేదేమంటే, అనైతికం సరైనది కాదు. దానికి సంబంధించి ఇక్కడ చర్చించడమన్నది అంతకంటె సరైనది కానిది మరొకటి లేదు. చాలా మంది రాజకీయ నాయకులకు సంబంధించి కోకొల్లలుగా పిట్ట కథలు చెబుతున్నారు. ఆ పిట్ట కథలకు ఆజ్యం పోసే విధంగా, ఆధారాలు ఇచ్చే విధంగా ఈ సభలో చర్చించడం అత్యంత బాధాకరం . కావాలంటే మీరు బయట మాట్లాడుకోండి. బిసి ల ఆర్థిక పరిస్థితులకు సంబంధించి సప్లిమెంటరీ రావలసివుండె, అది పోయింది. ఆర్‌టిసి సప్లిమెంటరీ కూడా పోయింది. మంత్రిగారికి ఈ సందర్భంగా తెలియజేసేదేమంటే, దయచేసి ఈ చర్చను ఇంతటితో ఆపండి. మంత్రిగారు చెప్పిన సమాధానంలో ఒక్కటి కూడా కరెక్టుగా రాలేదు. నేను కూడా ప్రాక్టీసు చేసిన అడ్వకేటునే. అమ్మా, తమరు ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. కస్టమరీ డైవోర్స్ అన్నది ఒకటుంది. దానికి సంబంధించి నెంబర్ ఆఫ్ రూలింగ్ ఉన్నాయి. శూద్ర వర్గాలు కాకుండా, పైన వున్నవారు, వేదాలు వ్రాసిన వారు, దానికి సమీపంలో ఉన్న వారికి మాత్రమే ఖచ్చితంగా రిటెన్ డైవోర్స్, లీగల్ డైవోర్స్ కావాలి. కస్టమరీ డైవోర్స్ విషయంలో it is accepted by the law. ఈ విషయం తమరికి తెలిసి వుండాలి. డైవోర్స్ విషయం గాని, మరొకటి గాని ఇంతటితో చాలించండి, ఇప్పటికే చాలా సమయం అయిపోయింది. చాలా ముఖ్యమైన ప్రశ్నలున్నాయి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ప్రశ్నకు సంబంధించి నేను స్పష్టంగా సమాధానం చెప్పాను. వివాహాలకు రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేస్తారా అన్నది ప్రశ్న . దానికి నేను సమాధానం చెప్పాను. ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి చెప్పాను. కోర్టు ఆదేశాలను అమలుపరుస్తామని కూడా చెప్పడం జరిగింది. పెద్దలందరూ ఇచ్చిన సలహాలను పరిగణలోకి తీసుకుంటామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Question No. 72(5145) has been postponed at the request of the Member.
ఉ. 9.20

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): అధ్యక్షా, ఇప్పుడు ఒక సభ్యుడు ఆరోపణ చేసారు. మనం సభలో విలువలను కాపాడవలసిన అవసరం ఉంది. ఎవరైనా మెంబర్ తప్పు చేసినప్పుడు, లా వాయెలేట్ చేసినప్పుడు మీరు యాక్షన్ తీసుకోవాలి. నేనేమంటున్నానుంటే, ఎథిక్స్ కమిటీకైనా పంపించండి లేకపోతే మీరు ఒకసారి రికార్డ్స్ తెప్పించుకొని ఏమి చేస్తారో చేసి హౌస్‌లో చెప్పండి. ఏ మెంబర్ అయినా సరే ఒక పద్ధతి ప్రకారం ఉండాలి, చట్టానికి కట్టుబడి ఉండాలి. ఒక అనుమానం వచ్చినతరువాత దాని పైన నిర్ణయం తీసుకోవలసింది మీరు. మొన్న ఢిల్లీలో కూడా పార్లమెంట్ మెంబర్, క్వశ్చన్స్ వేసినందుకు డబ్బులు తీసుకున్నారని, మెంబర్స్‌ని డిస్‌క్వాలిఫై చేసే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ మెంబర్స్ అంతా చాలా సింపుల్‌గా తీసుకుంటున్నారు. అది కరెక్ట్ కాదు. మనమే విలువలు మెయిన్‌టెయిన చెయ్యకుండా, కార్యక్టర్ మెయిన్‌టెయిన్ చెయ్యకుండా ప్రజలను మెయిన్‌టెయిన్ చేయమనడం కరెక్ట్ కాదు. మీరు యాక్షన్ తీసుకోండి, వెరిఫై చెయ్యండి, చర్య తీసుకొని మాకు చెప్పండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఏదైనా కంప్లెయింట్స్ ఇవ్వడానికి టైం ఇచ్చి, ఫలానా టైం లోపల కంప్లెయింట్స్ ఇవ్వమంటే , ఎవరి దగ్గర ఏ సమాచారం ఉందో అన్నీ రాసి ఇస్తారు. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మీరు తీర్పు ఇవ్వండి. ఒక్క మెంబర్ విషయంలో కాదు. ఎవరెవరి మీద ఆరోపణలున్నాయో అవన్నీ కుడా గడువు ఇచ్చి తమరు తీసుకోండి, విచారణ చెయ్యండి, మాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య గారు, రామకృష్ణుడు గారు , the leader of the opposition has made the suggestions. దానిపైన the Legislative Affairs Minister while supporting that has also made a few remarks regarding the procedures to be adopted in that matter. The question before the House is that when an allegation is being made by a Member, an appropriate notice is to be given in advance. తప్పనిసరిగా మనం ఆదర్శవంతంగా ఉండాలి. దాంట్లో రెండవ ఒపీనియన్ లేదు. But, at the same time, while making an allegation, you all know pretty well that certain rules of procedures have to followed. It is honored House and this House has also got the Committee on Ethics which relates to the behavior and standards of the Members in the House. As the Public Representatives, we have to be exemplary to the people by whom we have got elected. There is no second opinion on that. Now we will go to the next question.

Y. RAMAKRISHNUDU: What is the conclusion.

MR. SPEAKER: The conclusion is very clear. The Minister for Legislative Affairs has made it very clear and I will examine it.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు చాలా విషయాలు చాలా రకాలుగా చెప్పారు. చాలా మాటలు మాజీ సభ్యుల మీద వచ్చాయి. వారి పై ఇక్కడ మాట్లాడుకోవడం భావ్యం కాదు. వీటి మీద ఎంక్వయిరీ చెయ్యవద్దని నేను అనడం లేదు, వాస్తవాలు బయటకి తీయవద్దని నేను అనడం లేదు. మనకు ఎథిక్స్ కమిటీ ఉంది. ఎవరి వైపు నుండి ఏ రకంగా వచ్చినా సరే వాటికి సంబంధించిన గ్రీవెన్సెస్ కావాలి. సామాజిక కట్టుబాటు కావాలి. అవి తియ్యండి. మా దగ్గర ఎప్పుడూ చెబుతుంటారు పొట్ట కోసం వృత్తి చేస్తున్నవారు ఇద్దరు బాగా తగాదా పడి ఊళ్లో ఉన్న పెద్ద మనుషుల పేర్లు బయటకు తీసారు, అట్లా ఉంది ఇది. ఏమిటి ఇది, ఎందుకు ఇది?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, రాజకీయనాయకులకు విలువలుండాలి. రోశయ్య గారు చెప్పిన దానికి మాకు ఏమి అబ్జెక్షన్ లేదు. దీని మీద చర్చ జరిగితే మనం కూడా విలువలను పెంచుకోడానికి అవకాశం ఉంటుంది. వేరే వాళ్ల చర్చించడం కరెక్ట్ కాదు. మీ దగ్గరకు కంప్లెయింట్ వచ్చింది. ఎం.ఎల్.ఏల కార్యక్టర్స్, వాల్యూస్‌కి ఎథిక్స్ కమిటీ పెట్టారు. మీరు ఏ విధంగా వెరిఫై చేస్తారో చెయ్యండి. దాని పై మీరు ఏ విధమైన యాక్షన్ తీసుకుంటారో మాకు చెప్పండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, పరిస్థితి ఎట్లా ఉందంటే, మన వ్యక్తిగత జీవితాలకు సంబంధించినటువంటి ఒక అంశం చర్చకు వచ్చింది. ప్రజాప్రతినిధుల యొక్క జీవితాలపై ప్రజలలో చర్చకు వచ్చింది. మన వ్యక్తిత్వం పైన చర్చ జరుగుతుంది. మనం ఎంతో ఆదర్శంగా ఉండాలి. మనం ఆదర్శంగా ఉంటే, ప్రజల పైన, సమాజం పైన ఆ ప్రభావం పడుతుంది. మనం ఇతర నాయకులు ఏ విధంగా ఉండేవారో అప్పుడప్పుడూ ఈ సభలో చర్చించుకుంటుంటాము. నైతిక విలువలు దిగజారిపోతున్నాయని మనం పదే పదే అనుకుంటున్నాము. వ్యక్తిత్వం అనేది చాలా అవసరం. దీనిపైన ప్రతిపక్ష నాయకులు, రోశయ్య గారు స్పందించారు. ఈ వ్యక్తితం అనేది చర్చించుకోడం మనకు మనమే మన పేగులను బయటకు తీసుకోవడం

అవుతున్నది. దీనికి ఒక వే అవుట్ చూపించాలని కోరుతున్నాను. మనకు ఎథిక్స్ కమిటీ ఉంది, దాని ద్వారా ఏ విధంగా పరిష్కారం చేయగలుగుతారో చెయ్యండి. ఏదేమైనా ఆదర్శవంతమైన జీవితం ఉండడం చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

## ఆర్.టి.సి.ప్రయాణీకుల నుండి సర్‌ఛార్జి వసూలు

ప్రశ్న నెం. 73(5251)

సర్వశ్రీ జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట), పి. వెంకట కృష్ణారావు (కొవ్వూరు), ఎం.ఏ గఫూర్ (కర్నూలు), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), నోముల నర్సింహయ్య, టి. వీరభద్రం (ఖమ్మం ), కె. లక్ష్మణమూర్తి (నాగూరు), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం), సున్నం రాజయ్య (భద్రాచలం), కె. వెంకట నరసయ్య (మధిర), పాటూరు రామయ్య (నిడుమోలు) – గౌరవనీయులైన సహకార, రవాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. జాతీయ రహదారులపై ఆర్.టి.సి చెల్లిస్తున్న టోల్ పన్నును సర్ ఛార్జీ రూపంలో ప్రయాణీకుల నుండి వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ప్రయాణీకులపై విధించిన సర్ ఛార్జ్ వివరాలేమిటి?

ఇ. అధనపు భారం నుండి ప్రయాణీకులను కాపాడడానికి తీసుక్వోలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

**సహకర, రవాణ శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మినారాయణ):**

అ. అవునండీ.

ఆ. సదరు టోల్ ప్లాజాల మీదుగా వెళ్లే ఆర్డినరీ బస్సు సర్వీసుల విషయంలో, టోల్ ప్లాజా ఒక్కింటికి ఒక్కొక్క ప్రయాణీకుడికి ఒక రూపాయి చొప్పున టోల్ ప్లాజా యూజర్ ఫీజును వసూలు చేయడమవుతున్నది. అయితే, ఈ ప్రయాణం 10 కి.మి లకు మించి ఉండాలి. ఇతర రకాల బస్సులంటే ఎక్స్‌ప్రెస్, లగ్జరీ, హైటెక్, ఎ.సి.స్లీపర్ కోచ్, గరుడ బస్సుల విషయంలో టోల్ ప్లాజా ఒక్కొక్క ప్రయాణీకుడికి రెండు రూపాయల చొప్పున టోల్ ప్లాజా యూజర్ ఫీజును వసూలు చేయడమవుతున్నది.

ఇ. టోల్ ప్లాజా యూజర్ ఫీజు చెల్లింపు నుండి ఏ.పి.ఎస్.ఆర్.టిసి బస్సులను మినహాయించవలసిందిగా కోరుతూ "ంరత జాతీయ రహదారుల సంస్థ" కు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి ఒక వినతిపత్రాన్ని ఇచ్చింది. వారి నుండి సమాధానం అందవలసి ఉన్నది.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా టోల్ గేట్ దగ్గర నుండి వసూలు వస్తున్నటువంటి పన్ను అంతా కూడా ఏ.పి.ఎస్.ఆర్.టి.సి వాళ్లు ప్రయాణీకుల మీద భారం మోపుతున్నారు. ఇది జనవరి, 19 నుండి ఏ.పి.ఎస్.ఆర్.టి.సి వాళ్లు అమలు చేస్తున్నారు. టోల్ గేటును ఉపయోగించుకొని ఆర్.టి.సి వాళ్లు కొంత లాభాన్ని పొందాలని ఆలోచన ఉన్నట్లు కనిపిస్తుంది. నేషనల్ హై వే అథారటీ వాళ్లు ప్రతి యాభై, అరవై కి.మి దగ్గర ఒక టోల్ గేట్ ఏర్పాటు చేసారు. ఏర్పాటు చేసి, ఎక్స్‌ప్రెస్ అయితే రెండు రూపాయలు, ఆర్డినరీ అయితే ఒక రూపాయి చొప్పున వసూలు చేస్తున్నారు. దీని ద్వారా ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ మధ్య కాలంలో డీజిల్ రేట్లు పెరుగుతాయని ఆర్.టి.సి వాళ్లు ప్రయాణీకుల పైన అధనపు భారం మోపారు. దీంతో ప్రయాణీకులు ఇబ్బంది పడుతుంటే, టోల్ ఫీజ్ అని చెప్పి ఇంకా అధనపు భారం మోపడం ఎంతవరకు సబబని మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.9.30

హైదరాబాద్ నుండి విశాఖపట్టణం వెళ్లాలంటే 8 టోల్‌గేట్స్ ఉన్నాయి. దాని వల్ల అదనంగా ప్రతి ప్రయాణీకుడు మీద రూ.16 ల భారం పడుతుంది. అలాగే విజయవాడ నుండి బెంగళూరు మధ్య 8 టోల్‌గేట్స్ ఉన్నాయి. అదనంగా రూ.16 భారం పడుతుంది. ఉదాహరణకు మంత్రిగారి జిల్లానే తీసుకుందాము. గుంటూరు నుండి విజయవాడకు నాన్ స్టాప్ బస్సులు తిరుగుతుంటాయి. రోజుకు ఒక్కొక్క బస్సు ఆ విధంగా 15 ట్రిప్పులు తిరుగుతుంది. ఒక నాన్ స్టాప్ బస్సులో 15 మంది ప్రయాణీకులుంటే, వారి పైన రూ.2 లు చొప్పున మీరు వసూలు చేస్తుంటే, ఒక రోజుకు రూ.1350 లు ప్రయాణీకుల నుండి వసూలు చేస్తే, అందులో రూ.240 లు మాత్రమే టోల్‌గేట్సుకు చెల్లించి, మిగతా వేయి చిల్లర ఆర్టిసికి లాభం వస్తుంది. మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లుగా ఇప్పటికే డీజిల్ ధరలు పెరిగాయనే నెపంతో మీరు ప్రయాణీకుల నుండి సెస్ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు టోల్ సెస్ అదనంగా వసూలు చేస్తున్నారు. ఆర్టిసి, నేషనల్ హైవేస్ అథారిటీ వారికి లెటర్ వ్రాయడం జరిగింది, వారి నుండి సమాధానం రాలేదు అని మంత్రిగారు చెప్పారు. సమాధానం తెచ్చుకునేందుకు ఆర్టీసి పర్స్యూ చేయాలి. ప్రభుత్వం తరఫున చొరవ చూపించాలి. ఈ అదనపు సెస్ వల్ల ఆర్టీసి బస్సుల్లో O.R. తగ్గిపోయి, సంస్థకు నష్టాలు వచ్చే పరిస్థితి వస్తోంది. కాబట్టి ప్రయాణీకుల దగ్గర నుండి మీరు ఇప్పుడు ఏదయితే వసూలు చేస్తున్నారో, దానిని ప్రభుత్వమే భరించి, ప్రయాణీకులకు వెసులుబాటు కల్గించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, ఆర్టీసి నష్టాల్లో ఉంది, కాబట్టి దానికి లాభాలు చేకూర్చే చర్యలను బలపరిచే వాళ్లమే మేము. ఆర్టీసి ప్రజోపయోగ సంస్థ, దానిని కాపాడవలసిందే. అయితే దాని అర్థం ప్రయాణీకుల జేబుల్ని కత్తిరించేందుకు ఇచ్చిన లైసెన్సు కాదు. ఇప్పుడు స్పెషల్ సర్వీసు పేరుతో అంటే తిరునాళ్లు, జాతరలు జరిగే సమయంలో ,అదే విధంగా ఆదివారాల్లో రెగ్యులర్ సర్వీసుల్లో కాకుండా, స్పెషల్ సర్వీసుల్లో ప్రయాణించే వారి నుండి ఒకటిన్నర రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారు. ఆల్‌రెడీ ఇప్పటికే ప్రయాణీకుల మీద డీజిల్ ధరలు పెరిగాయనే నెపంతో 200 కోట్ల రూ.ల భారం మోపబడింది. ఇప్పుడు ఈ టోల్ ట్యాక్స్ పేరుతో ఇందాక అచ్చన్నాయుడు చెప్పినట్లుగా ప్రయాణీకుల మీద భారం పడుతోంది. మేము ముందు నుండి కూడా గత ప్రభుత్వానికి చెప్పాము, ఈ ప్రభుత్వానికి కూడా చెపుతున్నాము. డీజిల్, పెట్రోల్ మీద సెంట్రల్ గవర్నమెంట్ రోడ్ సెస్ అని ప్రత్యేకంగా వసూలు చేస్తోంది. అట్లా వసూలు చేసిన సొమ్ముతో సెంట్రల్ గవర్నమెంటే రోడ్లు వేసే నైతిక బాధ్యత దానికి లేదా? తమిళనాడులో సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్‌తోనే రోడ్లు వేస్తున్నారు. మరి మన ప్రభుత్వం ఏమి చేస్తోంది? సెంట్రల్ గవర్నమెంట్ వేసిన రోడ్ల మీద టోల్ ట్యాక్స్ లేదు. బిఓటి కింద ప్రయివేట్ ఆర్గనైజేషన్స్ వేసిన రోడ్ల మీదనే ఈ విధంగా టోల్ ట్యాక్స్ వసూలు చేస్తూ ప్రయాణీకుల మీద విపరీతంగా భారం వేస్తున్నారు. ప్రభుత్వ వాహనాలకు టోల్ ట్యాక్స్ నుండి ఎగ్జంప్షన్ ఉంది. కాబట్టి అటువంటి ఎగ్జంప్షనే ఆర్టీసికి ఇవ్వండి. దానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సార్, ఇక్కడ గౌరవ సభ్యులు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. అన్ని నేషనల్ హైవేస్ మీద తిరిగే ఆర్టీసి బస్సుల ప్రయాణీకుల నుండి టోల్ ప్లాజా యూజర్ ఛార్జీలు వసూలు చేయడం లేదు. వాజ్‌పేయిగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు స్వర్ణ చతుర్భుజి పథకం కింద ఎక్కడయితే నాలుగు లేన్ల రోడ్లను వేశారో, అంటే ఢిల్లీ నుండి ముంబాయి, ముంబాయి నుండి చెన్నై, చెన్నై నుండి కొలకత్తా, కొలకత్తా నుండి ఢిల్లీ, ఈ నాలుగు రోడ్ల మీద తిరిగేటటువంటి బస్సుల నుండి చాలా అధిక మొత్తంలో టోల్ ప్లాజా యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. మిగతా రోడ్ల మీద తిరిగే బస్సుల నుండి వసూలు చేసే టోల్ ఫీజును ఆర్టీసి సంస్థ భరిస్తోంది. తడ నుండి ఇచ్ఛాపురం, విజయవాడ నుండి నందిగామ ఈ రెండు హైవేస్ మీదనే చాలా టోల్ ప్లాజాలు ఉన్నాయి. గఫూర్‌గారు చెప్పినట్లుగా సెంట్రల్ గవర్నమెంట్ లీటర్ డీజిల్ మీద రూ.1.50 వసూలు చేస్తోంది. దీనిని స్వర్ణ చతుర్భుజి పథకం కింద నిర్మించిన నాలుగు ఎన్.హెచ్. ల మీదే దీనిని వసూలు చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీకి పర్మిషన్ ఇచ్చింది. దీని మీద రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లడమయింది. మన రాష్ట్రమే కాదు, అన్ని రాష్ట్రాల ఆర్టీసి సంస్థలు వారి వారి హైకోర్టులకు వెళ్లడం జరిగింది. ఆ తరువాత ఈ కేసులన్నింటిని సుప్రీంకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేయడమయింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉంది.

అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ, ఈ టోల్ ప్లాజా సెస్ వల్ల ఆర్టీసి లాభం పొందుతోందని. ఈ విధంగా ఒక్క మన రాష్ట్రమే వసూలు చేయడం లేదు. కేరళ రాష్ట్రం 2002 సం. నుండే వసూలు చేస్తోంది. అదే విధంగా రాజస్థాన్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా 2004 సం. నుండి వసూలు చేస్తున్నాయి. ఈ రోడ్ల మీద తిరిగే బస్సులకు గాను మన ఆర్టీసి సంస్థ రూ.1.40 కోట్లు పే చేస్తున్నది టోల్ ప్లాజాలకు. 19-1-2006 నుండి ఆర్టీసి ప్రయాణికుల నుండి ఈ విధంగా యూజర్ ఛార్జెస్ వసూలు చేయడం ప్రారంభించింది. దీని వల్ల ఆర్టీసి రూ.1.36 కోట్లు మాత్రమే వసూలు అవుతుండగా, ఇంకా నాలుగు లక్షల రూ.లను ఆర్టీసి సంస్థనే భరిస్తోంది తప్ప, ఆర్టీసికి దీని వల్ల ఒక్క పైస కూడా లాభం రావడం లేదు. అయితే దీనిని అన్ని ప్లేసెస్‌లో వసూలు చేయడం లేదు. నాగార్జున యూనివర్సిటీ, పొట్టిపాడు, కలపర్రు, గాజువాక, వెంకటాచల సత్రం, బుదనాం, సూళ్లురుపేట, కీసర, తణుకు, కృష్ణవరం, నరహవలస, సున్నంబట్టి అనే 12 ప్రదేశాల్లోనే టోల్ ప్లాజా యూజర్ ఛార్జీలు వసూలు చేయడం జరుగుతోంది.

తరువాత సభ్యులు ఆర్టీసి బస్సు ఛార్జీల పెంపు గురించి అడిగారు. దానికి సంబందించి సెపరేట్‌గా ప్రశ్న వేస్తే నేను క్షుణ్ణంగా సమాధానం చెపుతాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఇప్పటికే ఆర్టీసి ప్రయాణీకులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ఈ మధ్య కాలంలో డీజిల్ ధరలు పెరగాయన్న కారణంతో అదనంగా వారి మీద రూ.200 కోట్ల భారం పడింది. నేను ప్రయాణీకుల తరఫున, ప్రజల తరఫున మంత్రిగారిని అడుగుతున్నాను-- ఈ యూజర్ ఛార్జీల కింద రూ.1.40 కోట్లు ఆర్టీసి కట్టవలసి వస్తోందని మంత్రిగారే ఒప్పుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హైవేస్ అథారిటీ వారికి లెటర్ వ్రాసినట్లుగా, అలాగే కోర్టులో కేసు పెండింగులో ఉన్నట్లుగా చెప్పారు. కాబట్టి కోర్టులో కేసు తేలే వరకు ప్రభుత్వమే ఆ భారాన్ని భరించి, ప్రయాణీకులకు వెసులుబాటు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారి సమధానం సంతృప్తికరంగా లేదు. మన రాష్ట్రం నుండి ఎం.పి.లు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని రండి. రెండవది, లెటర్ పంపామని మంత్రిగారు చెప్పారు. అంటే ప్రభుత్వం కేవలం పోస్టు ఆఫీసు పని మాత్రమే చేస్తుందా? మనం మన రాష్ట్రాన్ని, మన ప్రజల్ని రిప్రజెంట్ చేస్తున్నాము. పోస్టు మాస్టర్స్ పని కాదు కదా ! లెటర్ పంపినంత మాత్రాన సరిపోదు. దాని తరువాత మీరు ఏ రకమైన చర్యలు తీసుకోబోతున్నారు? ముఖ్యమంత్రిగారు కూడ సభలో ఉన్నారు. డీజిల్, పెట్రోల్ సెస్‌ను వసూలు చేస్తున్నారు. దాని వల్ల ఇప్పటికే ప్రయాణికుల మీద విపరీతమైన భారం పడింది. ఇక్కడ ఒక మాట మాత్రం చెప్పకతప్పదు. కరవు వచ్చిందని చెప్పి ఒకాయన తన భార్యను తల్లిగారింటికి పొమ్మన్నాడు, పిల్లల్ని వాళ్ల అమ్మమ్మ ఇంటికి వెళ్లమన్నాడు, తాను మాత్రం అత్తగారింటికి వెళ్లిపోతానన్నాడంట. అంటే వీరంతా వెళ్లేది ఒకే ఇంటికి. వారి కొంప ముంచడానికి. ఇదీ అలాగే ఉంది. ఏది ఏమైనా భారం పడేది ప్రయాణికుల మీదనే. దయచేసి ఒకసారి గమనించాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఇది నేషనల్ పాలసీ. స్టేట్ పాలసీ కాదు. మేము రిప్రజెంట్ చేశాము. పర్స్యూ చేస్తున్నాము. సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది. అచ్చన్నాయుడుగారు మాట్లాడారు. అసలు ఈ సంస్థ నాశనం కావడానికి, ఈ స్థాయికి రావడానికి వారి తొమ్మిది సంవత్సరాల పాలన కాదా అని అడుగుతున్నాను.....

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

తొమ్మిది సంవత్సరాల్లో ఈ సంస్థను చంపడానికి ప్రయత్నించారు. అటువంటి సంస్థను మళ్లీ బ్రతికించడానికే ప్రయత్నం చేస్తున్నాము తప్ప మరొకటి కాదు. టోల్ ట్యాక్స్ వసూలు గురించి నేను చాలా క్లియర్‌గా చెప్పాను. రాష్ట్రమంతటా కలెక్టు చేయడం లేదు. సభ్యులు మాట్లాడుతూ, డీజిల్ రేట్లు పెరిగిన కారణంగా ప్రయాణికుల మీద భారం మోపారని. అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ఆర్టీసి సంస్థకు ఇస్తున్నంత సపోర్టు భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయడం లేదు....

(పాలకపక్షం నుండి హర్షధ్వానులు )

ఎం.వి. ట్యాక్స్ రిడక్షన్ గాని, hundred per cent రీఇంబర్స్‌మెంట్ ఇవ్వడం గాని, భారత దేశంలో ఏ రాష్ట్రమైనా ఇస్తుందేమో వారిని కనుక్కోమనండి. రాజశేఖర్‌రెడ్డిగారు ఆర్టీసి సంస్థకు ఇస్తున్నంత సపోర్టు మిగతా ఏ రాష్ట్రాలు ఇచ్చినా నేను మాట్లాడకుండా కూర్చొంటాను. సభ్యులు వేసిన ప్రశ్న టోల్ ప్లాజాల గురించి. దీని విషయమై పర్స్యూ చేయడమే కాకుండా, హై కోర్టులో కూడ కేసు వేయడమయింది. దానిని ఆ తరువాత ఎస్ఎల్‌పి గా కన్వర్ట్ చేయడమయింది, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోవడం లేదు. డీజిల్ ధరల పెరుగుదల పేరుతో అదనంగా వసూలు చేస్తున్నారని సభ్యులన్నారు. దీని వల్ల ఆర్టీసి సంస్థ 60 కోట్ల రూ.లు భరిస్తోంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నందు వల్ల అది తేలే వరకు ఏమి చేయలేము.

Mr.Speaker : Question No.74( 4654) is postponed at the request of the Member.

## రైతుమిత్ర గ్రూపులకు రుణాలు

ప్రశ్న నెం. 75 (5337 )

సర్వశ్రీ సిహెచ్.రాజేశ్వరరావు(సిరిసిల్ల), ఇ.దయాకరరావు(వర్ధన్నపేట), డి. నరేంద్రకుమార్(పొన్నూరు), సిహెచ్.అయ్యన్నపాత్రుడు, కె. అచ్చన్నాయుడు –

గౌ. వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ఋణాలు ఇచ్చిన అనేక గ్రూపులతోపాటు రైతు మిత్ర గ్రూపులకు ఇస్తున్న రుణాలకు అనుసరించే మార్గదర్శక సూత్రాలలో మార్పు తీసుకు వచ్చిన విషయం వాస్తవమేనా?

(ఆ) రుణ సౌకర్యాన్ని పొందలేకపోవడం వల్ల కొన్ని రైతు మిత్ర గ్రూపులు తమ కార్యకలాపలను నిలిపివేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ):**

(అ) అవునండీ. 2004 ఖరీఫ్ కాలంలో ఆరు జిల్లాల్లో రైతు మిత్ర గ్రూపులకు ప్రారంభంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద నాబార్డు ఆర్థిక సహాయాన్ని అందించింది. 2004-05 రబీ కాలంలో మరో ఏడు జిల్లాలను ఇందులో చేర్చడమయింది. ఈ పైలెట్ ప్రాజెక్టును 35 వాణిజ్య బ్యాంకులు, ఆర్ఆర్‌బిలు, కోఆపరేటివ్ బ్యాంకులు అమలుపరిచాయి. 31-3-2005 తేదీ నాటికి 4527 రైతు మిత్ర గ్రూపులకు రూ.29.14 కోట్ల రుణాన్ని అందించడమయింది. 2005-06 సంవత్సరంలో ఈ సహాయన్ని రాష్ట్రంలోని 22 జిల్లాలకు విస్తరించడమయింది. ఇంతవరకు 13,617 రైతు మిత్ర గ్రూపులకు రూ. 145.94 కోట్ల రుణాలను అందచేయడమయింది.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, 2003-04 సంవత్సరంలో రాష్ట్రంలోని చిన్న, సన్నకారు, రైతు కూలీల అభ్యున్నతి కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతు మిత్ర సంఘాల్ని ఏర్పాటు చేయడమయింది. అటువంటివి ఎన్ని ఏర్పాటు చేయడమయింది? 2003-04 సం.లో ఆ సంఘాలకు దాదాపు 50 కోట్ల రూ.లను రివాల్వింగ్ ఫండ్‌గా ఇవ్వడం జరిగింది. 2004-05, 2005-06 సంవత్సరాల్లో ఎంత రివాల్వింగ్ ఫండ్ ఇచ్చింది తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఏర్పాటు చేసిన సంఘాల్లో ఎన్ని సంఘాలకు రుణాలు ఇచ్చారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా మంత్రిగారు తమ సమాధానంలో ఋణ సౌకర్యం కల్పిస్తున్నట్లుగా చెప్పారు. కాని నేను, బి ప్రశ్నగా, రుణ సౌకర్యాన్ని పొందలేకపోవడం వల్ల కొన్ని రైతు మిత్ర గ్రూపులు తమ కార్యకలాపాలను నిలిపివేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడిగితే లేదండీ అన్నారు, దాని విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి అని అడిగితే, ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు అని చెప్పారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను--ఋణ సౌకర్యం ఇవ్వకపోవడం వల్ల ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏర్పాటు చేసిన గ్రూపుల్లో సగం గ్రూపులు పని చేయడం లేదు. సగం గ్రూపులు తమ కార్యకలాపాల్ని నిలిపివేయడం జరిగింది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి వల్ల గాని, ప్రభుత్వం నుండి సహాయం లేనందు వల్ల గాని. ఆ విధంగా ఎన్ని సంఘాలు పని చేయడం లేదో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

తరువాత, రాష్ట్రంలో ఎంత మంది చిన్న, సన్నకారు ,రైతు కూలీలు ఉన్నారు? వారిలో ఎంత మందికి రైతు మిత్ర సంఘాల ద్వారా ఋణ సౌకర్యం అందించారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ప్రస్తుతానికి రాష్ట్రంలో 2,03,229 రైతు మిత్ర గ్రూపులున్నాయి. అందులో 26,59,211 మంది సభ్యులుగా ఉన్నారు. గౌరవ సభ్యులు అన్నారు--2003 వ సం.లో మేము ఒక జిఓ ఇచ్చాము, ఒక్కొక్క గ్రూపుకు రూ.15

వేలు చొప్పున రివాల్వింగ్ ఫండ్ ఇవ్వాలని. I am going on record. వాళ్లు అప్పుడు ఒక సంవత్సరం రూలింగ్‌లో ఉన్నారు, ఒక్క రూపాయి కూడా రివాల్వింగ్ ఫండ్ కింద ఇవ్వలేదు....

(అంతరాయం )

వినండయ్యా ! విను ........ మీరు ఈ గ్రూపుల్ని ఫార్మ్ చేయడానికి initial fund క్రింద ఒక్కొక్క గ్రూపుకు రెండున్నర వేల రూ.ల చొప్పున ఇవ్వాలని చెప్పి, అందుకోసం రూ. 50 కోట్లు మాత్రం ఇవ్వడం జరిగింది.

ఉ 9.50

అందుకోసం 50 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. దానిలో ఏమీ డిస్‌ప్యూట్ లేదు.

(చప్పట్లు)

కానీ రైతులకు రివాల్వింగ్ ఫండ్ అనేది ఇవ్వలేదు. బట్ గౌరవ సభ్యులు లోను ఎంత ఇచ్చారని అడిగారు. ఇంతకు ముందే చెప్పాను. ఈ ఒక్క ఖరీఫ్ లోనే రు.145 కోట్లు 13,617 గ్రూపులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరిగింది. దీనిలో ఒక్క కౌలు రైతులకే 48,228 మందికి ఈ భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా కౌలు రైతులకు అప్పు ఇచ్చిన పరిస్థితి లేదు. కేవలం ఈ ఒక్క రాష్ట్రంలోనే ఫస్ట్ టైమ్ 48 వేల మంది కౌలు రైతులకు అప్పు ఇప్పించినటువంటి పరిస్థితి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం వల్లనే అది సాధ్యం అయింది అని చెబుతున్నాను. ఏదైనా గ్రూపులు క్లోజ్ అయ్యాయా అన్నారు? ఏ గ్రూపులు క్లోజ్ కాలేదు. ఈ అప్పులు కూడా గతంలో ఆరు మాసాలు పైబడి పొదుపు చేసుకున్నట్లయితే అప్పులు ఇవ్వ వలసి వచ్చేది. కానీ దానిలో మేము బ్యాంకర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసుకుని ఆరు మాసాలు అవసరం లేదు, వారికి సేవింగ్స్ అవసరం లేదు, చిన్న కారు సన్నకారు రైతులు ఉంటారు కనుక వారికి సేవింగ్స్ అవసరం లేదని మీటింగ్‌లో కోరాము. పంట రుణాలే కాకుండా ఇతరత్రా రుణాలు వారికి ఇవ్వాలంటే వారికి సర్వీసు ఏరియాతో కూడా నిమిత్తం లేకుండా ఈ పొదుపులతో సంబంధం లేకుండా ఈ గ్రూపులకు అప్పు ఇవ్వడానికి బ్యాంకర్స్ ఒప్పుకున్నారు. ఇప్పుడు ఉన్న గ్రూపులకు కాకుండా మొత్తం లక్ష గ్రూపులను కొత్తగా ఏర్పాటు చేయాలని ఇటీవల నిర్ణయం తీసుకున్నాము. రాబోయే మూడు, నాలుగు మాసాలలో లక్ష గ్రూపులకు పైన ఉండేట్లుగా ఏర్పాటు చేశాము. ఎట్ అల్టిమేట్ గోల్. 85 తం సన్నకారు, చిన్న కారు రైతులు ఉన్నారు. బ్యాంకుల మొహం చూడని వారు ఉన్నారు. అంతే కాకుండా కౌలు రైతులు ఉన్నారు. ప్రతి ఒక్కరికీ రుణాలు ఇప్పించాలి. ఈ రైతు మిత్ర గ్రూపులను స్ట్రెంగ్తెన్ చేయడం ద్వారా రాబోయే రోజులలో ప్రతి రైతుకు, ప్రతి కౌలు రైతుకు అప్పు ఇప్పించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- సర్. మంత్రి గారు మేము స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీటింగ్ పెట్టాము, ఆరు నెలలు పొదుపు చేసుకునే కండిషన్ అన్నది రిలాక్సేషన్ ఇచ్చి వారు గ్రూప్ ఫారమ్ చేసుకున్న తరువాత ఇచ్చేయవచ్చు అని చెబుతున్నారు. నేను మీ దృష్టికి ఒక విషయం తీసుకు వస్తున్నాను. నాబార్డ్ ఇచ్చిన గైడ్ లైన్స్ రైతు మిత్ర గ్రూపులకు ఏ విధంగా రుణాలు ఇవ్వాలి, ఏ విధంగా గ్రూపులను ఐడెంటిఫై చేయాలి, ఏ విధంగా గ్రూపులను తీసుకోవాలి అని దానిలో ఏ నియమనిబంధనలు పాటించాలి అన్నవి ఉన్నాయి. ఇవి నాబార్డ్ ఇచ్చిన గైడ్ లైన్స్. మంత్రి గారికి చదివి వినిపిస్తాను. ఆర్ఎంజి గ్రూప్స్ గురించి వారు ఇక్కడ స్పష్టంగా చెప్పారు. Identifying the R.M.G. Groups for Financing. 5.3 లో రకరకాల కండిషన్స్ దానిలో మెన్షన్ చేయడం జరిగింది. దానిలో ఒకటి వారు చెబుతున్న--R.M.G. Groups with required group autonomy, regular meeting, internal book keeping and with active existence of at least six months need to be identified Sir. మంత్రి గారు ఇక్కడ సభను తప్పుదోవ పట్టించే విధంగా ఆరు నెలలు అవసరం లేదు, గ్రూప్ ఫారమ్ చేసుకున్నట్లయితే లోన్స్ ఇవ్వమని ఆదేశాలు ఇచ్చామని చెబుతున్నారు. మంత్రి గారు చెబుతున్నారు. ఎంతో బ్రహ్మాండంగా చేశాము. మా ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత అన్నారు. సభ్యులందరూ చప్పట్లు కొట్టారు. 2005-2006 లో ప్రభుత్వం వారి యొక్క స్టేట్ లెవల్ బ్యాంకర్స్

మీటింగ్‌లో నిర్దేశించిన లక్ష్యం ఏమిటి? 52,700 రైతు మిత్ర గ్రూపులకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించింది. నిర్దేశించిన దానిలో సాధించిన లక్ష్యం 13,617 సంఘాలకు మాత్రమే రుణాలు ఇచ్చారు ఈ సంవత్సరం. మొత్తం ఉన్న సంఘాలు రెండు లక్షల పైబడి ఉన్నాయని మంత్రి గారు అన్నారు. రెండు లక్షలలో ఈ సంవత్సరం 50 వేల సంఘాలను తీసుకుంటే దానిలో 1/4 వంతు సంఘాలకు మాత్రమే రుణాలు ఇచ్చారు. దానిని సమర్థత అనాలా? అసమర్థత అనాలా? ఇంతకు ముందు మంత్రి గారు సంఘాలు అన్నీ పని చేస్తున్నాయని అన్నారు. నా నియోజక వర్గంలో నేను చెబుతున్నాను. మొత్తం అన్నీ కుడా 471 గ్రూప్స్ ఫారమ్ చేశారు. ఫారమ్ చేస్తే దానిలో ఉన్న ఫంక్షనింగ్ గ్రూప్స్ 200 మాత్రమే. 271 గ్రూప్స్ తమ యొక్క కార్యక్రమాలు నిలిపివేశారు. జిల్లాల వారీగా మొత్తం ఎన్ని గ్రూపులు ఏర్పాటు చేయగలిగారు? వాటిలో ఎన్ని పని చేస్తున్నాయి? ఎన్ని పని చేయడం లేదు? ఉన్న వాటిలో ఎంతమందికి రుణాలు ఇచ్చారు? తెలియజేయవలసిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను. దానిలో ఇంటర్‌సీ అగ్రిమెంట్ కావాలి. దీని వల్ల ఎవరైనా గ్రూపు ఏర్పాటు చేసుకుంటే పొలం ఉన్న రైతులు ఉంటే దానిలో కొన్ని సమస్యలు వస్తాయి. రైతు గ్యారంటీ ఇవ్వాలి. ఎవరైనా రైతుకు ఒకటి, రెండు ఎకరాలు ఉంటే ఆ రైతు భయాందోళనలతో ముందుకు రాని పరిస్థితి ఉంది. ఈ నియమనిబంధనలు జాయింట్ ఫార్మర్స్‌కు అప్లయ్ చేశారు. రైతు సంక్షేమ కమిటీ వారు క్రెడిట్‌లో ఉండాలని చెప్పారు. స్టాక్ క్రెడిట్ ఇవ్వాలని చెప్పారు. ఆ కండిషన్స్ అన్నీ ఆమోదించారని చెబుతున్నారు. కౌలు రైతుకు రుణం ఇవ్వాలని చెబుతున్నారు. అటువంటిది ప్రభుత్వం ఎందుకు నియమనిబంధనలను పక్కకు పెట్టింది? ఈ రాష్ట్రంలో మొత్తం 24 లక్షల మంది కౌలు రైతులు ఉంటే వారిలో ఎంత మందికి ఇచ్చారు? ఏ విధంగా ఇచ్చారు?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:-అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఎంత రుణాలు ఇచ్చారు, మీరు నిర్దేశించింది ఎంత అన్నారు. I am going on record. ప్రతి సంవత్సరం రబీలో కానీ ఖరీఫ్‌లో కానీ ఎప్పుడైతే రుణాలు ఇవ్వాలనుకుంటున్నామో అంతా ఈ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఇంతవరకు అచీవ్ కాలేదు. 70, 70, 90 శాతం అయి ఉండవచ్చు. మొన్న ఖరీఫ్ లో 8650 కోట్ల రూపాయలు పంట రుణాలు ఇప్పించాలని అనుకుంటే 8661 కోట్ల రూపాయలు ఇప్పించి నిర్దేశించిన దాని కంటే ఎక్కువ ఇప్పించి చరిత్ర సృష్టించింది ఈ ప్రభుత్వం. I am going on record. These are all the figures.

(అంతరాయం)

నేను సభను తప్పు దోవ పట్టించవలసిన అవసరం లేదు. ఇది ఒక వేళ తప్పయితే ఏ శిక్షకైనా అర్హుడినే. చాలా బాధ్యతాయుతంగా చెబుతున్నాను. నరేంద్రకుమార్ గారు నాబార్డ్ చెప్పింది ఒకటైతే మీరు ఒకటి చెటుతున్నారు అన్నారు. మీరు ఆరు నెలలు లేకపోయినా కూడా ఎక్జంప్షన్ ఇచ్చామన్నారు అన్నారు. నేను గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. 25.1.2005 న ఎస్.ఎల్.బి.సి లో మేము తీసుకున్న నిర్ణయం. దానిలో చాలా క్లియర్‌గా యాక్షన్ తీసుకున్నాము. However, banks will extend finance to the above groups, i.e., R.M.G. Groups without a pre-condition of existence of Group for at least six months, i.e., need based finance will be extended to the newly formed R.M.Gs. also అన్నది మేము చాలా క్లియర్‌గా పెట్టడం జరిగింది. దానిలో గౌరవ సభ్యులకు ఎటువంటి అనుమానం ఉండవలసిన అవసరం లేదు. మా జిల్లాలో ఎన్ని ఉన్నాయి అన్నారు. గుంటూరు జిల్లాలో 2077 గ్రూప్స్ అంటే 6111 మంది టెనెంట్ ఫార్మర్స్‌కి ఇవ్వడం జరిగింది. 22 లక్షల మంది ఉన్నారు. గతంలో మీరు ఇచ్చింది 48 వేలే కదా మీరు ఏమీ చేయలేదని నేను అనను కానీ with all humility at my command--నేను చెప్పేది ఈ రాష్ట్రంలో కౌలు రైతులకు అప్పులు ప్రారంభం చేసింది రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వమే. 48 వేల మందికి ఇప్పించాము. రాబోయే రోజులలో ప్రతి కౌలు రైతుకు, ప్రతి సన్నకారు, చిన్నకారు రైతుకు కూడా ఇప్పించే బాధ్యత తీసుకున్నాము. మీరు ప్రభుత్వంలో చివరి సంవత్సరంలో ఉన్నప్పుడు 7 వేల కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు ఇప్పిస్తే ఈ సంవత్సరం 13,500 కోట్లు ఇప్పిస్తున్నాము.

ఉ.10.00

వచ్చే సంవత్సరం రూ.16 వేల కోట్లు ఇప్పిస్తున్నాము. ఛాలెంజి చేస్తూ చెబుతున్నాను. We have doubled it. దయచేసి, నోట్ చేసుకోండి.

## మొబైల్ కంపెనీలచే ఎస్.ఎం.ఎస్‌లు

ప్రశ్న నెం. 76(4512)

సర్వశ్రీ నాదెండ్ల మనోహర్, డి. శ్రీధర్ బాబు (మంథని) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. కొన్ని మొబైల్ కంపెనీలు చందాదారులకు వరుసగా ఉద్రేకపూరిత బెదిరింపు ఎస్ఎంఎస్‌లను పంపుతూ డబ్బు సంపాదిస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :**

అ లేదండీ. అట్టి కేసులు ఏవి నమోదు కాలేదు.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నాదెండ్ల మనోహర్ : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం ఇస్తూ 'ఎ' కి లేదని, 'బి' కి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. సుమారు 6 కోట్ల మంది సబ్‌స్క్రయిబర్స్ ఇండియాలో ఉన్నారు. ఇందులో ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 20 లక్షల మందికి పైగా సెల్‌ఫోన్ వినియోగదారు లున్నారు. గతంలో ఎమోషనల్‌గా పోస్టు కార్డులు పంపించేవారు. కాని ఈ రోజున ఎస్ఎంఎస్‌లు దాదాపు రోజుకి 3 లేక 4 పంపిస్తున్నారు. ఈ విధంగా రెలిజియస్‌గా కూడా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. వీటి వల్ల దాదాపు రూ.1600 కోట్ల వరకూ ఈ కంపెనీలు ప్రతి సంవత్సరం లాభం పొందుతున్నాయి. ఇది వాస్తవం. కాని మంత్రి గారు లేదంటున్నారు. ఈ ఎస్ఎంఎస్‌ల వల్ల యువకులకు అనవసరమైన ఖర్చులు పెరిగి ప్రతి ఎస్ఎంఎస్ కి రూ.2 నుంచి ఎక్కువగా ఛార్జి కడుతున్నారు. వైరస్‌లు కూడా వీటి వల్ల ఫోన్సులోకి వస్తున్నాయి. అందువల్ల ఫోన్లు పనిచేయడం మానివేస్తున్నాయి. మంత్రి గారు స్పందించాలని కోరుతున్నాను. చైనాలో ఇటువంటి అన్‌సొలిసిటెడ్ ఎస్ఎంఎస్‌లను బ్యాన్ చేయడం జరిగింది. ఇటువంటి ' సిమిలర్ లా ' ను మన దేశంలో కూడా తీసుకు వచ్చి ఇటువంటి ఇబ్బందులను తొలగించాలని మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు మేము ఎస్ఎంఎస్‌లు లేవని చెప్పడం లేదు. కాని అటువంటి కేసులు నమోదు కాలేదు. రిపోర్టు కాలేదు మా వద్ద. రిపోర్టు కాలేదు కనుక యాక్షను తీసుకునే అవకాశం రాలేదు. కాని ఇటువంటి ఎస్ఎంఎస్‌లు వస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కాని పోలీసు స్టేషన్సులో ఎక్కడా రిపోర్టు కాలేదు. ఏమైనప్పటికీ సంస్థలు వీటిని పంపిస్తున్నాయా, వ్యక్తులు చేస్తున్నారా అనే అంశం ఈ ప్రశ్న వేశాక పరిశీలించాము. దీనిపైన అవసరం అయితే సూమోటు గా కేసు బుక్ చేసి, వచ్చిన వార్తల ఆధారంగా వాటిలో తప్పొప్పులు ఉంటే మా పరిశోధన ఆధారంగానైనా యాక్షను తీసుకోమని మా డిపార్టుమెంటు వారికి ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాను.

## బిర్లా దేవాలయం నుండి సంజీవయ్య పార్కుకు రోప్‌వే

ప్రశ్న నెం.77(5204)

శ్రీ టి. పద్మారావు (సికింద్రాబాద్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. నగరంలోని హుస్సేన్ సాగరును సుందరంగా తీర్చిదిద్దేందుకు నౌబత్ పహాడ్, బిర్లా టెంపుల్ నుండి సెక్రటేరియట్, ఎన్.టి.ఆర్. గార్డెన్స్ మీదుగా సంజీవయ్య పార్కు వరకు రోప్‌వేను నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నాయా ;

ఆ. అయితే, ఈ పనులను ఎప్పటిలోగా చేపట్టి పూర్తి చేయడం అవుతుంది ?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, హైదరాబాదు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన నగరం. ఒకప్పుడు దేశ రాజధానిగా హైదరాబాదును కూడా చేస్తే బాగుంటుందన్న ఆలోచన వచ్చిన నగరం ఇది. హైదరాబాదు నగరాన్ని పర్యాటకంగా సుందరంగా తీర్చిదిద్దడానికి గత సంవత్సరం ఏప్రిల్‌లో హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు రూ.150 కోట్లతో మినీ రైల్, వాటర్ ప్లాంట్, బిర్లా టెంపుల్ నుంచి హుసేన్ సాగర్ మీదుగా సంజీవయ్య పార్కు వరకూ రోప్‌వే నిర్మాణం చేస్తామని ప్రకటన ఇచ్చారు. ఒకవేళ ఇది లేకపోతే మరి అటువంటి ప్రకటనలు ఎందుకు ఇస్తారు? రూ.150 కోట్ల ప్రణాళికతో హుడా వారు ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పి సంవత్సరం దాటింది. దీపావళి, దసరాలకు ప్రారంభమై వినోదాలను పంచుతాయని, పర్యాటకంగా సుందరంగా తీర్చిదిద్దుతామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హుడా ఛైర్మన్ సుధీర్ రెడ్డి గారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. మరి మంత్రి గారు లేదని అంటున్నారు.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ రోప్‌వే అనే ప్రపోజల్ మా డిపార్టుమెంటులో చర్చించలేదు. ఆ ప్రపోజలే లేదు. హైదరాబాదు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి గ్రేటర్ హైదరాబాదు వంటి అనేక పథకాలు ఉన్న మాట నిజం. ఈ విషయాలన్నిటి పైన ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే సమాచారం తెచ్చి, వారికి డీటెయిల్డుగా చెబుతాను. రోప్‌వే ప్రపోజలే లేనపుడు దానిని గురించి చర్చ అనవసరం.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, గత ఏప్రిల్‌లో ఒక ప్రకటన ఇవ్వడం జరిగింది. దీపావళికి, సంక్రాంతికి...

మిస్టర్ స్పీకర్ : పద్మారావు గారూ, ప్రభుత్వం ఇచ్చిన సమాధానానికే వాలిడిటీ ఉంటుంది. దీనిపైన ఇంకా ఏమైనా అడగాల్సిఉంటే అడగండి.

## గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పంటల భీమా పథకాన్ని అమలు చేయుట

ప్రశ్న నెం. 78(4407)

శ్రీ కె. ధర్మశ్రీ (మాడుగుల), శ్రీ పి. బోసు (రామచంద్రాపురం) – గౌరనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. రైతులు రుణాలు తీసుకునేటప్పుడు లేదా పన్నులు చెల్లించేటప్పుడు వారి నుండి బీమా నిమిత్తం వందలాది రూపాయలు వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ. పంటల బీమా పథకాన్ని మండలం ఒక యూనిటుగా తీసుకుని అమలు పరుస్తున్నందు వలన ఈ పథకం ద్వారా రైతులు ప్రయోజనం పొందడం లేదనే విషయం కూడా వాస్తవమేనా;

ఇ. అయితే, గ్రామాన్ని ఒక యూనిటుగా తీసుకుని పంటల బీమా పథకాన్ని అమలు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఈ . అయితే, ఎప్పటికి దీనిని పరిగణనలోకి తీసుకుంటారు?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి) :**

అ. లేదండీ . బ్యాంకులు ప్రీమియం మొత్తాన్ని మాత్రమే వసూలు చేస్తున్నాయి. ఎటువంటి పన్నును వసూలు చేయడం లేదు.

ఆ. అవునండీ. ఇది కూడా కారణాలలో ఒకటి.

ఇ. అవునండీ. ఇది ఒక పంటతో అయిదు జిల్లాలలో అమలులో ఉన్నది.

ఈ . దీనిని 2005 ఖరీఫ్ కోసం అయిదు జిల్లాలలో ఇది వరకే అమలు పరచడమయింది.

శ్రీ కె. ధర్మశ్రీ : అధ్యక్షా, మంత్రి గారు మొదటి ప్రశ్నకు ‘ లేదండీ, బ్యాంకులు ప్రీమియం మొత్తాన్ని మాత్రమే వసూలు చేస్తున్నాయి’ అన్నారు. అధిక ప్రీమియం వసూలు చేస్తున్న మాట వాస్తవం. రెండవది, మంత్రి గారు ‘అవునండీ’ అని ఒప్పుకున్నారు. మూడవది, ఇది ఒక పంటతో ఐదు జిల్లాలలో ఉందన్నారు. కాని అది మా జిల్లాలో ఉందా లేదా చెప్పాలి.

ఇకపోతే, విశాఖ జిల్లాకు ఆ అవకాశం ఉందా? ఋణాలు తీసుకున్న వ్యవసాయ పంటపై ఇన్సూరెన్సు సౌకర్యం కల్పిస్తామని, ఎటువంటి పంట నష్టం కలిగినా, కరువు వచ్చినా తప్పనిసరిగా ఇన్సూరెన్సు కల్పించే అవకాశం ఉందని, ఈ ప్రీమియం కట్టించుకునేటప్పుడే చెపుతున్నారు. రైతుల నుంచి వసూలు చేసేటప్పుడు మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటామని, లేదా 5 మండలాలను ఒక యూనిట్‌గా తీసుకుంటామని చెప్పడం లేదు. కట్టుకునేటప్పుడు, ఋణం తీసుకునేటప్పుడు మాత్రం ఏదో రకంగా ప్రీమియం కట్టించేసుకుంటూ, ఇన్సూరెన్సు కంపెనీలు కోట్లాది రూపాయలు, లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నాయి. నిధులు పెంచుకుంటున్నారే తప్ప, రైతులకు మాత్రం మేలు జరగడం లేదు. ముఖ్యంగా మా పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి, రాంబిల్లి, రాయవరం, పాయకరావు పేట వంటి 5 మండలాలు ఉంటే, వాటిలో రాంబిల్లి, నక్కపల్లి ఎగువ ప్రాంతంలో ఉన్నాయి. 5 మండలాలు తీసుకుంటామని చెబుతున్నారు. ఎప్పుడైనా పంట నష్టం కలిగినపుడు క్లెయిమ్ చేసుకుంటే మొత్తం ఒక యూనిట్‌గా తీసుకుంటున్నారు. 5 మండలాలు, 6 మండలాలను ఒక యూనిట్‌గా తీసుకుంటామని చెబుతున్నారే గాని గ్రామాన్ని గాని, ఒక మండలాన్ని గాని యూనిట్‌గా తీసుకుంటామని చెప్పడం లేదు. ఆ విధంగా మీకు

వర్తించదని రైతులకు చెప్పి, వారిని తిప్పి పంపించేస్తున్నారు. మన ప్రభుత్వం ప్రత్యేకంగా అటువంటి ఇన్సూరెన్సు కంపెనీలకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి, రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా ఇన్సూరెన్సు కంపెనీలకు ఆ విధంగా ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వకపోవడం వల్ల వారు వారి ఇష్టం వచ్చినట్లు వసూలు చేస్తున్నారు. రెవెన్యూ డిపార్టుమెంటు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు సమగ్రమైన రిపోర్టు వారికి ఇవ్వకపోవడం, 6 నెలల తర్వాత ఇవ్వడం జరుగుతోంది. దీని మూలంగా మీకు ఇది వర్తించదని వారు చెబుతున్నారు. అందువల్ల లోటుపాట్లు ఎక్కడ ఉన్నా వాటిని సవరించాలి. ఇది రైతు ప్రభుత్వం అని, గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో హరితాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే అవకాశం ఉన్నందున, గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటే రైతులకు నిజమైన మేలు జరిగే అవకాశం ఉంటుంది.

ఉ.10 .10

కాబట్టి ఈ ఇన్‌స్యూరెన్స్ కంపెనీలు సరైన ప్రాతిపదికలో ఇచ్చి తద్వారా రైతులకు మేలు చేయాల్సిన అవసరం ఉందని గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నేను కూడా గౌరవసభ్యుల ఆందోళనతో ఏకీభవిస్తున్నాను . ఈ పంటల బీమా పథకం అనేది రైతులకు క్లిష్ట పరిస్థితులలో, నష్టం వచ్చే పరిస్థితులలో పెద్దగా ఆదుకోలేదు అనే అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను . దీనివలన ఇన్‌స్యూరెన్స్ కంపెనీలు బాగుపడుతున్నాయి అనే అభిప్రాయం సరైనది కాదు . గత 5 సంవత్సరాల నుండి 2000 04 వరకు 10 సీజన్లలోని ఖరీఫ్, రబీలలో చూస్తే మొత్తం రైతులు నేషనల్ అగ్రికల్చర్ ఇన్‌స్యూరెన్స్ కంపెనీకి పే చేసిన ప్రీమియం రు . 336 లు . కానీ రైతులకు నష్టం రూపంగా చెల్లించింది క్లెయిములు రు . 692 అంటే 205 శాతం ప్రీమియం కట్టి ఎక్కువ పే చేస్తూ వచ్చింది . దీనితో ఇబ్బందులు తీరడంలేదు . ఈ సంవత్సరం దాదాపు రు . 98 కోట్లు ఖరీఫ్‌కు ప్రీమియంగా రైతులు కట్టారు . ప్రైమరీగా వచ్చిన రు . 200 కోట్లపైబడి రు .350 కోట్లు దాదాపుగా రైతాంగానికి చెల్లించవలసి ఉంటుంది . గౌరవసభ్యులు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకునే దాంట్లో విశాఖపట్టణం జిల్లాను తీసుకున్నారా అని అడిగారు . ప్రస్తుతం 5 జిల్లాలను మాత్రమే ఈ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగింది . ఇది అనంతపూర్, కడప గ్రౌండ్‌నట్‌కు, కరీంనగర్ మైజ్‌కు, ప్రకాశం రెడ్‌గ్రాంకు, మహబూబ్ నగర్ క్యాస్టర్‌కు తీసుకోవడం జరిగింది . దీనిన ఈ ఫలితాలు వచ్చిన తరవాత ఏ విధంగా చేయాలో , విలేజ్ యూనిట్‌గా ఉపయోగపడుతుంది గానీ ఒక్క దీనివలననే రైతులకు లాభం జరిగే పరిస్థితి లేదు . 6 మాసాల క్రితం ముఖ్యమంత్రిగారు ఒక లెటరు రాశారు, అంతకుముందు మాట్లాడారు . దీనిపై కేంద్రప్రభుత్వం స్పందించుతూ అన్ని రాష్ట్రప్రభుత్వాల ఒపీనియన్ అడిగారు . కానీ విలేజ్ ఒక యూనిట్ అనేది మాత్రమే సరిపోదు . దీనిని మార్చవలసిన అవసరం ఉంది . పోస్ట్ హార్వెస్ట్ లాసెస్ తీసుకోవాలి . మండలాల వారీగా సీజనల్ డిస్క్రెపెన్సీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి . సమయం లేదు కాబట్టి దీని డీటెయిల్‌లోకి పోవడంలేదు . అగ్రికల్చర్ పాలసీకి సంబంధించి ఉన్న నిబంధనలను రైతులకు మరింత ఉపయోగపడేవిధంగా ఉంచాలని కేంద్రప్రభుత్వానికి చెప్పాము . రైతులకు ఉపయోగం లేనపుడు ప్రీమియం ఎందుకు కట్టాలి ? అందుకే ఈ స్కీము ఉండాలా అని అడిగాము . ఇందులో మార్పులు తేవాలని ప్రభుత్వం పూర్తి ప్రయత్నం చేస్తున్నది . తప్పకుండా మార్పు వస్తుందని భావిస్తున్నాము .

శ్రీ కె . ధర్మశ్రీ : అధ్యక్షా, వాస్తవానికి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటే మంచిది, ప్రతిపాదించాము, అవకాశం ఉందని గౌరవ మంత్రివర్యులు చెప్పారు . గ్రామాలలో కూడా ఒక చోట వర్షం పడితే మరొకచోట లేని పరిస్థితి ఉంది . ఒకవైపు భూగర్భ జలాలు ఉంటాయి, మరొకవైపు బోర్‌పడని పరిస్థితి ఉంది . కాబట్టి ఈ ప్రతిపాదనకు సరైన

రికమండేషన్ చేసి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ఆ విధంగా ఇస్తే బాగుంటుందని మా అభిప్రాయం .

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఈ పాలసీ ఇంప్లిమెంట్ చేసిన మొదటి రాష్ట్రం మనదే . ఫైనల్‌గా ఫిగర్స్ రావాలి . ప్రైమరీగా ఒక దానితో పూర్తి న్యాయం జరగదు . 5 జిల్లాల్లో రిజల్ట్సు వచ్చిన తరువాత మిగిలిన రాష్ట్రం అంతా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని అన్నా ఖచ్చితంగా ఆ విధంగా చేయడానికి తయారుగా ఉన్నాము . మిగిలిన ప్యారామీటర్స్ మార్చాలని కేంద్రం మీద వత్తిడి తెస్తున్నాము . దానికోసం ప్రయత్నం చేస్తున్నాము . ఇవన్నీ చేసిన తరువాత ఈ పంటల బీమా రైతులకు ఉపయోగంగా ఉంటుంది అని భావిస్తున్నాము .

## దళితులకు, గిరిజనులకు ప్రత్యేక అంశ ప్రణాళిక

ప్రశ్న నెం . 79 (5303)

సర్వశ్రీ పాటూరు రామయ్య, నోముల నర్సింహయ్య, ఎం . నర్సింహ, సున్నం రాజయ్య, కె . లక్ష్మణమూర్తి, కె . వెంకట నర్సయ్య, టి . వీరభద్రం, జె . రంగారెడ్డి, ఎం . ఏ . గఫూర్ – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా ః

అ ప్రత్యేక అంశ ప్రణాళిక ప్రకారం వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రాజెక్టులలో దళితులకు, గిరిజనులకు కేటాయింపులు చేశారాః అయినతో, ఆ వివరములెవ్వి ?, లేనిచో, తగ్గుదల ఏ మేరకు ఉన్నది, అందుకు గల కారణములెవ్వి ?

ఆ 2004–05, 2005 06 సంవత్సరాలలో కేటాయించిన, వెచ్చించిన నిధుల వివరములెవ్వి ?

ఇ రాష్ట్రంలో అన్ని రాష్ట్ర, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టులలో దళితులకు, గిరిజనులకు ప్రత్యేక అంశప్రణాళికను ఖచ్చితంగా అమలుచేయడానికై తీసుకొన్న, తీసుకొన తలపెట్టిన చర్య ఏది ?

సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్)

అ అవునండీ .
ప్రత్యేకాంశ ప్రణాళిక క్రిద దళితులకోసం నిధుల కేటాయింపు ప్రణాళికలో 15 శాతంగా, గిరిజన ఉపప్రణాళిక క్రింద గిరిజనుల కోసం 6 శాతంగా ఉంది .

ఆ ప్రత్యేక అంశ ప్రణాళిక (రూపాయలు కోట్లలో )

| సంవత్సరం | కేటాయించిన మొత్తం | | ఖర్చుచేసిన మొత్తం |
|---|---|---|---|
| 2004–05 | 1219 .23 | | 1341 .15 |
| 2005 06 | 1445 .35 | (2005 డిసెంబరు వరకు) | 792 .59 |

గిరిజన ఉప ప్రణాళిక

| | | | | |
|---|---|---|---|---|
| 2004-05 | 777 .46 | | | 798 .60 |
| 2005 06 | 886 .48 | (2005 డిసెంబరు వరకు) | 368 .79 | |

ఇ 1. షెడ్యూలుకులాల కోసం, షెడ్యూలు తెగల కోసం వరసగా ప్రత్యేక అంశ ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళికలను సమీక్షించేందుకోసం ప్రణాళిక, ఆర్థిక, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ప్రభుత్వ కార్యదర్శులు సభ్యులుగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులుగా ఒక ఉన్నతాధికార స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటుచేయడమయింది .

2. ప్రత్యేక అంశ ప్రణాళిక, గిరిజన ఉపప్రణాళికల నుండి నిధులు మళ్లించబడకుండా నివారించేందుకోసం షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల సంక్షేమం కోసం నిధులు వినియోగించేటట్లు చూసేందుకోసం విడివిడి ఖాతాపద్దులను, అంటే ప్రత్యేక అంశ ప్రణాళికకు 789 ని, గిరిజన ఉపప్రణాళికకు 796 నుం ఏర్పాటుచేయడమయింది .

3. 2006 - 07 ఆర్థిక సంవత్సరం నుండి షెడ్యూలు కులాల వారికోసం ప్రత్యేక అంశ ప్రణాళిక కింద నిధుల కేటాయింపులను 15 శాతం నుండి 16 . 2 శాతానికి, షెడ్యూలు తెగల వారి కోసం గిరిజన ఉపప్రణాళిక నిధులను 6 శాతం నుండి 6 . 6 శాతానికి పెంచుతూ ప్రభుత్వం 7 . 11 . 2005 తేదీ నాటి ప్రణాళిక (xviii ) శాఖ ఎం . ఎస్ . నం . 17 జి వోలో ఉత్తర్వులు జారీ చేసింది .

శ్రీ పి . రామయ్య : అధ్యక్షా, ఇది చాలా ఎలాబరేటెడ్‌గా ఉంది . చాలా ముఖ్యమైన ప్రశ్న . ప్రశ్న స్వభావం అలాగా ఉంది .

మిస్టర్ స్పీకర్ : 9 . 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీకి మాత్రమే అవకాశం ఉంటుంది . ఒకరే మాట్లాడండి .

శ్రీ పి . రామయ్య : ఎట్లా సార్ . దయచేసి అవకాశం ఎక్కువగానే ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ : మిగతా సభ్యులు కూడా ఇందులో వున్నారు . వారికి కూడా చెబుతున్నాను .
ఉ.10.20

శ్రీ పి.రామయ్య : సర్, మంత్రిగారు చక్కగా ఎట్లా అయితే నిధులు డైవర్ట్ అయిపోతున్నాయో, సమాధానాన్ని కూడా అట్లానే డైవర్ట్ చేసారు. ఎందుకంటే, 2004-05 సంవత్సరంలో కేటాయించిన మొత్తం గురించి చెప్పారు. ఖర్చు పెట్టిన మొత్తాల గురించి చెప్పారు. అసలు కేటాయించవలసింది మాత్రం చెప్పలేదు 2004-05 సంవత్సరంలో అసలు స్టేట్ ప్లాన్ అవుట్‌లే ఎంత ? అందులో 16.2 శాతం కేటాయించవలసి వుండగా, ఆ విధంగా మీరు కేటాయించారా లేదా ? వారు చెప్పిందేమిటంటే, రు.1219 కోట్లు కేటాయించి, రు.1340 కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. అంటే, కేటాయించిన మొత్తం కంటే ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టినట్లుగా చూపిస్తున్నారు. కాని అది కరెక్ట్ కాదు. వారు ఇచ్చిన లెక్కల ప్రకారం గాను, మన బడ్జెట్ పేపర్ల ప్రకారం గానూ ప్లాన్ అవుట్‌లే రు.12,790 కోట్లు. అందులో 16.2 శాతం ప్రకారంగా కేటాయించవలసింది రు.2,072 కోట్లయితే,

మంత్రి గారు చెబుతున్నది రు.1219 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తం రు.893 కోట్లను డైవర్ట్ చేసారు. అది అవునా కాదా అనేది మంత్రి గారిని చెప్పమనండి.

2005-06 సంవత్సరానికి ప్లాన్ అవుట్‌లే రు.16,650 కోట్లు కాగా, అందులో 16.2 శాతం ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ క్రింద కేటాయించాలి. ఆ విధంగా రు.2,535 కోట్లు కేటాయించవలసి వుండగా, వారు కేటాయించింది రు.1,445 కోట్లు మాత్రమే, రు.1,090 కోట్లు డైవర్ట్ అయిపోయింది. ఈ రెండు విషయాలనూ గురించి మంత్రిగారు చెప్పకుండా మేము ఇంత కేటాయించాము, ఇంత ఖర్చు చేసామని చెబుతున్నారు. అసలు 1992వ సంవత్సరం నుంచీ చూస్తే, దాదాపు రు.8000 కోట్లు ఎస్.సి.లకు ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ క్రింద రావలసిన మొత్తం డైవర్ట్ అయిపోయింది. ఆ మొత్తాన్ని ఎవరు ఇస్తారు ? ఎస్.సి.లకు గవర్నమెంట్ బకాయి పడి వుంది. ఆ బకాయిలను ఎవరు తీరుస్తారో చెప్పండి. ఇప్పుడు ఆ బకాయిలను తీర్చడానికి ప్రభుత్వం ఏమైనా ప్రావిజన్ చూపిస్తుందా ?

ఇక మూడో విషయం ఏమిటంటే, ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ క్రింద, ఏ విధంగానూ డైవర్ట్ చేయకుండా నికరంగా కేటాయింపులు జరిపి ఖర్చు చేయాలంటే దానికి ఒక నోడల్ ఏజన్సీ లేకుండా పోతే చాలా కష్టం. మీరు సమన్వయ కమిటీని ప్రిన్సిపాల్ సెక్రటరీలతో, సెక్రటరీలతో, ఇంకా మిగతా డిపార్ట్‌మెంట్స్ అధికారులతో కలిసి ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. దాని వల్ల ఉపయోగం లేదు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేసినట్లయితేనే ఇది సాధ్య పడుతుంది. ఆ రకంగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా వున్నారా లేదా ? అట్లాగే ట్రైబల్ వెల్ఫేర్ నుంచి గతంలో రు.600 కోట్లు డైవర్ట్ అయిపోయాయి. దానికి కూడా ఎస్.టి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ క్రింద లెక్క కట్టారా లేదా ?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : సర్, గౌరవ సభ్యులు చెప్పిన దాంతో నేను ఇంతవరకూ ఏకీభవిస్తున్నాను. అసలు గౌరవ సభ్యులకు తెలియని విషయం కాదు. 2004-05 సంవత్సరంలో ప్లాన్ అవుట్‌లే, నా దగ్గర వున్న లెక్కల ప్రకారం రు.13,291 కోట్లు, దీని ప్రకారంగా కేటాయింపులు జరగలేదని వారి అభిప్రాయాన్ని చెప్పారు. వాస్తవంగా ఈ అవుట్‌లే ప్రకారం కొన్ని డివిజిబుల్, నాన్ డివిజిబుల్ పూల్స్ వుంటాయి. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో మనం డబ్బు కేటాయించ డానికి అవకాశం తక్కువ. ఉదాహరణకు జెన్‌కో డిపార్ట్‌మెంట్‌లో ఎస్.సి.లకు కేటాయించి, వారికి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశాలు తక్కువ.

డివిజిబుల్ పూల్ అంటే వ్యక్తిగతమైన లాభం చేయడానికి కాని, గ్రామాలలో దళిత వాడలకు కావలసిన డ్రింకింగ్ వాటర్ కాని, రోడ్లు వేయడం కాని, ఇటువంటి డవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చేయడానికి అవకాశాలు వున్న కొన్ని శాఖలు వుంటాయి. పంచాయతీరాజ్ శాఖ కాని, ట్రాన్స్‌కో కాని అటువంటి శాఖల క్రిందకు వస్తాయి. డివిజనల్ పూల్‌కు నా దగ్గర వున్న లెక్కల ప్రకారంగా డబ్బును కేటాయించడం జరిగింది. దాని ప్రకారంగా, 2004-05లో కేటాయించిన మొత్తం రు.1219 కోట్ల కంటే అదనంగా ఖర్చు చేసాము. అదే విధంగా ట్రైబల్ సబ్ ప్లాన్‌లో కూడా 2004-05లో మొత్తం ప్లాన్ అవుట్‌లే రు.13,291 కోట్లలో రు.777.46 కోట్లను కేటాయించి, రు.798.60 కోట్లను ఖర్చు పెట్టాము. డివిజబుల్ పూల్ కంటే ఎక్కువగా ఖర్చు పెట్టి మీకు ఆ ఫిగర్స్‌ను చెప్పడం జరిగింది.

గత కొన్ని సంవత్సరాల నుంచీ ఎస్.సి.లకు తగిన స్థాయిలో నిధులు ఖర్చు చేయడం లేదని అన్నారు. అట్లాగే ట్రైబల్ సబ్ ప్లాన్‌లో కూడా తగిన స్థాయిలో ఖర్చు కావడం లేదని కూడా వారు అన్నారు. అవి సుమారుగా కొన్ని వేల కోట్ల రూపాయలు వున్నాయని, వాటిని ఇప్పుడు ఇస్తారా అని కూడా వారు అడిగారు. నా దగ్గర వున్న లెక్కల ప్రకారం, 1995-96లో ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద 6.0 శాతం నిధులు కేటాయించాల్సి వుండగా, 3.46 శాతం నిధులు మాత్రమే కేటాయించి, 2.44 శాతం మాత్రమే

ఖర్చు పెట్టారు.  1996-97లో 3.29 శాతం కేటాయించి 2.62 శాతం ఖర్చు పెట్టారు.  1997-98లో 5.04 శాతం కేటాయించి, 3.30 శాతం ఖర్చు పెట్టారు. 1998-99లో 3.38 శాతం కేటాయించి, 1.73 శాతం ఖర్చు పెట్టారు.

1999-2000లో 2.78 శాతం కేటాయించి, 0.72 శాతం ఖర్చు పెట్టారు. 2000-01 సంవత్సరంలో 1.85 శాతం నిధులు కేటాయించి, 0.89 శాతం ఖర్చు పెట్టారు. 2001-02 లో 2.01 శాతం నిధులు కేటాయించి, 1.82 శాతం ఖర్చు పెట్టారు. 2002-03లో 6.25 శాతం కేటాయించి, 5.70 శాతం ఖర్చు పెట్టారు. 2003-04 ఎన్నికల సంవత్సరం కాబట్టి 6.94 శాతం నిధులు కేటాయించి, 6.13 శాతం నిధులు ఖర్చు పెట్టారు. 2004-05లో 5.85 శాతం కేటాయించి 6.97 శాతం ఖర్చు పెట్టాము. అదే విధంగా 2005-06లో 5.66 శాతం కేటాయించి ఇంకా ఎక్కువగా ఖర్చు పెట్టడానికి కృషి చేస్తున్నాము.

ఈ విధంగా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొంటే, ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ క్రింద, ఎస్.టి. సబ్ ప్లాన్ క్రింద కేటాయించిన దాని కంటే ఎక్కువ మొత్తాలను ఖర్చు పెట్టడం జరుగుతోంది. దీనిని మానిటర్ చేసి, వారికి 6 శాతం చొప్పున, 15 శాతం చొప్పున వున్న దానిని, 2006-07 నుంచి 6.6 శాతానికి, 15.6 శాతానికి పెంచాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నది. కాబట్టి ప్రధాన కార్యదర్శి గారి అధ్యక్షతన, ప్రణాళిక, ఆర్థిక, పంచాయతీరాజ్, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శులతో ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి, అన్ని శాఖలకూ తగిన విధంగా ఆదేశాలు ఇచ్చి, వారికి తగినంత మేరకు నిధులను, వారి పాప్యులేషన్ ప్రకారంగా కేటాయించి, వారిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో, కమిట్‌మెంట్‌తో ఈ ప్రభుత్వం 2005, నవంబర్‌లో ఒక కమిటీని వేయడం జరిగింది.

వారి యాక్టివిటీలను ఎప్పటికపుడు సమీక్షిస్తున్నాము. ఎక్కడైనా, ఏ శాఖైనా తక్కువ మొత్తంలో నిధులను ఖర్చు చేసినపుడు, ఆ విషయాన్ని ఈ శాఖ మంత్రిగా నేను చీఫ్ సెక్రటరీ గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ విధంగా తప్పకుండా ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ క్రింద, ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద నిధులను వారి పర్సంటేజ్ ప్రకారంగా కేటాయించి వారి అభివృద్ధికి కార్యక్రమాలను చేస్తున్నాము. గతంలో తక్కువ ఖర్చు పెట్టిన మాట వాస్తవమే, ఇప్పుడు ఆ విధంగా జరగకుండా వుండడానికి ఈ కమిటీ వేసి అన్ని చర్యలూ తీసుకుంటున్నాము.

శ్రీ పి.రామయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చాలా డొంక తిరుగుడుగా సమాధానం చెప్పారు. ఎట్లా అంటే డివిజిబుల్ పూల్‌ను ఏర్పాటు చేసి, అందులోకి కొంత మొత్తాన్ని తీసివేస్తున్నామని, మిగతా మొత్తాన్ని ఇస్తున్నామని చెప్పారు. మేము అంటున్నది కూడా అదే. అసలు ఈ డివిజిబుల్ పూల్ ఏమిటి, వీరి కోసం ఇచ్చిన మొత్తాలను ఎవరి కోసమో ఎందుకు ఖర్చు చేస్తారు ? ఆ విధంగా రు.853 కోట్లు 2004-05లో డైవర్ట్ చేయబడ్డాయి. మేము ఒకటడిగితే, మంత్రి గారు జెన్‌కో అనీ మరొకటనీ అంటున్నారు. అవన్నీ ఎందుకు? మీరు చేస్తున్నవన్నీ ఎస్.సి.లకు విరుద్ధమైన చర్యలు, వాటిని మేము అంగీకరించలేము.

ఉ.10.30

మేము ఇది అంగీకరించలేము. రెండవది, 2005-06లో మొత్తం ప్లాన్ అవుట్‌లేలో 16.2 శాతం వీరు కేటాయించ వలసింది. ఆ విధంగా కేటాయించవలసినది 2,535 కోట్లని వారు చెప్పారు. కేటాయించింది 1,445 కోట్లు . దీనికి గాను డైవర్ట్ అయింది రు.1,090 కోట్లు. మేము జనరల్ పూల్‌లో పెట్టాము, వారికి ఇచ్చామంటే ఇది ఎలా సాధ్యం? కేంద్రం నుండి పూర్తిగా ఎస్.సి కాంపోనెంట్ తప్పకుండా కేటాయించాలి. వారి కోసం ఖర్చు చేయాలని గతంలో కూడా ఉంది. ఇది ఎవరో వారికి ఇచ్చింది కాదు. రాజ్యాంగబద్ధంగా వారికి సంక్రమించిన హక్కు. దీనిని డైవర్ట్ చేసి ఖర్చుపెట్టామంటే ఎలా? ఇలా చేసామంటే ఎలా? సమాధానం చెప్పకుండా చేస్తే ఎలా? నేను చెప్పడం జరిగింది. ఒక ఏజెన్సీని స్వయం ప్రతిపత్తిగలిగిన ఏజెన్సీని ఏర్పాటు

చేయమనండి, ఎస్.సి డిపార్ట్‌మెంట్ లేదా ఎస్.టి వెల్ఫేర్ లేదా రెండూ కలిపి చేయమనండి. ఒక ఏజెన్సీని పెట్టమనండి. ఆ విధంగా అయితే లెక్కలు తేల్చడానికి వీలుగా ఉంటుంది. జిల్లాలో ఈ ఏజెన్సీ ఉండవలసిన అవసరం ఉంటుంది. జిల్లాలో రెండు డిపార్ట్‌మెంట్స్ అధికారులకి సంబంధించి బ్రాంచ్‌లు ఉంటే, సక్రమంగా అమలుజరిగే విధంగా ఉంటుంది. రానిదీ తెలుస్తుంది. నాకు ఉన్న లెక్కల ప్రకారంగా 1995 నుండి ఇప్పటి వరకూ రు.8,000 కోట్లు డైవర్ట్ అయ్యింది. అది ఎస్.సి., ఎస్.టిలకు ఎవరు ఇస్తారు? ఈ డబ్బు వారు ఖర్చు పెట్టుకొని, ఆ బకాయిలను వారి దగ్గర పెట్టుకొని కనీసం ఇప్పటికయినా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః ఎస్.సి కార్పొరేషన్ క్రింద ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద డబ్బు డైవర్ట్ కాకూడదు. వారికి ప్రత్యేకించి డబ్బు ఖర్చు కావాలని సెపరేట్‌గా ఈ అంశం క్రింద 796 హెడ్ ఆఫ్ అకౌంట్ నిర్ణయం చేయడం జరిగింది. ఈ విధంగా కొన్ని సంవత్సరాల నుండి డైవర్ట్ జరుగుతోంది. నిజంగా అన్యాయం జరుగుతోందనే ఉద్దేశ్యంతో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటిని వేయడం జరిగింది. ప్లానింగ్, ఫైనాన్స్, ప్రొటోకాల్, పంచాయితీరాజ్ శాఖల ప్రతినిధులతో కూడుకున్న కమిటి అది. ఇకముందు ఇలా జరగడానికి వీలులేదని ఖచ్చితంగా వారికి ఉపయోగించే డబ్బు వారికే ఖర్చు కావాలని ఈ ప్రభుత్వం గట్టిగా ఉంది గౌరవసభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకురాకముందే ప్రభుత్వం ఆలోచనతో చీఫ్ శెక్రటరిగారి అధ్యక్షతన సమన్వయ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ శాఖామంత్రులతో ఎప్పటికప్పుడు వారి వారి పర్సంటేజ్ ప్రకారంగా నిధులు ప్రత్యేకించి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నాము. ఇకముందు ఇంతకుముందు జరిగినట్లుగా కాకుండా ఉండడానికి ఏర్పాటు కూడా అయింది.

( అంతరాయం )

MR. SPEAKER: Question No.80(5321) has been postponed at the request of Member.

శ్రీ వోముల నర్సింహయ్య ః ప్రొటెస్ట్ మాత్రమే చేయదలచాము. మా రామయ్యగారు అనుభవరీత్యా చాలా విషయాలు చెప్పారు. మంత్రిగారికి తెలిసే విధంగా చెప్పారు. వారికి అర్ధమయ్యే విధంగా చర్యలు తీసుకునే నిమిత్తం అరటిపండు ఒలిచి నోటిలో పెట్టినట్లుగా చెప్పినా దానిని మంత్రి గారు స్వీకరించకపోతే ఇంతకన్నా అన్యాయం మరొకటి లేదు. మంత్రిగారి దృష్టికి ఉన్నా లేకున్నా క్యాటగారికల్‌గా రాష్ట్రబడ్జెట్‌లో దళితులకు, గిరిజనలకు కేటాయింపు చేసారా? ప్రశ్నకి సంబంధించి రాష్ట్రంలో అన్ని రాష్ట్ర, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టులలో దళితులకు, గిరిజినులకి ప్రత్యేక అంశ ప్రణాళిలను ఖచ్చితంగా అమలుచేయడానికై తీసుకొన్న , తీసుకొనతలపెట్టిన చర్య ఏది? అంటే, ఒకవైపు మహారాష్ట్ర మన ప్రక్కన ఉంది. అక్కడ మొత్తం డబ్బు అంతా ఒక దగ్గర కేంద్రీకరించి సింగిల్ విండో సిస్టంతో ఖర్చు పెడుతున్నారు. మన కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన మాంటెక్ సింగ్‌గారు ఇదే మాట చెబుతున్నారు. మేము అడిగేదేమంటే, రు.8,000 కోట్లుఅని రామయ్యగారు చెప్పారు. ఇప్పటివరకూ ఇవ్వకుండా నిరాకరించడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా రావలసింది నిరాకరించారు. ఇప్పటికయినా, మహారాష్ట్ర పద్ధతిలో , వారి అభివృద్ధి కోసం చేస్తారాఅంటే ఒక్క ముక్క కూడా మంత్రిగారు చెప్పలేదు. మంత్రిగారికి ఈవర్గాల మీద ప్రేమ ఉంటే దీని గురించి చేయాలి. ఖచ్చితంగా మహారాష్ట్రలో మాదిరిగా తీసుకురాకుండా జనరల్ పూల్‌కి పోయిందని అంటున్నారు. రాష్ట్రంలో రిజర్వేషన్ అమలులో ఉందా ? 21 శాతం వారికి ఖర్చు పెట్టాలి. దళిత వాడలకు ఇచ్చిన విద్యుత్ తీసివేస్తారా, మొత్తం విద్యుత్ తయారీ గురించి చెబుతారా? ఇది సిస్టమా? దళితుల వ్యతిరేక పద్ధతిలో ఉన్న స్టేట్‌మెంట్‌ని మంత్రిగారిచ్చారు. 21 శాతం దళితులకు రావాలి. మంచినీరుకి, ఆ ప్రాజక్టుకి, ఈ ప్రాజెక్టుకి ఖర్చు పెట్టామంటే ఎలా? నేను వెనకబడి ఉన్నాను, అణగదొక్కబడి ఉన్నాను, ఈ రోజు మనుధర్మ శాస్త్రం నన్ను ఆ పరిస్థితిలో ఉంచింది, నన్ను అన్ని రకాలుగా క్రుంగదీస్తోందని అంటే, అది ఆలోచించకుండా 21 శాతం వారికి ఇస్తే ఏమవుతుంది? మందులకు పెట్టడం లేదా? ఆస్పత్రులకు దళితులు రావడం లేదు, అది కూడా

తీసేయ్యండి. ఈ మంత్రిగారి సమాధానం దళితులను ఉద్ధరించే విధంగా ఉంది. ఇందిరమ్మ శ్రేయోరాజ్యమని అంటున్నారు. 20 సూత్రాల పథకమని అంటున్నారు. ఇది వాటికి విరుద్ధంగా ఉంది. ఇంతకుముందు ఎన్నికలలో చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పారు. మాటలకు, చేతలకు పొందిక లేనందుకు, సిపిఐయం పార్టీగా మేము దీనిని ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః క్వశ్చన్ ఎవరిది అయినా ఇది హౌజ్‌లో జరుగుతోంది. మేము ప్రొటెస్ట్ చేయకూడదా?

( అంతరాయం )

ఈనాడు రాష్ట్రంలో దళితులు, గిరిజనులపట్ల పూర్తిగా స్కీమ్స్‌అన్నీ కూడా చేస్తామని చెప్పి, ఇందిరమ్మ రాజ్యంఅని అనేక విధాలుగా ఎన్నికల ముందు చెప్పిన ప్రభుత్వం ఈనాడు, గిరిజనుల, దళితుల పరిస్థితి ఏ విధంగా ఉందో పరిశీలించాలి. వారికి అలాట్ చేసిన ఫండ్స్ ఏ విధంగా ఖర్చు కాబడుతున్నాయో స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తెచ్చినా కూడా ప్రభుత్వం స్పెషల్ కాంపోనెంట్ తీసివేయడం, స్పెషల్ కాంపోనెంట్‌ని పెంచవలసిందిపోయి, వారి మీద శ్రద్ధ ప్రత్యేకంగా చూపవలసిందిపోయి, బడ్జెట్ కేటాయింపులు పెంచవలసిందిపోయి ఈనాడు మొత్తం చూసినట్లయితే గిరిజన ప్రాంతాల పరిస్థితి అర్ధమవుతుంది. మనం పత్రికలలో కూడా చూస్తున్నాము. ఆ ప్రాంతాలలో సరైన ఆరోగ్య సదుపాయాలు లేకుండా, కనీసం త్రాగడానికి నీరు కూడా లేని పరిస్థితి చాలా మంది, అనారోగ్యానికి గురవుతున్న పరిస్థితి ఉంది. వీటన్నింటికిగాను, ప్రభుత్వం స్పెషల్ కాంపోనెంట్‌ను పెంచవలసిందిపోయి జనరల్ పూల్‌లోకి తెచ్చి, అభివృద్ధి చేస్తున్నామని ఈ ప్రభుత్వం మాట్లాడుతున్న విధానానికి వ్యతిరేకంగా మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

డా. జి. విజయ రామారావుః స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ శ్రీమతి ఇందిరాగాంధిగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తీసుకురావడం జరిగింది. దళిత వాడలలో, గిరిజన ప్రాంతాలలో వారికున్న పేదరికం, తరువాత ఆకలిపాట్లు దూరం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూ, అనేక శాఖలకు విధిగా ఆ రోజు 7 శాతం, 15 శాతం నిధులను ప్రతీ శాఖ నుంచి వేరు చేసి ఆ డబ్బును గిరిజనుల, దళితుల ఓవరాల్ డెవలప్‌మెంట్ కోసం ఖర్చు పెట్టాలని స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద గతంలో ఇంధిరాగాంధి గారు జారీ చేశారు. ఈ రోజు ఇంధిరాగాంధిగారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న ప్రభుత్వం ఈ ఎస్.సి కాంపోనెంట్ ప్లాన్ క్రింద మంత్రిగారు ఖర్చులు, కేటాయింపులు చదివారు. శాఖలవారీగా ఒక్కో శాఖ నుండి రాబట్టకుండా కేటాయింపులు ఎలా వస్తాయి, ఖర్చులు ఎలా చేస్తారు?

ఉ.10.40

శాఖల వారిగా ఎస్.సి. కాంపోనెంట్ క్రింద ఎంత డబ్బు ఉందో తెలియజేయగల్గుతారా? ఆ శాఖల నుంచి, సాంఘీక సంక్షేమ శాఖను డైవర్ట్ చేసినడబ్బు ఎంత ? ఇది నిర్ధేశించకుండా ఎక్కువ ఖర్చు చేసినట్లు చూపించడం నమ్మశక్యంగా లేదు. జి.ఓ. నెం.26ని జారీ చేశారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద ఎమ్.ఎల్.ఏ. కాన్‌స్టిట్యుయెన్సీ డబ్బుని డైవర్ట్ చేస్తున్నామని చెప్పారు. మొత్తం రాష్ట్ర బడ్జెటులో శాఖల వారిగా ఎస్.సి. కాంపోనెంట్ క్రింద ఎక్కువ శాతం పెంచినట్లు చూపిస్తున్నారు. దానికి అనుకూలంగా శాఖల వారిగా డబ్బు గుర్తించి, సాంఘీక సంక్షేమ శాఖ ఆ డబ్బుని ఒక నిధి క్రింద జమ చేసి చేస్తున్నారు. పెద్దలు రామయ్య గారు అడిగినట్లు ఒక నోడల్ ఏజన్సీ ద్వారా ఎస్.సి. ఎస్.టి. వాడల్లో, వారి సమగ్రాభివృద్ధి నిమిత్తం ప్రభుత్వ ఖర్చు చేసేందుకు కూడా ముందుకు రానందుకు, స్పష్టమైన డాటా ఇవ్వనందుకు, నోడల్ ఏజన్సీ గురించి సమాధానం చెప్పనందుకు నిరశనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, గిరిజన సంక్షేమం గురించి నిధులు కేటాయించారు. దళితులకు సంబంధించి నిధులను డైవర్ట్ చేయడం జరుగుతోందని సంక్షేమ శాఖ వారు చెపుతున్నా రు. రూ.3.80లక్షలు ఆశ్రమ విద్యాసంస్థలకు సంబంధించిన కేటాయింపులు డైవర్ట్ చేయబడినవి. ఎమ్.ఎల్.ఏ. గ్రాంటుకి ఇవన్నీ మళ్లించబడ్డాయి. దాని వల్ల సంక్షేమ కుంటుపడిపోయింది. ఒక రకమైన పరిస్థితులు ఆ శాఖలో ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో గిరిజనులు ఆడ శిశువులను అమ్ము కొంటున్నారు. రాయలసీమలో చాలా చోట్ల వ్యభిచార గృహాలుగా మార్చుకొంటున్న పరిస్థితులు ఉన్నాయి. దళితులకు సంబంధించి డెనర్ట్ చేసిన విధానాన్ని ఈ ప్రభుత్వం మార్చుకోవాలి. ఇందిరమ్మ రాజ్యం సాధిస్తామని చెప్పుకొంటున్న ప్రభుత్వం ఆ దిశగా వెళ్లడం లేదని, ప్రభుత్వం వారి విధానాలను మార్చుకోవాలని తెలియజేస్తున్నాను. ఈ విధానాలకు నిరశనగా మా పార్టీ తరఫున ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాను.

( సి.పి.ఐ. పార్టీ సభ్యులు నిరశన తెలియజేస్తూ సభలో కూర్చొన్నారు.)

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ :- అధ్యక్షా, ఇంతకు ముందు తెలుగుదేశం గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు ప్రొటెస్ట్ చేశారు. ఆయనకు ప్రొటెస్ట్ చేసే హక్కు ఎక్కడుందని ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, వారు అధికారంలో 9సంవత్సరాల పాటు ఉన్నారు. 1999-2000 సంవత్సరంలో ఎస్.సి. ఎస్.టి. సంక్షేమ కోసం ఖర్చు చేయాల్సిన 6శాతానికి గాను, వారు ఖర్చు చేసింది కేవలం 0.74 శాతం. వారు కనీసం ఒక్క శాతమైన ఖర్చు చేయలేదు. 2000-01వ సంవత్సరంలో 0.89శాతం, 2001-02వ సంవత్సరంలో 1.82 శాతం. ఈ విధంగా వారు తక్కువ మొత్తంలో ఖర్చు చేశారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 6.97శాతం గిరిజన సంక్షేమానికి ఖర్చు చేశాము. ఇంత ఖర్చు చేసిన తరువాత కూడా వారు ప్రొటెస్ట్ చేయడానికి వారికి నైతికంగా హక్కు ఉందా అని అడుగుతున్నాను.

(అంతరాయం)

సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య గారు, చాడా వెంకటరెడ్డి గారు తక్కువ ఖర్చు చేస్తున్నామని అంటున్నారు. గతంలో ఒక శాతం, రెండు శాతం కూడా వారు ఖర్చు చేయలేదు. కాబట్టే ఇప్పుడు ప్రత్యేకంగా చీఫ్ సెక్రెటరీగారి అధ్యక్షతన ఆర్థిక, ప్రణాళిక, పంచాయితీరాజ్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శులను సభ్యులుగా చేసి వారిచే ప్రపోజ్ చేసినటువంటి స్పెషల్ కాంపోనెంట్ నిధులను ఖర్చు చేయాలని, వివిధ శాఖలను సమన్వయం చేయాలని, 2006-07వ సంవత్సరంలో నిధులను ప్రత్యేకంగా వారి జనాభా శాతం ప్రకారం ఖర్చు చేయాలన్న ఉద్దేశ్యంతోనే కమిటి వేయడం జరిగింది. హెడ్ ఆఫ్ అకౌంట్‌ని నిర్ణయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

టి.ఆర్.ఎస్. సభ్యులు మాట్లాడుతూ, జి.ఓ. 26 గురించి ప్రస్తావించారు. ఈ జి.ఓ.ని వారు సరిగా అర్థం చేసుకున్నట్లు కనిపించడం లేదు. దయచేసి ఒకసారి పరిశీలించమని కోరుతున్నాను. గతంలో ఎ.సి.డి.పి. ఫండ్స్ ఇచ్చినప్పుడు ఎస్.సి. ఎస్.టి. కావాల్సిన పర్సంటేజీ ప్రకారం ఎవరు గౌరవ సభ్యులు అపోజ్ చేయలేదు. వారికి ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం డా. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం సుమారు 150 కోట్లను గౌరవ శాసనసభ్యులకు ఇస్తున్నాము. ఇందులో వారి పర్సంటేజీ ప్రకారం, ఎస్సి ఎస్.టి. కి ఖర్చు చేయాలని వారికి ఇయర్‌మార్క్ చేయడం జరిగింది. ఆ జి.ఓ.ని జారీ చేయడం జరిగింది. ఎస్.సి. కార్పోరేషన్ నిధులను డైవర్ట్ చేసినట్లు తప్పుగా అర్థం చేసుకొన్నారు. అది సరిచేసుకోండి. అది కరెక్టు కాదు. ఒక్క రూపాయి కూడా ఎస్.సి. కార్పోరేషన్ ద్వారా ఎ.సి.డి.పికి డైవర్ట్ చేయలేదు. అది ఎస్.సి. ఎస్.టి. లకు వారి పర్సంటేజీ ప్రకారం ఖర్చు చేయాలని ఇచ్చిన జి.ఓ. అని తెలియజేస్తున్నాను.

## స్వల్ప వ్యవధిప్రశ్నలు

## నకిలీ స్టాంపు పేపర్ కుంభకోణంలో ప్రమేయమున్న పోలీసు ఉన్నతాధికారులపై తీసుకున్న చర్య

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.80-ఎ(5323-ఎఫ్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గాయ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రాష్ట్రంలో కోట్లాది రూపాయల నకిలీ స్టాంపు పేపర్ల స్కాముకు సంబంధించి 1999-2001లో హైదరాబాదు లోని బేగంబజారు పోలీసు స్టేషనులో మరియు విశాఖపట్టణంలో కేసును నమోదు చేసిన విషయం వాస్తవమేనా ?

అ) రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఇన్వెస్టిగేషను టీములు ఈ కేసులో ప్రమేయం ఉన్న కొంతమంది పోలీసు ఉన్నతాధికారులను గుర్తించిన విషయం కూడా వాస్తవమేనా ?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

**హోంశాఖ మంత్రి ( శ్రీ కె.జానారెడ్డి ):**

అ) అవునండి

ఆ) అవునండి. ర ప్రభుత్వం నియమించిన ఇన్వెస్టిగేషన్ టీము ఈస్కాములో కొంత మంది అధికారులను నిందితులుగా గుర్తించి కేసును నమోదు చేసింది.

ఇ) ప్రస్తుతం, ఈ కేసు సిబిఐ దర్యాప్తు చేస్తున్నది. దర్యాప్తున సిబిఐ పూర్తి చేసిన పిదప బాధ్యులైన వ్యక్తులపై చర్యను తీసుకోవడమవుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన కేసు. దేశ ఆర్థిక వ్యవస్థను తల్లక్రిందులు చేసిన నకిలీ స్టాంపు పేపర్స్‌కి సంబంధించింది. ఈ కేసులో కొంత మంది అధికారులను అరెస్టు చేయడం జరిగింది. కొంత మంది అధికారులపై లీనియంట్ వ్యూ తీసుకోవడం, కొంత మంది అధికారులు తెల్గీ వెంట ముంబాయికి వెళ్లడం జరిగింది. 1995వ సంవత్సరంలో వెంకటేశ్వరా ఎంట్రప్రైజెస్‌ని ఒక స్టాంప్ పేపర్ వెండర్ రాఘవరత్న టవర్స్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. అందులో సదాశివుడు అనే పలమనేరు ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉండేవారు. చాలా రోజులు అసలు స్టాంపు పేపర్లనే అమ్మడం జరిగింది. జనాలకు బాగా నమ్మకం కుదిరింది. వ్యాపారం బాగా పెంచుకొన్నారు. వీరు 1997వ సంవత్సరంలో బేగంబజారులో ఒక ఆఫీసుని పెట్టారు. అందులో శ్యాంసుందర్ అనే వ్యక్తి వీరి వెంట పనిచేస్తుండేవారు. అతనిని ఈ సదాశివుణ్ణి తెల్గి అప్పాయింట్‌చేశారు. ఈ నకిలీ పేపర్స్‌ని బేగంబజారులో అమ్మేప్పుడు, ఈ శ్యాం సుందర్ నే వ్యక్తికి అనుమానం వచ్చింది. నకిలీ స్టాంపు పేపర్స్‌ని అమ్మడం, ఎక్కువగా కన్సీషన్ ఇవ్వడం చూసి అతను తనకు కూడా మామూళ్లు ఇవ్వాలని కోరడం జరిగింది. ఆయనకు వారు రూ.20వేలు ఇవ్వడం జరిగింది. తరువాత బిజినెస్ పెరుగుతుంటే ఇంకా ఎక్కువగా మామూళ్లు ఇవ్వమని , రాజాభయ్యా అనే అడ్వకేట్‌ని మరో పది మందిని తీసుకు వెళ్లి కోరడం, బెదిరించడం జరిగింది. సదాశివుడు అనే వ్యక్తి వహీద్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి ఇబ్రహిం పట్నంలోపెట్టడం జరిగింది. ఇబ్రహిం పట్నంలో పెట్టిన తరువాత, ఈ సదాశివుడు ఎవరైతే ఉన్నాడో అతన్ని కూడా తీసుకువెళ్లడం జరిగింది. కిడ్నాప్ చేసిన తరువాత తెల్గీతో వారు మాట్లాడించమన్నారు. మాట్లాడిన తరువాత వారు క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఆ సమయంలో కృష్ణాయాదవ్ అనే చీఫ్ విప్ ఉండేవారు. మేము వారి మనుషులము. మా లీడర్‌ని వచ్చి కలవమని చెప్పడం జరిగింది. తరువాత వార్ని అసెంబ్లీ లోకి తీసుకురావడం జరిగింది. అసెంబ్లీలో పెట్టారు. అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, అసెంబ్లీ అంటే చట్ట సభ. చాట్టలను చేసి ప్రజలను రక్షించే చట్ట సభకు, చట్ట వ్యతిరేకిని, నకిలీ స్టాంపులతో సంబంధం ఉన్న వ్యక్తిని తెస్తే ఆ రోజుల్లో ఉన్న ప్రభుత్వం కళ్లు మూసుకొంది, ముఖ్యమంత్రి గారు, హోం మంత్రి గారు కళ్లు మూసుకొన్నారని మనవి చేస్తున్నాను.

**ఉ.10.50**

అప్పుడు ఆతన్ని పిలిపించి, అక్కడ వాళ్ల మనిషితోని సదాశివం తెల్గితో మాట్లాడి, కృష్ణయాదవ్ కూడ తెల్గితో మాట్లాడి వారికి డబ్బు కావాలని కోరడం జరిగింది. ఈ సదాశివం అనే వ్యక్తి బాంబే వెళ్లి 5 లక్షలరూపాయలు తీసుకొచ్చి విజయాబ్యాంక్‌లో వేసేసి చెక్ ఇవ్వబోతే చెక్ వద్దు మాకు డబ్బు కావాలి అన్నారు. కృష్ణయాదవ్ మనిషి శ్యామ్ సుందర్ అనే వ్యక్తి క్యాష్ ఇవ్వడం జరిగింది. 3,4 సంవత్సరాలు మామూళ్లు వాళ్లు తీసుకుంటూ సైలెంటుగా వుండి, మళ్లీ దీనికి సెకండ్ ఫేజ్, ఈ గొడవ కారణంగానే వెంకటేశ్వరా ఎంటర్‌ప్రైజెస్ సూర్యకిరణ్ ఎంటర్‌ప్రైజెస్‌గా మార్చివేశారు. బేగంబజార్‌లో ఒక ఆఫీస్ పెట్టారు, బేగంబజార్ విజయా బ్యాంక్ మేనేజర్ కొన్ని స్టాంప్ పేపర్లు వారి ఏజెంటును కొనుక్కొని రమ్మంటే అవి దొరకపోతే సూర్యకిరణ్ ఆయన వచ్చి ఇస్తే అవి బోగస్‌గా ఉన్నాయని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజేందర్‌రెడ్డికి ఫోను చేసి చెప్పడం జరిగింది. విజేందర్‌రెడ్డిగారు వెంటనే కె.పి.రెడ్డి, వీరబ్రహ్మం అనే కానిస్టేబుల్సును పంపించి శ్రీనివాస్ అనే అతన్ని పోలీసు స్టేషనకు తీసుకొచ్చారు. మీకు ఎట్లా వచ్చాయి ఈ ఫేక్ స్టాంపు పేపర్సు అంటే నాకు సదాశివం అనే అతను ఇచ్చాడని విజయవాడలో ఉన్నాడు అంటే. వెంటనే చక్రపాణీ అనే ఇన్‌స్పెక్టరును అక్కడికి పంపించి అతన్ని తీసుకురావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: అంత వివరాలలోకిపోతానంటే ఇది క్వొశ్చన్ అవర్. We should not go into discussion.

శ్రీ పి.జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఇది వేల కోట్ల రూపాయలు కుంభకోణం కూడా కాదు బోగస్, ఆ రోజుల్లోరామరాజ్యం ఉన్నది అన్నారు. ఎక్కడ ఉన్నది? ఏమి ఉన్నది? దయచేసి మిమ్ములను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇంత వివరాల్లోకి పోవాలంటే ఇది షార్టు నోటీస్ క్వొశ్చన్, ఐయామ్ సారీ, దీనికి సంబంధించిన సూటిగా ప్రశ్నలు అడగండి, మంత్రిగారు సమాధానం ఇస్తారు.

శ్రీ పి.జనార్దనరెడ్డి: అధ్యక్షా, అతన్ని తీసుకు రావడం జరిగింది. విజేందర్‌రెడ్డి, ఎసిపి భూపతి రెడ్డి గోషామహాల్లో ఉన్నారు. ఆయన దగ్గరకు తీసుకొని వెళ్లడం జరిగింది. అయితే భూపతిరెడ్డి స్వయాన తెల్గి సెల్ నెంబరు 9844036555 సదాశివ దగ్గర నుంచి తీసుకొని తెల్గి బాంబేలో వుంటే ఫోన్ చేయించడం జరిగింది. సదాశివం నేను వస్తున్నాను అక్కడే ఉండండి. పోలీసు వాళ్లు ఇక్కడకు పట్టుకొచ్చిన తరువాత అతన్ని ఇంటరాగేషన్ డిసిపి గారు చేశారు, అప్పుడున్న పోలీస్ కమీషనర్ సుకుమార్ చేశారు. అడిషనల్ కమీషనర్ చేశారు. మళ్లీ అతన్ని 8 వ తారీఖునాడు అరెస్టు చేసి 9.10. అప్పుడు ఉన్న డిసిపి గౌతంసావన్ ఢిల్లీకి తీసుకొనిపోయినాడు అతన్ని, అతని వెంబడే బి.జె.ప్రకాష్, ఇన్‌స్పెక్టర్ పోయినాడు. ఢిల్లీకి పోయి అక్కడ రెండు రోజులు హోటల్ లో ఉండి కావలసిన సెటిల్‌మెంటు చేసుకొని అక్కడ మిషనరీ రికవరీ చేసి స్టాంపు పేపర్ రికవరీ చేసి ఇక్కడికి తీసుకొని వచ్చిన తరువాత తెల్గి వాళ్లు అండర్‌స్టాండింగ్ అయినది, పోలీస్ కమీషనర్ మాట్లాడినారు, వీళ్లు అందరు మాట్లాడిన తరువాత రాజధాని ఏసి రూమ్‌లో పెట్టడం జరిగింది. ఇప్పుడు దీంట్లో సుకుమార్, గౌతంసావన్, భూపతిరెడ్డిగార్ల ఇన్‌వాల్వుమెంటు వున్నది.

మిస్టర్ స్పీకర్: ఈవిధంగా వివరాలులోకి వెళితే, మీ దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ అంతా ప్రభుత్వానికి పంపించండి. ప్రశ్నలు అడగండి.

శ్రీ పి .జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఇది ఇంపార్టెంట్ ఇష్యూ, ఎందుకంటే కోట్ల రూపాయలు కమీషనర్ సుకుమార్ తీసుకున్నారు, 2 కోట్ల రూపాయలు డిసిపి గౌతంసావన్ తీసుకున్నారు, భూపతిరెడ్డిగారు తీసుకున్నారు, వీళ్లు అంతా ఇప్పుడు సర్వీస్‌లో ఉన్నారు. ఈ కాకా యాక్టులో ఎవరైతే ముద్దాయిలు స్టేట్‌మెంటు ఇస్తారో ఆ ముద్దాయి స్టేట్‌మెంటు ప్రకారం వారిని అరెస్టు చేయాలి. ఈ చట్టం వచ్చినప్పుడు అపోజిషన్ లీడరుగా అక్కడ కూర్చొనారు, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన

చదివి చెప్పడం జరిగింది. రాజశేఖరరెడ్డిగారు అన్నారు..... ''ఫర్ రికార్డు సేక్ మొత్తం పోలీసు డిపార్టుమెంటు అంతా పనికి రాదని నేను అనడం లేదు. సీనియర్ పోలీసు ఆఫీసర్స్, అసిస్టెంటు ఆఫీసర్స్, అకౌంటబుల్టీ ఉన్న ఆఫీసర్స్ ఎక్కడా పనికి రాని విధంగా వాడుకుంటారు, ఈ విధంగా ప్రోత్సహిస్తున్నారు. అన్నీ రకాలుగా పనికి మాలిన పనులు చేయించుకుంటున్నారు. రికార్డు సేక్ క్లారిఫికేషన్ ఇవ్వాలని ఏది ఏమైన వీళ్ల విషయంలో ప్రభుత్వం తను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టు ఈ చట్టాన్ని ............................

మిస్టర్ స్పీకర్: మీ దగ్గర సమాచారం చాలా వున్నది. ఉన్న సమాచారం నాకు పంపిస్తే .... I will pass on it to the Government.

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, అప్పుడు ఉన్న ప్రతిపక్షనాయకులు చెప్పింది, చట్టంకు ఇప్పుడు టైమ్ అర్ధరాత్రి 12 గంటలు అయినది. అలనాడు 1947 అగస్టు 15 వతేదీనాడు అర్ధరాత్రి మనకు స్వాతంత్ర్యం వచ్చింది అన్నారు. ఈ నాడు మాత్రం అర్ధరాత్రి ప్రజాస్వామ్యం పూర్తిగా హత్య కావింపబడుతుంది. ఈ చట్టం క్రింద కొద్దిమంది అధికారులను అరెస్టు చేయడం జరిగింది. వాళ్లు చెప్పుచేతులో ఉన్నవాళ్లను వదిలివేయడం జరిగింది. కృష్ణయాదవ్ 3 సంవత్సరాలు అయినది . ఆయన వెంబడి ఉన్న వాళ్లను పట్టుకున్నారు. ప్రభుత్వం తరుపున ఒక చిన్న కేసు పెట్టినారా నేను మిమ్ములను అడుగుతున్నాను. దీనికి అప్పుడున్న హోం మంత్రిగారు బాధ్యులు కారా? అప్పుడు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధ్యులు కారా, వారు ఏమి చేశారని మనవిచేస్తున్నాను. అసెంబ్లీలో ఇది అంతా జరుగుతావున్నది. ఈ యాక్టు అప్పుడు తీసుకురావడం జరిగింది.

ఉ.11.00

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఈ కేసుతో రాష్ట్రమేకాదు, మొత్తం దేశం అట్టుడికిపోయింది. వేలాది కోట్ల మిస్అప్రాప్రియేషన్ జరిగింది. ప్రజా ప్రయోజనాల దృష్టితో నాడు సి.ఐ.డి.తోకాకుండా దర్యాప్తు కోసం ప్రత్యేకమైన ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుచేయటం జరిగింది. ఇన్వెస్టిగేషన్లో సుమారు 43 మంది సివిలియన్స్ను అరెస్ట్చేయటం జరిగింది. 7 మంది ఆఫీసర్స్ను కూడా అరెస్ట్ చేయటం జరిగింది. ఆ తరువాత మరికొంతమందిని కూడా గుర్తించటం జరిగింది. ఇతర రాష్ట్రాలలో కూడా ఇటువంటి పరిస్థితులు ఉన్నాయనే ఉద్దేశ్యంతో సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు ఈ కేసును సి.బి.ఐ.కు హేండోవర్ చేయటం జరిగింది. అరెస్టులు సాగుతున్న దశలో, ఐడెంటిఫై చేస్తున్న దశలో సి.బి.ఐ. ఈ కేసును స్వాధీనంచేసుకుని ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టింది. ఇప్పుడు కేసు పూర్తిగా సి.బి.ఐ. పరిధిలో ఉన్నది. ఇంకా ఎంతమంది ఉన్నారని గౌరవసభ్యులు అడిగారు. తేల్చవలసిన ది సి.బి.ఐ. అప్పగించేనాటికే 7 మంది పోలీసు అధికారులను అరెస్ట్చేసి జైలుకు పంపించటం జరిగింది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఈ విషయం రాష్ట్రప్రభుత్వ పరిధిలో లేదు. కాని ఒకవేళ ఆనాడు రాష్ట్రప్రభుత్వంలో అవకతవకలు జరిగి ఉన్నా, ఎవరైనా అధికారులు తప్పించుకుని ఉన్నా లేక ఎవరైనా అధికారులు నిర్లక్ష్య వైఖరివలన వదిలివేయబడి ఉన్నా ఈ విషయాన్ని సి.బి.ఐ. పరిధిలో క్షుణ్ణంగా ఎంక్వైరీచేసి అవసరమైతే ఆయా అంశాలను యాడ్చేయటంగాని, అదనపు సమాచారం సేకరించి రాష్ట్ర ప్రభుత్వం సి.బి.ఐ.కు తగినవిధంగా అసిస్ట్చేస్తుంది. సభ్యులవద్ద సమాచారం ఉంటే వారు సి.బి.ఐ.కి డైరెక్ట్గాగాని లేక రాష్ట్రప్రభుత్వానికిగాని అందిస్తే, whenever necessary, సి.బి.ఐ. మమ్మల్ని కోరితే ఆ సమాచారాన్ని అందిస్తాము, లేకపోతే మాకు అందిన సమాచారం ఇది అని గుర్తుచేయటం జరుగుతుంది.

శ్రీ టి. దేవేందర్గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, గౌరవసభ్యులు కొన్ని విషయాలు మాట్లాడారు. వారికి మనసులో ఏమి ఉందో మాకు అనవసరం. ఈనాడు ప్రభుత్వం మీ చేతుల్లో ఉన్నది. మీరు గవర్నమెంట్లోకి వచ్చి 20 నెలలు అవుతున్నది. ఆనాడు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ను వేయించి క్షుణ్ణంగా విచారణ చేయించాము. ఇక్కడే కాదు, అవుట్ సైడ్ ది స్టేట్ కూడా టీమ్స్ను

పంపించి ఎంక్వైరీ చేయించి ఎంతమంది మీద కేసులు పెట్టామో ఇప్పుడే హోంమంత్రిగారు కూడా చెప్పారు. 40, 46 మంది మీద ఆనాడు కేసులు పెట్టటం జరిగింది. పోలీస్ ఆఫీసర్స్‌ను కూడా వదిలిపెట్టకుండా వారిపైన కూడా కేసులు పెట్టిన సందర్భంలో దేశవ్యాప్తంగా జరిగిన పరిణామాలను దృష్టిలోపెట్టుకుని సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు సి.బి.ఐ.కు హేండోవర్ చేశాము. ఆనాడు సి.బి.ఐ.కి హేండోవర్ చేయటానికిముందు డే టు డే ఏవిధంగా ఇన్‌వెస్టిగేషన్‌పైన ప్రభుత్వం శ్రద్ధ తీసుకున్నదో, ఎంత పకడ్బందీగా ఇన్‌వెస్టిగేషన్ చేయటం జరిగిందో రికార్డ్స్ వారివద్దనే ఉన్నాయి, చెక్‌చేసుకోమని చెప్పండి. అనవసరంగా ఆవిధంగా తప్పులు మాట్లాడటం, ముఖ్యమంత్రి ఏమిచేశారు, హోంమంత్రి ఏమిచేశారు అని బాధ్యతారాహిత్యమౌతుంది. If he has any information, ఆనాడు జరిగిన దానిపై మీకు ఏదైనా స్పష్టమైన సమాచారం మీ దృష్టికి వస్తే, ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది కాబట్టి వారికి ఇవ్వండి. ఆవిధంగాకాకుండా అనవసరంగా ఎలిగేషన్స్ చేయవద్దు, బాధ్యతారాహిత్యంగా మాట్లాడవద్దు.

శ్రీ పి. జనార్దనరెడ్డి: ఒక్క నిమిషం, అవకాశం ఇవ్వండి సర్.

మిస్టర్ స్పీకర్: జనార్దనరెడ్డిగారూ, మినిస్టర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. If you have any information, you pass it on to the Minister.

శ్రీ పి. జనార్దనరెడ్డి: తప్పకుండా సర్. రెండు సంవత్సరాలు ఎందుకు ఊరుకున్నారని అన్నారు. ఎ.పి. కోకా యాక్ట్ ప్రకారం డాక్యుమెంట్స్ డిపార్ట్‌మెంట్‌వారు వేరేవారికి ఇవ్వరు. మూడు ఏళ్లు అయిపోయింది కాబట్టి ఎ.పి. కోకా యాక్ట్ చెల్లదని హైకోర్ట్‌లో అడ్వకేట్‌ద్వారా కేసు వేయించి అన్ని కాపీస్ డిసెంబర్ నెలలో తెప్పించటం జరిగింది. కె.పి. రెడ్డి అనే కానిస్టేబుల్, సదాశివుడు ఇచ్చిన స్టేట్‌మెంట్స్, అసెంబ్లీలో మాట్లాడింది తెప్పించాను. దేవేందర్‌రెడ్డిగారిని ఒక విషయం తెలియచేయమని కోరుతున్నాను. కృష్ణయాదవ్‌మీద పోలీసులు ఏదైనా కేసు పెట్టారా? మీరు అడిగారు కదా, ఆ ఒక్క మాటకు సమాధానం చెప్పండి. కృష్ణయాదవ్ జైలుకు వెళ్లి మూడు సంవత్సరాలు అయిపోతుంది. కేసు ఎవరు పెట్టారు? పుణేవారు కేసు పెట్టారు. తెల్గీ డైరీ దొరికింది. అందులో నెలకు రూ.5 లక్షలు ఇస్తున్నామనే దానిపైన కృష్ణయాదవ్‌ను పట్టుకుని తీసుకెళ్లటం జరిగింది. మీరేమైనా చేశారా? మీరు హోంమినిస్టర్‌గా ఉన్నప్పుడు ఏమి చేశారు? కృష్ణయాదవ్‌మీద కేసు పెట్టారా? చెప్పండి.

MR. SPEAKER: You pass on the information. I will forward it to the government.

శ్రీ పి. జనార్దనరెడ్డి: సర్, ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి. ఆన్ రికార్డ్ వెళతాను సర్. బాంబేలో శర్మ అనే కమిషనర్ ఉన్నారు. రూ.300 కోట్ల ఫేక్ స్టాంప్స్ రికవర్ చేసిన తరువాత కూడా తెల్గీ జైలుకు వెళ్లేముందు అతని రూమ్‌కు వెళ్లి మాట్లాడాడు అనే దానిపై ఆ సిన్సియర్ ఆఫీసర్‌ను అక్కడి గవర్నమెంట్ సస్పెండ్ చేసింది. ఇక్కడ ఒక డి.సి.పి. ఒక ఖైదీని తీసుకుని బాంబే వెళ్లి వచ్చాడు. ఏమి మాట్లాడారు, ఏమి చేశారు అనేది గమనించారా?

MR. SPEAKER: Please pass on the information.

శ్రీ పి. జనార్దనరెడ్డి: దీని వెనుక సుకుమార్ ఉన్నాడు సర్. అన్యాయంగా అమాయకులమీద, సంబంధం లేనివారిమీద కేసులు పెడుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులకు స్పష్టంగా చెప్పాను. మా పరిధిలో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో, జురిస్‌డిక్షన్‌లో ఈ కేసు విషయంలో ఏమి చేయవలసి ఉన్నా అది చేయటానికి అభ్యంతరం లేదు. జురిస్‌డిక్షన్‌గురించే నేను ఆలోచించవలసిన అవసరం ఉంటుంది. సి.బి.ఐ. పరిధిలో ఉన్న ఈ కేసు ఇన్‌వెస్టిగేషన్ కొనసాగుతోంది. గౌరవసభ్యులకు స్పష్టంగా చెప్పేదేమంటే ఒకవేళ అప్పుడు ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే స్టేట్‌మెంట్స్ ఆధారంగాగాని, ఎవిడెన్స్ ఆధారంగాగాని, నాటి ప్రభుత్వంగాని,

అధికారులుగాని చేయలేకపోయారనిగాని లేక అధికారులు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారనిగాని భావిస్తే జరుగుతున్న ఇన్‌వెస్టిగేషన్‌లో సి.బి.ఐ. నిర్ణయించవలసి ఉంటుంది కాబట్టి, రాష్ట్రప్రభుత్వ పరిధిలో లేదు కాబట్టి సి.బి.ఐ.కి అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం అసిస్ట్ చేస్తుంది. ఆవిధంగా అసిస్ట్ చేసే సమయంలో గౌరవసభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుంటాము. వారు ఆయా విషయాలను సి.బి.ఐ.కి నేరుగాగాని లేక రాష్ట్రప్రభుత్వంద్వారాగాని పంపించవచ్చును.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: ఒక్క నిమిషం సర్.

MR. SPEAKER: You pass on the information. This matter is being dealt with C.B.I., you pass on the information.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, నేను మనవిచేసేదేమంటే ఇది రూ.30,000 కోట్ల కుంభకోణం. ఇది పెద్ద స్కామ్, డూప్లికేట్‌గా చేయటం జరిగింది. స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ టీమ్ వేశామంటున్నారు. దీంట్లో డి.జి.పి. ఇన్‌వాల్వ్ అయ్యారు. ఆయనవద్ద డి.సి.పి.గా పనిచేసేవారు ఏవిధంగా ఆయనమీద ఇన్‌వెస్టిగేషన్ చేస్తారు? అప్పుడు ఉన్న పోలీస్ కమిషనర్, వీరంతా ఒక అపార్ట్‌మెంట్‌లో బాగా త్రాగి అల్లకల్లోలం చేయటం జరిగింది. త్రాగి లేడీస్‌ను వేధించటం జరిగింది. దానిపై ప్రక్కన ఉన్నవారు కంప్లైంట్ చేయటం కూడా జరిగింది. స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ టీమ్ వేశారు. అది డి.జి.పి.గారు చెప్పినట్లే చేసింది. అప్పుడు పంజగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదైనది. మరల ఇన్‌వెస్టిగేట్ చేయండి. పేపర్లో వేయండి. ముఖ్యమంత్రిగారు ఇంటర్‌ఫేర్ అయి క్రొత్త ఆఫీసర్‌ను అపాయింట్‌చేయమని చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడే గౌరవసభ్యులకు చెప్పాను. ఇప్పుడు ఉన్న పరిధిలో సి.బి.ఐ.కి కేసు అప్పగించిన తరువాత తిరిగి రాష్ట్రప్రభుత్వం కేసును ఓపెన్ చేయటానికి వీలుందా, గౌరవసభ్యులు చెప్పింది ఏమిటనేది కూడా ఆలోచిస్తాను. ఏదైనా ఉంటే సి.బి.ఐ.కి పంపిస్తాను.

MR. SPEAKER: You pass on the information, all the aspects will be examined.

ఉ.11.10 A.M.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులకు జీతాలు చెల్లించకుండుట

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.80-బి(5322-జి)**

సర్వశ్రీ టి. వీరభద్రం, నోముల నర్సింహయ్య, ఎం ఎ గఫూర్, పాటూరు రామయ్య, కె. లక్ష్మణ మూర్తి, జె. రంగారెడ్డి, కె. వెంకటనరసయ్య, సున్నం రాజయ్య - గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల వేతనాలను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా? అయితే ఆ వివరాలేమిటి, అందుకు గల కారణాలేమిటి?

ఆ. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నిర్వహణ, రైతులకు రుణాల పంపిణీ చేయడంపై ఇది ప్రభావం చూపించటం లేదా?

ఇ. పైన పేర్కొన్న వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి, రైతులకు సమర్థవంతమైన పరపతి సేవలను అందించడానికి తీసుకున్న చర్యలు, తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

ఈ రెగ్యులర్‌గా వేతనాన్ని చెల్లించడానికి, రాష్ట్రంలోని రైతులకు సమర్థవంతంగా సహకార పరపతి సేవలను అందించడానికి సంబంధిత ఉత్తర్వులను సవరించడమవుతుందా?

**సహకార శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ లేదండీ.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారికి ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘాల ఉద్యోగుల వేతనాలను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా అంటే లేదని చెప్పారు. లేనిది ఏమిటి సార్? జి ఒ 94 ఇచ్చారు. దాని ప్రకారం లక్షా 25 వేల రూపాయలు డి సి సి బి ల నుంచి తీసుకోమన్నారు. కాని వాళ్లు ఇవ్వడం లేదు. అందువల్ల అప్పులు తెచ్చి వేతనాలు ఇవ్వడం వల్ల లాభం లేదాయె. దీనికి మంత్రి గారు లేదంటే ఎట్లా సార్? రెండవ ప్రశ్నకు సంబంధించి రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నిర్వహణ, రైతులకు రుణాలు పంపిణీ చేయడంపై ఇది ప్రభావం చూపించదా అని అడిగితే లేదంటున్నారు. పెయిడ్ సెక్రటరీలకు జీతాలు లేకుండా గతంలో బుక్ అడ్జస్ట్‌మెంట్ అనుకున్నాము. ఇది రైతులకు ఉపయోగపడడం లేదు. నిర్వీర్యమైపోయింది. రైతులకు అప్పులివ్వడం లేదంటున్నాము. అందువల్ల వాళ్లకు జీతాలు ఇవ్వడం లేదంటున్నాము. వాళ్లకు జీతాలివ్వకుండానే పని చేస్తారా సార్? వాళ్లు ఉపవాసాలుండి అనేక రకాలైన ఇబ్బందులు పడుతున్నారు.

ఈ రోజు పెయిడ్ సెక్రటరీస్ కాని, 8 వేల మంది ఇతర సిబ్బంది కాని జీతాలు తీసుకోకుండా వున్న మాట వాస్తవం కాదా సార్? అది కూడా లేదండీ? ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ఇబ్బందులను తొలగించడానికి బ్యాంకులు బాగా లాభాల్లో వున్నాయి కాని సహకార సంఘాలు కాని, పరపతి సంఘాలు కాని లాభాల్లో వుండడం లేదు. దానికి కారణం మీరు సంస్కరణలు తెచ్చి వాటిని 4,400 నుండి 2,700కు కుదించారు. సార్ మందైతే వేశారు కాని రోగం తగ్గిందా లేదా అన్నది చూడకపోతే ఎట్లా సార్? మీ వైద్యం వల్ల వాళ్లకు రోగం పెరిగిపోతున్నది. వాళ్లకు వేతనాలు రావడం లేదు. సొసైటీలు పనిచేయడం లేదు. మీరు అసలు రోగాన్ని ముట్టుకోకపో వడానికి కారణమేమిటన్నది ఎప్పుడన్నా చూశారా సార్? కాబట్టి ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం వారు చెబుతున్నది న్యాయం కాదు. వారు 15, 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్నా వేతనాలు లేవు. మీరు సంస్కరణలు తెచ్చి కుదించారు. మీ కుదింపు వల్ల, మీరు తీసుకున్న చర్యల వల్ల లాభం కనపడడం లేదు. దీనికేమైనా పరిష్కార మార్గం వుందా లేదా? ఇవి పటిష్టంగా వుండాలంటే అప్పులివ్వండి. వాటిని వసూలు చేయండి. వచ్చే వడ్డీలతో లాభాలు పొందండి. కాని ఇచ్చేవారు లేరు. వసూలు చేసే వారు లేరు. లాభం ఎక్కడుంటుంది సార్? అందుకనే మంత్రిగారు దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలనిమీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కట్టా వెంకట నరసయ్య: సార్, ఈ విషయంలో మంత్రిగారు చెబుతున్న ప్రకారం వేతనాలు ఇవ్వడమనే విషయం కూడా పెయిడ్ సెక్రటరీస్ గురించి మాట్లాడుతున్నారు తప్ప వయబుల్ పేరుతో 950 సొసైటీలకు ఏ ఇబ్బందీ లేదు. కాని మెర్జ్ చేసిన 1800 సంఘాలకు సంబంధించినటువంటి వేతనాల విషయంలో ఉద్యోగస్తులు కాని, వర్కర్స్ కాని, అటెండర్స్ కాని వీరందరికి సంబంధించి 8 వేల మందికి వేతనాలివ్వడం లేదు. వాళ్లకు వేతనాలివ్వమంటే వాళ్లను తొలగించడం లేదని, మెర్జ్

చేశామని అన్నారు. వాళ్లను తొలగించడం లేదు కాని వేతనాలివ్వడం లేదు. వీరిని ఉద్యోగులుగా గుర్తిస్తున్నారు కాని వారికి ఒక్క రూపాయి కూడా ఇస్తున్న పరిస్థితి లేదు. ఇప్పుడు మీరు మెర్జ్ చేసిన తరువాత ఒక్కొక్క సొసైటీలో నలుగురైదుగురు ఉద్యోగస్తులుంటారు. ఇప్పుడు లక్షా25 వేల రూపాయలు అప్పుగా ఇస్తే ఈ నలుగురైదుగురికీ అది సరిపోవటం లేదు. అందుకనే 8 వేల మందికి జీతాలిచ్చే విషయంలో ఇది ఎట్లా సాధ్యమవుతుంది? పైగా మీరు 25 సంవత్సరాలుగా రిక్రూట్ మెంట్స్ కూడా జరపటం లేదు. జిల్లాలలోని అన్ని సంఘాలలో కూడా ఉద్యోగస్తులు లేరని పత్రికలలో వస్తున్నది. మీరు 5:4:1 రేషియో ప్రకారం వుండాల్సిన విషయంలో స్టే చేసిన దానిని తొలగిస్తే ఇప్పుడు మీరు మెర్జ్ చేసిన ప్రకారం ఈ ఉద్యోగస్తులను సర్వీసులోకి తీసుకోవటానికిగాను వారికి నిబంధనల ప్రకారం అవకాశమివ్వాలి. అందువలన వీరందరిలో కొంతమందికి కోఆపరేటివ్ బ్యాంకుల్లో స్టాఫ్ కొరతగా ఉన్న చోట తీసుకొని ఈ 8000 మందికి కూడా జీతాలు ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మీరు జి.ఒ. 94 ప్రకారం ఇచ్చిన డబ్బును కార్యదర్శులు ఉన్నవాటికే సరిపోవడం లేదు. ఈ రకమైన పరిస్థితులలో 8000 మందికి అన్యాయం జరగడం సరైనది కాదు. ఇంకొక విషయం. మీరు ఉద్యోగస్తులకు అడ్వాన్సులు ఇవ్వడం ఏమిటి? అది ఖర్చు క్రిందికి వస్తుంది తప్ప వారికి అడ్వాన్సుగా ఎందుకు వస్తుంది? ఈ 8000 మందికి కూడా 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగస్తులకు 7000 అంతకులోపు పనిచేస్తున్న వారికి రు. 5800/-, రు. 4800/- గా నిర్ణయం చేశారు. కాని, మీరు ఇచ్చే లక్షా ఇరవై అయిదు వేల రూపాయలు ఉద్యోగస్తులకే సరిపోవడం లేదు. మిగతా వారికి వేతనాలు మీరు నిర్ణయించాలి. వారికి ఇచ్చే అవకాశాలను పరిశీలించండి. రిక్రూట్‌మెంట్ తిరిగి ఓపెన్ చేసి స్టే ఎత్తివేయండి. ఈ ఉద్యోగస్తులలో కొంతమందిని వారి సీనియారిటీ ప్రకారం సర్వీసులలోకి ఎక్కడ కొరత ఉంటే ఆ బ్యాంకులలో వారిని తీసుకోవాలని మేము కోరుతున్నాము. తప్పనిసరిగా 8000 మందికి వేతనాలు నిర్ణయం చేసి డబ్బులు ఇప్పించాలని5:4:1 ప్రకారం వుండేవిధంగా చేయటానికిగాను తిరిగి రిక్రూట్‌మెంట్ ఓపెన్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఈ సొసైటీస్ 116(c) క్రింద సాలరీస్ పే చేయలేకపోతున్నాయనే ఉద్దేశ్యంతో 2008 వరకు ఈ సొసైటీస్ అన్నిటినీ గవర్నమెంట్ 116(c) క్రింద ఎగ్జెంప్షన్ఇవ్వటం జరిగింది. ఆ తరువాత గౌరవసభ్యులు గుర్తుపెట్టుకోవలసిన అంశం ఏమిటంటే, ఈ శాలరీస్ ఆ సొసైటీస్ పే చేసుకోవాలి తప్ప సెంట్రల్ బ్యాంక్స్‌కు సంబంధం లేని పరిస్థితి ఉంది. గౌరవసభ్యులు వెంకట నరసయ్య గారు చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితులలో రీస్ట్రక్చరింగ్ చేసిన తరువాత ఒకొక్క రీ స్ట్రక్చరింగ్ సొసైటీలో మూడు, నాలుగు సొసైటీలు, ముగ్గురు, నలుగురు సెక్రటీరీస్ ఉన్న మాటవాస్తవం. కాకపోతే, గతంలో ఉన్న ఓల్డ్ సొసైటీ పరిధిలో అప్పుడున్న బకాయిలుకూడా వారు వసూలు చేయవలసిన అవసరం ఉంది. దీనికోసమే వీళ్లను కంటిన్యూ చేసి అక్కడున్న బకాయిలను వసూలు చేసుకోవలసిన బాధ్యత వారి మీద పెట్టడం జరిగింది. ఆ విధంగా వసూలు చేసిన తరువాతే శాలరీస్ తీసుకోవాలి. ఆ తరువాత బిజినెస్ కూడా పెంచుకోవాల్సిన అవసరముంది. అందుకనే మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సహకార రంగాన్ని పటిష్టపరచాలనే ఉద్దేశ్యంతో వీటికి ఫెర్టిలైజర్ వ్యాపారం కాని మార్కెటింగ్ గాని విత్తనాలు కాని వీటన్నిటిలో కూడా వాటిని పటిష్టం చేసేందుకు వీలుగా వాటికి అప్పగించాలనే ఆలోచనకూడా ఉంది. ఇక ముందు కూడా బీ కాంపొనెంట్ విషయంలో కూడా మేము అగ్రికల్చర్ మినిస్టర్ గారిని ఒక మీటింగ్ కోసం అడగడం జరిగింది. ఈ సమావేశాల లోపలే ఈ బి కాంపొనెంట్‌ను కూడా చేర్చే అంశం పై అగ్రికల్చర్ మినిస్టర్ గారితో మీటింగ్ జరిపి నిర్ణయం చేయడం జరుగుతుంది. ఆ విధంగా ఈ సహకార సంఘాల వ్యాపారాన్ని పెంచుకునే విధంగా ప్లాన్స్ చేయడం జరిగింది. ఈ మధ్య మార్క్‌ఫెడ్‌తో కలిసి వర్క్‌షాప్స్ కూడా పెట్టబోతున్నాము. అందులో భాగంగా విజయవాడలో ఈ మధ్యనే ఒక రీజనల్‌వర్క్‌షాప్ పెట్టడం జరిగింది. ఇక 25 సంవత్సరాలు పూర్తి అయిన పెయిడ్ సెక్రటరీస్‌కి 7000 రూపాయలు ఇచ్చామన్నారు. తతిమా వారికి 94 జి.ఒ ప్రకారం ఇచ్చామన్నారు. 20 నుండి 25 సంవత్సరాలు కంప్లీట్ అయిన వారి విషయంలో ఏం చెయ్యాలన్నది ఆలోచన చేస్తున్నాము. ఈ విషయాలన్నిటితో పాటు క్యాబినెట్ సబ్ కమిటీ కూర్చోవలసిన ఇష్యూస్ కూడా కొన్ని ఉన్నాయి. స్టాఫ్‌గురించి కాని, పెయిడ్ సెక్రటరీస్ గురించి కాని ఆ విషయాలన్నీ ఇంకొకసారి క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించడం జరుగుతుంది. ఇక బ్యాంకులలో ఖాళీలు ఉన్న మాట వాస్తవం. అందుకని ఆ విషయం గురించి ఆప్‌కాబ్

యం.డితో  వారి దగ్గరున్న క్యాడర్ స్ట్రెంగ్త్ ఎంత? రిక్వయిర్డ్ స్ట్రెంగ్త్ ఎంత? 5:4:1  రేషియో ప్రకారం  తీసుకోవడానికి అవసరమైన స్టాఫ్ సంబంధించిన వివరాలు  తెలియజేయమని కోరడం జరిగింది. ఆ వివరాలు అందిన తరువాత వాటిని కూడా కేబినెట్ సబ్ కమిటీలో చర్చించడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు   బ్యాంకులలో ఎక్సెస్ స్టాఫ్ ఉన్నారు. సొసైటీలలో షార్టేజ్ ఉన్నారు. కాబట్టి ఈ రెండు విషయాల గురించి  క్యాబినెట్ సబ్ కమిటీ మీటింగ్‌లో చర్చించి  వాటి పరిష్కారం గురించి  తగిన చర్యలను పరిశీలించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.20

శ్రీ ఎం .ఏ. గఫూర్ ః   సార్, గౌరవ మంత్రిగారు రీస్ట్రక్చరింగ్ చేశారు.   దాని వల్ల ఒక్కొక్క సొసైటీలో ముగ్గురు, నలుగురు పెయిడ్ సెక్రటరీలున్నారు.   వారి అబ్జార్ప్షన్ గురించి ఆలోచిస్తామన్నారు, మాకభ్యంతరం లేదు.   15 నుంచి 20 మంది దాకా సబ్‌స్టాఫ్ కూడా వున్నారు.   జీ.ఓ. 94 ను జారి చేసి ఏమి బార్ పెట్టారంటే, రూ. 1.25 లక్షల అడ్వాన్స్ తీసుకోవచ్చని చెప్పారు.   20 మంది ఆల్‌రెడి సబ్‌స్టాఫ్ వుంటే  రూ. 1.25 లక్షలను ఎలా పంచుకుంటారు?  కాబట్టి ఈలోగా ఆ ఎమౌంటునైనా పెంచండి.     రూ. 1.25 లక్షల బార్ ను తీసేయకపోతే వారికి జీతాలుండవు, చచ్చిపోతున్నారు సార్.   ఇప్పుడు కూడా వారికి జీతాలు లేవు .  కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః  అధ్యక్షా,  ఈ వైద్యనాథ్ కమిటీ ఇచ్చిన రిపోర్టును ప్రభుత్వం యాజ్ ఇటీజ్ గా యాక్సెప్ట్ చేసింది.   దీంట్లో భాగంగా  రీకాపిటలైజేషన్ వల్ల ఈ లాసెస్ అన్నీ పోతాయి.   ఈలోపు వారు ప్లాన్ చేసుకోవలసిన అవసరం వుంది.   గఫూర్‌గారు చెప్పినట్లుగా  రూ. 1.25 లక్షల సీలింగును పెంచే విషయంపై ఒకసారి పరిశీలన చేస్తామని తెలియజేస్తు న్నాను.

## జీరో అవర్

శ్రీ డి. నరేంద్రకుమార్ ః  అధ్యక్షా,  ఇది ముఖ్యమైన విషయం,  ఆరు నియోజకవర్గాలకు సంబంధించిన ముంపు సమస్య .   పొన్నూరు, బాపట్ల, చీరాల,పర్చూరు, ప్రత్తిపాడు, చిలుకలూరిపేట  నియోజకవర్గాల పరిధిలో ఏదైతే నల్లమడ డ్రెయిన్ వుందో దానికి వరదలు వచ్చినప్పుడెల్లా లక్షలాది ఎకరాలలో  పంటలు నష్టపోయి రైతులు రోడ్డున పడడం జరుగుతోంది.  దాదాపు పది మండలాలలో  వున్న రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.  మొన్న వచ్చిన వరదల వల్ల  కట్టలు తెగిపోయి రైతులు పంటలు నష్టపోయిన పరిస్థితి ఉందనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.   గతంలో దీని మీద ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయడం జరిగింది.   ఆ కమిటి తన రికమెండేషన్స్ కూడా ఇచ్చింది.  మొదటి ఫేజు క్రింద  సముద్రం నుంచి కొమ్మూరు కాలువ అండర్ టన్నెల్  ఏదైతే వుందో దానికి రూ. 29కోట్ల పనులు చేపట్టడం జరిగింది.   ఈరోజు అప్పాపురం దగ్గర వున్న  అండర్ టన్నెల్ నుంచి చిలుకలూరిపేట వరకు దీన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది.   ఏదైతే 500 సి వ్యాల్యూ వుందో ఆ లెక్కన అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.   దానికి దాదాపు రూ. 60 కోట్ల పైబడి నిధులు అవసరమనే విషయాన్ని కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.   నల్లమడ ప్రాంతంలో వున్న రైతాంగం తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నారు,  ధర్నాలు, రిలే నిరాహారదీక్షలు  చేస్తున్నారు.   గౌరవ ముఖ్యమంత్రిగారు బాపట్ల ప్రాంత పర్యటనకు

వచ్చినపుడు నల్లమడ రైతు సంఘం, మేముందరమూ కూడా ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకొచ్చాం. సంవత్సరాల తరబడి వర్షాలు , వరదలు వచ్చినప్పుడెల్లా ఈ నియోజకవర్గాల పరిధిలోని రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం దీని ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని వెంటనే నిధులు మంజూరు చేసి ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడమే గాకుండా, ఈరోజు ప్రొద్దున చిలుకలూరిపేట గౌరవ శాసనసభ్యులు రాజశేఖర్ గారు ఆ విషయం మాదృష్టికి తెచ్చినపుడు మేమిద్దరమూ కలిసి ఇరిగేషన్ మినిష్టర్‌గారితో మాట్లాడడం జరిగింది. ఆయన దాని గురించి పరిశీలన చేస్తారు.

డా. కె. నాగేష్ (ఆలేరు)ః అధ్యక్షా, బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న తెలంగాణా రైతుల బాధలకు సంబంధించిన విషయమిది. మొన్న 23 వ తారీఖున ప్రభుత్వం హౌస్‌లో కరెంటు మీద ఒక స్టేటుమెంటు ఇచ్చింది. రైతులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే 48 గంటల్లో రీప్లేస్ చేస్తామని, అన్ని రిపేరింగ్ సెంటర్లలో రోలింగ్ స్టాక్ ట్రాన్స్‌ఫార్మర్స్ వున్నాయని స్టేటుమెంటు ఇచ్చారు. ఈ విషయం గురించి మొన్న 25 వ తారీఖున జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో సంబంధిత ఎస్.ఇ. ను అడిగాము. మా నియోజకవర్గంలో వున్న రిపేరింగ్ సెంటరులో ఒక్క రోలింగ్ స్టాక్ ట్రాన్స్‌ఫార్మర్ లేదు. రోలింగ్ స్టాక్ వుందని ప్రభుత్వం అసెంబ్లీలో చెబితే, మీరు ఎందుకు లేదని చెబుతున్నారని అడిగితే, మాకున్న పరిస్థితి మాకుంది, రోలింగ్ స్టాక్ లేదని చెప్పారు. 24 గంటల్లోనే కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను రిపేర్ చేయడం కోసం అక్కడ ఆయిల్ లేదని చెబుతున్నారు. దాదాపు రూ. 800 లు ఖర్చు పెట్టుకోవలసి వస్తుంది, అది కూడా అక్కడ లేదని చెప్పారు. ప్రభుత్వం టైమ్‌బౌండుగా ఆర్డర్స్ ఇచ్చి అక్కడ మౌలిక సదుపాయాలు ఇవ్వకపోవడం వల్ల రైతులకు చాలా ఇబ్బంది కలుగుతోంది. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ ః స్పీకర్ సార్, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం , తక్షణమే చర్యలు తీసుకుంటాం .

శ్రీ జె. రంగారెడ్డి ః అధ్యక్షా, ఆర్ అండ్ బి కి సంబంధించిన విషయమిది. హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లికి పోయే 27 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్డు ఒకటుంది. కోదాడ, మిర్యాలగూడ ఈ రెండు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ రోడ్డులో ప్రయాణం చేస్తుంటారు. మట్టపల్లిలో ఒక పెద్ద దేవాలయం వుంది, అలాగే చుట్టుప్రక్కల అనేక సిమెంటు పరిశ్రమలు కూడా వున్నాయి. కృష్ణా పుష్కరాల సమయంలో ఆ రోడ్డును వైడెన్ చేయడానికి రూ. 2కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటివరకు రెండు సంవత్సరాలు అయింది, అక్కడ కంకర కుప్పలు పోశారు, చుట్టూ త్రవ్వి పెట్టారు గాని ఆ రోడ్డు నిర్మాణం జరగలేదు. జైపాల్ రెడ్డిగారు, జానారెడ్డిగారు అక్కడికి వచ్చినపుడు వారిని ఘెరావ్ చేశారు. ప్రతిరోజూ పత్రికలలో వ్రాస్తున్నారు. మేము ఆ ప్రాంతంలో తిరగలేని పరిస్థితి వుంది. ఆర్ అండ్ బి రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి, చెప్పడానికి వీలు లేదు. అనేకసార్లు మేము మినిస్టర్‌గారికి చెప్పాం, సిఇ గారికి కూడా చెప్పాం . రెండు సంవత్సరాలైనా పనులు జరగడం లేదు. ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు, రోడ్డు యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ట్రాఫిక్ నిలిచిపోతోంది, బడి పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సరే తక్షణమే ఈ రోడ్డు నిర్మాణం చేయించండి, రెండు సంవత్సరాలు పూర్తయినా రోడ్డు నిర్మాణం చేయకపోతే ఎలా?

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, తప్పకుండా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం .

శ్రీ జి. దేముడు (చింతపల్లి) ః అధ్యక్షా, ఈ అంశంపై ముఖ్యమంత్రిగారే స్పందిస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. విశాఖ ఏజన్సీకి మళ్లీ జ్వరాలు – ఈ జ్వరాలన్నవి ఒకసారి వచ్చి పోయేవి కాదు. ప్రతి సంవత్సరమూ సీజనల్‌గా వస్తున్నాయి. ఈ జ్వరాలు రావడానికి రకరకాల కారణాలున్నాయి, ప్రధానంగా మంచినీళ్లు . మారుమూల ప్రాంతాల నుంచి రోడ్డుకు రావాలంటే ఇప్పటికీ 20, 30 కిలోమీటర్లు నడిచి రావాలి. ఈ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 22 మాసాలైంది, మంచినీటి సమస్య గురించి చాలా సార్లు ఈ హౌస్‌లో చెప్పాం, ఇప్పటి వరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు. ఈ ఏజన్సీ ఏరియాలలో రోడ్లు లేని పరిస్థితి వుంది. రోగి డాక్టర్ దగ్గరకు పోవాలన్నా, డాక్టర్ రోగి దగ్గరకు రావాలన్నా 20, 30 కిలోమీటర్లు నడవ వలసి వుంటుంది. ఈవిధంగా 30 కిలోమీటర్లు నడచి పోవలసి వుండడం వల్ల సకాలంలో వైద్యం అందక ఎక్కువ మంది చనిపోయే అవకాశం వుంది. మొన్న విష జ్వరాలు వచ్చినపుడు మంత్రులు వచ్చారు, ఎంతమంది చనిపోయారో చూశారు, వెళ్లిపోయారు. ఈవిధంగా ప్రతి సీజనులో కూడా ఏజన్సీలో విషజ్వరాలు వస్తున్నాయి, రోడ్లు లేవు, మంచినీళ్లు లేవు, ఈ సమస్యల గురించి ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా పరిష్కారం కావడం లేదు. డాక్టరుంటే మందులుండవు, మందులుంటే డాక్టర్ ఉండరు. అధ్యక్షా, రేపు మార్చి – మే నెలల మధ్యలో ఏజన్సీ ఏరియాలో అకాల వర్షాలు వస్తాయి. మళ్లీ చెత్తా చెదారం నిండిపోతుంది, ఆ నీటినే గిరిజనులు త్రాగుతారు, చనిపోతారు. కాబట్టి ఈ సమస్యలన్నింటి నీ శాశ్వతంగా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. త్వరలో వారికి జవాబు పంపిస్తాం .

ఉ.11.30

**جناب محمد مقتداء خان صاحب (MR. MOHD. MUQTADA KHAN)**۔ جناب اسپیکر صاحب 25/ فبروری کے روز میرے حلقہ کاروان میں ایک مندر کے پاس چند افرادنے کچھ نقصان پہونچایا جسکی ہم مذمت کرتے ہیں ۔ اس کے بعد مسلمانوں کے دوکانوں اور مکانوں پر حملے کئے گئے ' ہوٹلوں اور دوکانوں کو لوٹ لیا گیا ۔ کئی ہزار روپیوں کا نقصان ہوا ۔ آپسی جھگڑوں کو فرقہ وارانہ رنگ دیا جارہاہے۔ کل 26/ فبروری کو رات اپو کوڑہ(چندرائن گٹہ اسمبلی حلقہ) میں بھی ایسا ہی واقعہ پیش آیا جہاں V.H.P اور B.J.P. کے لوگوں نے دھرنا دے کر مسلمانوں کے خلاف نعرہ بازی کی ۔ اس واقعہ کو بھی فرقہ وارانہ رنگ دیا جارہا ہے ۔ موسیٰ رام باغ میں بھی درگاہ حضرت سعادت صاحب کے پاس غوث اعظمؒ کے نشان مبارک کو نقصان پہونچایاگیا ۔ میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ اصل ملزموں کو فوری گرفتار کیا جائے جو شہر کے حالات کو بگاڑنے کی کوشش کررہے ہیں ۔ کاروان اور اپو کوڑہ کے واقعات میں جو بھی ملوث ہیں انہیں فوری گرفتار کیاجائے ۔ مسلمانوں کے ہوٹلوں' دوکانوں اور مکانوں کو جو بھی نقصان پہونچایا گیا ان ملزموں کو بھی سخت سے سخت سزاء دلوائی جائے اور جو بھی مسلمانوں کا نقصان ہوا اس کا معاوضہ دیا جائے اور موسیٰ رام کے واقعہ میں ملوث اشرار کو بھی گرفتار کرلیا جائے ۔

---

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ః నోట్ చేసుకున్నాను. హోమ్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకువెళతాము.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్)ః అధ్యక్షా, ఇది ప్రాధమిక విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించింది. డిఎస్‌సి సింగిల్ సబ్జెక్టులో కౌన్సిలింగ్ జరిగి మహబూబ్ నగర్ జిల్లాలో ఇంతవరకు పోస్టింగ్ ఇవ్వలేదు. నాలుగు జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వలేదని మా దృష్టికి వచ్చింది. వారి పోస్టింగ్ ఎందుకు ఆపారు? వారికి ఎప్పటిలోగా పోస్టింగ్ ఇస్తారు?

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః నోట్ చేసుకున్నాను. తరువాత చెబుతాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు)ః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో న్యాయ సౌలభ్యం అందుబాటులో లేక గిరిజనులు పడుతున్న ఇబ్బందులను తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. పాత ఎస్ఎల్‌పిలను రద్దు చేసి కొత్త ఎస్ఎల్‌పిలను అమలుపరచడం జరిగింది. మండల డివిజన్ స్థాయిలో న్యాయ సౌలభ్యం గిరిజనులకు అందుబాటులో లేకుండా పోయింది. మైదాన ప్రాంతాలలో ఉన్న గిరిజనులు పేద వారు హాజరుకాలేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కొత్త ఎస్ఎల్‌పి అమలుపరుస్తూ పాత పద్ధతులను మండల డివిజన్ స్థాయిలో అమలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, పదే పదే తమరి దృష్టికి తెస్తున్నాను. రైల్వే లైను వంద సంవత్సరాలకు సంబంధించింది. నిజామాబాదు లోని కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల, ఆర్మూరు, కమ్మరపల్లి ఇంతవరకు కాలేదు. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. అన్ని పొలిటికల్ పార్టీలు చెప్పాయి. ఇది రెండు జిల్లాల ఎమ్ఎల్ఎలకు సంబంధించింది. దీనికి సొల్యూషన్ చూపించండి. అలాగే మూలన పడుతుంది. మంత్రులు నోట్ చేసుకోవడం కాదు.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, నిరుద్యోగులకు సంబంధించిన సమస్య. ఇటీవల సర్వేలో ఎంప్లాయ్‌మెంట్ గ్రోత్ రేటు తగ్గిందని ఎకనామిక్ సర్వేలో కూడా నివేదించడం జరిగింది. ప్రభుత్వోద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. 2,50000 ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతున్నాను. 70వేలు బిసి బ్యాక్‌లాగ్ పోస్టులు, 50 వేలు ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనేక మంది రిటైర్ అయిన వారి స్థానంలో క్యాజువల్ లేబర్, డెయిలీ వేజెస్ వారిని పెట్టుకొని పని నడిపిస్తున్నారు. వారిని పర్మినెంట్ చేయడం లేదు. 2007-8 సంవత్సరాలలో అనేక మంది ఉద్యోగస్తులు ఈ రాష్ట్రంలో 20 శాతం మంది వరకు రిటైర్ అయ్యే పరిస్థితి ఉంది. ప్లానింగ్ చేసి ఖాళీ అయిన వాటిని వెంటనే భర్తీ చేయాలి.

శ్రీడి.ఎస్.రెడ్యానాయక్ః కిషన్ రెడ్డిగారు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను.

MS. CHRISTINE LAZARUS (Nominated): Speaker Sir, I wish to bring through you to the notice of the Hon'ble Home Minister, Hon'ble Labour Minister and Hon'ble Chief Minister. This is in connection with so many reports that we have seen through-out the last week on the death of a domestic worker. This is one more suspicious death. It was brought to the notice of the Government even earlier. Mrs. Y. Nagamani who had worked for ten years in the house of a landlord at Maredpalli was found suspiciously dead with an electric shock. There is one small mark on her stomach and we can't understand how this lady could have died. Mrs. Nagamni has two children and they are father-less. After the post-mortem it was found that there were also marks on her face etc.,

I request through you the Government to take notice of this issue. I also request the Hon'ble Labour Minister to look into the issue of domestic workers. There has been a Bill pending in the Parliament in respect of domestic workers. I request through you the Hon'ble Chief Minister to recommend for this Bill in Parliament.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః హోమ్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకువెళతాము.

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత) ః అధ్యక్షా, ఈ సమాజానికి విద్య, వైద్యం రెండూ రెండు కళ్లలాంటివి. దురదృష్టం ఏమిటంటే ప్రస్తుతం ఈ రెండు డిపార్ట్‌మెంట్సులో సిబ్బంది సరిగా లేరు. తల్లిదండ్రులు చేసిన పాపాలకు పిల్లలు అనుభవిస్తారంట. గత ప్రభుత్వం చేసిన దానికి ఫలితంగా ఈ రెండు డిపార్టుమెంట్సు అస్థవ్యస్థంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టు బేస్ మీద లెక్చరర్సును, డాక్టర్సును రెక్రూట్ చేసినా, వారికి సక్రమంగా జీతాలు అందడం లేదు. అందువల్ల వారు డ్యూటీ సక్రమంగా చేయడం లేదు. ఈ విషయంలో సంబంధిత మంత్రిగారు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుః నోట్ చేసుకున్నాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) ః అధ్యక్షా, ఇది ఉన్నత విద్యాశాఖకు సంబంధించింది. మా నియోజక వర్గంలో నర్సాపూర్ టౌన్‌లో 1999లో ఉర్దూ మీడియమ్ స్కూల్ స్టార్ట్ చేయడం జరిగింది. ఇప్పటివరకు లెక్చరర్సును అపాయింట్ చేయలేదు. అక్కడున్న పిల్లల తల్లిదండ్రులు డొనేషన్సు ఇచ్చి కాంట్రాక్ట్ బేస్‌లో ప్రయివేటు లెక్చరర్సు అపాయింట్ చేసుకోవడం జరిగింది. గత ప్రభుత్వంలో అనేక సార్లు ఈ సభ దృష్టికి తెచ్చినా సమస్య అలాగే ఉంది. పేరెంట్సు డొనేషన్ రూపంలో కలెక్ట్ చేసుకొని ఇచ్చారు. ఇప్పుడు డొనేషన్ కలెక్ట్ చేసే పరిస్థితిలో లేరు. మొన్ననే ముఖ్యమంత్రిగారు ఆదిలాబాదులో ఇటువంటి సమస్యకు సంబంధించి వెంటనే కాంట్రాక్టు బేస్‌లో లెక్చరర్లను అపాయింట్ చేయమని ఆర్డర్ ఇచ్చారు. నర్సాపూర్‌లో కూడా వారి మదర్‌టంగ్ ఉర్దూ మీడియమ్‌లో చదువుకునే విధంగా కాంట్రాక్టు బేస్‌లో అపాయింట్ చేయడానికి పోస్టులు శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుః నోట్ చేసుకున్నాను. పోస్టులు ఫిలప్ చేసే ప్రయత్నం చేస్తాను.

## అర్జీ సమర్పణ

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, భద్రాచలం ఐటిడిఏలో పని చేసే ఆరోగ్య కార్యకర్తలకు పది నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు.

MR. SPEAKER: The petition should be in appropriate form, otherwise it will be rejected.

## ప్రకటన

I am to announce to the House that I have received the following communication from Sri Rajeshwar Thakur, Governor of Andhra Pradesh dated 24th February, 2006.

"Dear Sri K. R. Suresh Reddy,

Please refer to your DO letter dated 18.02.2006. I acknowledge the Motion of Thanks by the Andhra Pradesh Legislative Assembly with warm regards.

Yours sincerely,
Sd./- Rajeshwar Thakur"

Now Tea Break for ten minutes.

(The House then adjourned at 11.38 AM)

( టీ విరామానంతరం సభ ఉ. 11.53 నిముషములకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## ప్రభుత్వ బిల్లు

## 2006, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ, ఆంధ్రప్రదేశ్ (స్వదేశీ మద్యం, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ), ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ చట్టముల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.1/2006) (ఆమోదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA: Mr. Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise, the Andhra Pradesh Regulation of Trade in Indian Liquor, Foreign Liquor) and the Andhra Pradesh Prohibition Acts (Amendment) Bill, 2006 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. As it has already been agreed, I request......

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్. మొన్న చెప్పాను. దీని మీద డిస్కషన్ లేకుండా పాస్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్ అని లెజిస్లేటీవ్ అఫైర్స్ మినిస్టర్ గారు చెబుతున్నారు. ఆ చిన్న మాట కూడా కమర్షియల్ టాక్స్ మినిస్టర్ చెబితే బాగుంటుంది. లెజిస్లేటీవ్ అఫైర్స్ మినిస్టర్ గారు చిన్న చిన్న వాటికి కూడా ఇంటర్‌ఫియర్ అవడం బాగాలేదు.

*శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్. నామన్‌క్లియేచర్ ఛేంజ్ చేయడం. ఇండియన్ లిక్కర్ కి బదులు ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ అని ఎక్సైజ్ యాక్ట్‌లో , ఇండియన్ లిక్కర్ అండ్ ఫారిన్ లిక్కర్ యాక్ట్‌లో , ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ యాక్ట్‌లో ఈ మూడింటిలో నామన్‌క్లియేచర్ మార్చడం ఒకటి. రెండవ అమెండ్‌మెంట్ ... ఎక్సైజ్ యాక్ట్‌లో 23(ఎ) క్లాజ్ ఒకటి కొత్తగా తీసుకురావడం జరిగింది. దీని వల్ల ఉపయోగం ఏమిటంటే, ఆంధ్రప్రదేశ్ బివరేజేస్ కార్పొరేషన్ ద్వారా, వాటికున్న మోనోపోలీ ద్వారా స్పెషల్ ఫీ అని ఈ విధంగా వేరియస్ ఫీజెస్ కలెక్ట్ చేసి వాటికి అయిన ఖర్చులు పోనూ మిగతాది కమీషనర్‌కి ఇచ్చే ఆనవాయితి ఉంది. కమీషనర్ డిమాండ్ ఇస్తే, వారు తిరిగి చెల్లించే ఆనవాయితీ 1993 నుండి ఉంది. అటువంటి డిమాండ్ ఇవ్వక్కరలేకుండానే అడ్మినిస్ట్రేటీవ్ ఎక్స్‌పెండీచర్ ఏదైతే ఉందో, ఆ ఎక్స్‌పెండీచర్ పోనూ మిగతా అమౌంట్ అంతా ఆటోమ్యాటిక్‌గా కార్పొరేషన్‌కి ట్రాన్స్‌ఫర్ అయ్యే విధంగా అడ్మినిస్ట్రేటీవ్ కన్వీనియన్స్‌కి ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. 23-బిలో రిట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్‌ని తీసుకురావాలని, 1993-94 నుండి వచ్చింది. అప్పటి నుండి ఏ పేమెంట్స్ చేసాయో బివరేజేస్ కార్పొరేషన్‌కి, అవన్నీ కూడా గవర్నమెంట్‌కి చెందే విధంగా రిట్రాస్పెక్టీవ్‌గా ట్రీట్ చెయ్యమని ఇది తీసుకురావడం జరిగింది. అన్ని పార్టీల సభ్యులని డిస్కషన్ లేకుండా ఈ బిల్లును పాస్ చెయ్యమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, లెజిస్లేటీవ్ అఫైర్స్ మినిస్టర్ గారు ఇది చాలా చిన్న బిల్లు అని అన్నారు. ఆ మంత్రి గారేమో డిస్కషన్ లేకుండా పాస్ చెయ్యమని అన్నారు. 750 కోట్ల రూపాయలు బిల్లు ఇది. కేంద్రప్రభుత్వానికి పోకుండా రాష్ట్రప్రభుత్వ ఖజానాలోకి చేర్చడానికి రోశయ్య గారు చేసారు. We are supporting this bill. స్టేట్ డెవలప్ అవుతుంది. ఏ

* An asterisk before the name indicates confirmation by the Member.

రకంగా మద్యాన్ని పారిస్తున్నారనేటువంటిది గుర్తుచేసుకుంటే...... 1300 కోట్ల రూపాయల అదనపు భారాన్ని పెంచుకున్నారు. పాల పీకలు పెట్టి తాగించారని ఆ రోజు అన్నారు. ఇప్పుడు దేంతో తాగిస్తున్నారని అడుగుతున్నాను. రెండు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని వారు పెంచుకున్నారు. IMFL ని మార్చారు. పొరుగు రాష్ట్రాల నుండి వస్తున్న అక్రమ సారాను కంట్రోల్ చేయడాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. గవర్నమెంట్ రెవెన్యూ చాలా లాస్ అవుతుంది. కర్నాటకకు బార్డర్‌గా ఉన్నటువంటి డిస్ట్రిక్ట్స్ అన్నింటిలో కూడా సారా ప్యాకెట్స్ చాలా వస్తున్నాయి. దాని మీద కంట్రోల్ చేస్తే రెవెన్యూ పెరుగుతుంది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన వారమవుతాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, చర్చ వద్దు అన్నందుకైనా మేము మాట్లాడకపోతే అన్యాయంగా ఉంటుంది. తెలుగుదేశం వైపు నుండి సోదరుడు కేశవ్ పెట్టినటువంటి ఆర్గ్యుమెంట్ విషయంలో మంత్రి గారు ఆలోచించాలి. అంతకు ముందు, సంపూర్ణ మద్య నిషేధమని, మరొక నిషేధం అని అనుకుంటూ వచ్చింది. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పదమూడున్నర కోట్ల రూపాయల వేరియేషన్ అంటే ఏడున్నర కోట్లకు మనం నష్టపోతున్నాము కాబట్టి ఇది చేసారు. రాష్ట్ర ఖజానాకి సంబంధించి తెప్పించడాన్ని నేను కాదనడం లేదు. ఎక్సైజ్ మంత్రి గారు ఖజానాలోకి రాబడుతున్నారు. ఖజానా ఎవరైతే ఇస్తున్నారో, ఆ ఖజానా ఇచ్చే వాళ్లకు సౌకర్యాల విషయం మరచిపోతున్నారు. అన్నం పెట్టిన చెయ్యికి సున్నం పెట్టవద్దు. ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ అనే ఒక మాటతో మనకు ఏడు వందల కోట్లు వస్తుంది. అది రానివ్వండి. ఈ ఎక్సైజ్‌కి సంబంధించి సారా ఏరులై పారుతుంది. మా సోదరుడు కర్నాటక నుండి వస్తుంది, దాని సంగతి ఏమిటి అని అడుగుతున్నాడు. గ్రామాలలో ఏరులై పారే సారాని అరికట్టాలి. మా గీత వృత్తి మొత్తం సర్వనాశనం అయిపోయింది. వారు కూడా దిక్కుతోచక కూలీలుగా బయటకి వెళ్తున్నారు. దానిని కూడా ఆలోచించాలి. ఇంత ప్రధానమైన బిల్లు విషయం మా మంత్రి గారి నోటీసుకు ఇప్పటి దాకా రాకపోవడానికి కారణం ఏమిటి? కొద్ది రోజుల సెషన్‌లో 21 బిల్లులు పాస్ చేయించారు. వనరులకు సంబంధించిన విషయంలో అధికారులు తగిన విధంగా వ్యవహరించడంలేదని దీనిని బట్టి అర్థం అవుతుంది. ఆదరాబాదరాగా ఇది తీసుకొచ్చారు. ఇదంతా ఎట్లా అయిన అయిపోతుంది, మేము ఒప్పుకోవలసిందే. కాబట్టి సంక్షేమానికి సంబంధించి కూడా ఒకసారి చూడాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మ. 12.00

శ్రీ చాడా వెంకట రెడ్డి:- అధ్యక్షా, మొన్న బిఏసి మీటింగ్ లో ప్రత్యేకంగా ఈ బిల్లుకు సంబంధించి రు.700 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి బీరు అనే దాని మీద తప్పనిసరిగా మార్చకపోతే యాక్ట్‌లో తెచ్చుకోకపోతే కట్టవలసి ఉంటుందని ఇతరత్రా పన్నుల రూపంలో పోయే అవకాశం ఉంది అని లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు చెప్పారు. దానికి సంబంధించి మాకు అభ్యంతరం లేదు. ఏది ఏమైనా ఈ బిల్లుకు సంబంధించి కొంత వివరణ మొట్టమొదట మాకు కూడా ఉంటేఇంకా బాగుండేది. ఈ బిల్లు విషయంలో ఇక్కడ కూడా ఇంకా నియంత్రణ చేయవలసిన అవసరం ఉంది. నర్సింహయ్య గారు చెప్పినట్లు విపరీతంగా గుడుంబ విచ్చలవిడిగా తయారవుతుంది. గుడుంబా తయారీకి అంతం లేకుండా పోతున్నది. ఆరోగ్యాలు పాడైపోతున్నాయి. అందుకని దానిని కూడా అరికట్టే పద్ధతిలో నియంత్రణ చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను. వారుణి వాహిని అంటే దానికి హద్దు అదుపు లేకుండా పోయి ఆరోగ్యాలు పాడవుతున్నాయి. దానిని కూడా కంట్రోల్ చెయ్యాలని కోరుతున్నాను. ఈ బిల్లుని బలపరుస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి: సార్, ఈ బిల్లు లెజిస్లేటీవ్ అఫైర్స్ మినిస్టర్ గారు, మొన్న మీ ఛాంబర్స్‌లో యునానిమస్‌గా పాస్ చెయ్యమని అడిగారు. మేమందరము ఒప్పుకున్నాము. కాని, మంత్రిగారిని కోరేది ఇల్లీగల్ సారా ఏదైతే ఉత్పత్తి అవుతుందో, దాని వల్ల నష్టం జరగకుండా కంట్రోల్ చేసే ప్రయత్నం చెయ్యాలని కోరుతూ ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు (రాజమండ్రి) : గౌరవ మంత్రి గారు ప్రవేశపెట్టిన దానిలో స్వదేశి మద్యం అనే పదానికి బదులు విదేశి అన్న పదం తప్ప ప్రజలకు ఏ విధమైన భారం లేని బిల్లు కాబట్టి ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. దానిని అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, సభ్యులందరికీ మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించినందుకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లు చాలా అవసరమైనది కాబట్టి షార్ట్ టైంలో తీసుకురావడం జరిగింది. సంక్షేమం గురించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. డిమాండ్స్‌లో ఇంకా వివరంగా మాట్లాడే అవకాశం వస్తుంది. మిగతా విషయాలు కూడా సవివరంగా వివరించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Excise, the Andhra Pradesh Regulation of Trade in Indian Liquor, Foreign Liquor) and the Andhra Pradesh Prohibition Acts (Amendment) Bill, 2006 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

## CLAUSES 2 TO 4, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE

MR.SPEAKER: There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title and they are before the House:

(Pause

Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Mr. Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise, the Andhra Pradesh Regulation of Trade in Indian Liquor, Foreign Liquor) and the Andhra Pradesh Prohibition Acts (Amendment) Bill, 2006 be passed"

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Excise, the Andhra Pradesh Regulation of Trade in Indian Liquor, Foreign Liquor) and the Andhra Pradesh Prohibition Acts (Amendment) Bill, 2006 be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

Discussion on the notice given under Rule 304 is postponed for tomorrow.

Now discussion on the Budget. I request Dr. N.Janardhan Reddy to continue his speech on the Budget. Now it is 12.05 P.m. The other day, you spoke about half an hour. You please go ahead.

## 2006-07 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ (కొనసాగింపు)

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మొన్న 28 నిమిషాలే మాట్లాడాను కాబట్టి కొంచెం టైం ఎక్కువగా ఇవ్వండి. అధ్యక్షా, మనది రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటుచేసుకున్న శ్రేయోరాజ్యం. లాభనష్టాలతో నిమిత్తం లేకుండా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పరిపాలన సాగించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం పేద ప్రజల పైన వాతలు పెట్టినదానిపైన నిన్న మాట్లాడాను. ఈరోజు మీరు విధించే కోతల గురించి వివరించదలచుకున్నాను. మొన్న మాట్లాడినప్పుడు ఎస్.సిల గురించి కొంత వివరించడం జరిగింది. ఈరోజు ఎస్.టిలకు ఏ.పి.ఎస్.టి కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది. ఆ కార్పొరేషన్‌కు నిధుల గురించి మాట్లాడుతున్నాను. 2005-06 సంవత్సరంలో ఎస్.టిలను ఏ విధంగా నిర్లక్ష్యం చేస్తున్నారో, ఏ విధంగా మోసం చేస్తున్నారో బడ్జెట్ చెబుతున్నది. 113 కోట్ల రూపాయల బడ్జెట్ అంచనా ఉంటే ఇంతవరకు కేవలం 16 కోట్లు మాత్రమే రిలీజ్ చేసారు. ఇంకా 97 కోట్ల రూపాయలు రిలీజ్ చెయ్యవలసిన అవసరం ఉంది. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. అదే విధంగా స్కీం వైజ్ పెర్ఫార్మెన్స్ యాక్షన్ ప్లాన్ తీసుకుంటే, ఇది టార్గెట్ మొత్తం 1,54,685 మంది మీద పెడితే కేవలం 75,113 మందికి మాత్రమే గ్రౌండింగ్ చేసారు. అది కూడా చూడండి. ఫైనాన్షియల్ అవుట్ లే 238 కోట్ల రూపాయలుంటే కేవలం 99 కోట్ల రూపాయలు మాత్రమే గ్రౌండింగ్ చేసారని నేను తెలియజేస్తున్నాను. ఈరోజు గిరిజన సంక్షేమానికి వస్తే, గిరిజన శాఖ మంత్రి గారు చెప్పారు. ఈ సభలో స్పష్టంగా జి.ఒ.26 ఇష్యూ చేసి ఏ విధంగా తప్పు దోవ పట్టించారో అది రేపు మాట్లాడుకుందాము. ఇంకా ఈ సమావేశాలు జరుగుతాయి కాబట్టి. మొన్ననే ఒక ప్రశ్న మీద కూడా సుదీర్ఘంగా చర్చించుకున్నాము. గిరిజన సంక్షేమం గురించి మేమందరమూ వాక్ అవుట్ చేయడం జరిగింది. అన్ని పక్షాలు కూడా ప్రొటెస్ట్ చేయడం జరిగిందని మనవి చేసుకుంటున్నాను. ITDA, MADA కాని పూర్తిగా డిఫంక్ట్ అవుతున్నాయి. ఈ రాష్ట్రంలో ఏ విధంగా వారి సంక్షేమాన్ని గురించి విస్మరించారన్నది నేను మనవి చేస్తున్నాను. గిరిజనులకు ఏ విధంగా బడ్జెట్‌లో కేటాయించిందో ఏ విధంగా వారి ఆరోగ్యం ఉందో ఈనాడు గిరిజన ప్రాంతాలలో వారి ఆరోగ్యం కూడా అట్లాగే ఉంది.

(అంతరాయం)

గిరిజనుల హెల్త్ గురించి చాలా సూటిగా మాట్లాడుతాను. వేరే విషయాలు అవసరం లేదు. గతంలో నేను హెల్త్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ట్రైబల్ హెల్త్ గురించి ఎన్నో కార్యక్రమాలు చేసాను. మల్టీ పర్పస్ హెల్త్ లింక్ వర్కర్స్ ద్వారా గిరిజన ప్రాంతాలలో సర్వీసు చేయడం జరిగింది. ఆ రోజు హెల్త్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు అదిలాబాదులో, పాడేరులో వారాల కొద్దీ గిరిజనులతో ఉన్నాను. ఆ రోజు అంబులెన్స్ ఇచ్చాము. పి.హెచ్.సిలలో భవనాలు కట్టించాము. దాదాపు మంచినీటి కొరకు 50 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా నిధులు రిలీజ్ చేయడం జరిగింది. ఈరోజు ఇక్కడ ముఖ్యమంత్రి గారు ఉన్నారు. రోగాలు వచ్చి చచ్చిపోయిన ఆరు నెలలకు రాజశేఖర రెడ్డి గారు సోనియా గాంధి గారిని తీసుకొచ్చారు. ఈరోజు పత్రికలలో కూడా ప్రముఖంగా వచ్చింది. క్షయ రోగం వచ్చి వందల మంది చనిపోతుంటే, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ముఖ్యమంత్రి గారు హామీలు గుప్పించారు. దోమ తెరలు సరఫరా చేస్తామన్నారు. దోమ తెరలు కూడా సరఫరా చెయ్యడం లేదు. ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తామన్నాను. ఇంతవరకు ఒక్క రెవ్యూ కూడా చెయ్యలేదు.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ ఎన్. దివాకార్ రావు అంతరాయం కలిగించసాగారు)

మ . 12.10

అధ్యక్షా, బిసి సంక్షేమం విషయం తీసుకుందాము. మా వైపు ముఖ్యంగా యనమల రామకృష్ణుడు, దేవేందర్ గౌడ్ వున్నారు. మా పక్షాన బిసిలు వున్నారు. వీరికి (కాంగ్రెస్ వారికి ) బిసిలపై కోపం ఎందుకు? ఈ ప్రభుత్వం బిసిల పట్ల నిర్లక్ష్యంతో, పక్షపాతంతో కఠినంగా వ్యవహరిస్తూ వుంది అధ్యక్షా.

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, నేను ఒక్కటి కూడా వేరేగా మాట్లాడడం లేదు. వారు రన్నింగ్ కామెంటరీ చేస్తే నాకు మాట్లాడడానికి వీలుపడదు.

MR. SPEAKER : I think they are inspired by you. I advise the Members, when one Member is speaking, if you have any objection, you can come on a Point of Order. I will allow you. But do not interrupt the speech.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ఈ సెషన్‌లో ఎప్పుడైనా కొద్దిగానైనా అల్లరి చేశానా సర్ నేను?

( ఇంటరప్షన్స్ )

2003-04 సంవత్సరంలో ఆనాడు రు. 348 కోట్లు కేటాయించాము. దాన్ని 2004-05 సంవత్సరంలో రు. 265 కోట్లకు తగ్గించారు సర్. 2005-06 సంవత్సరంలో కేవలం రు. 300 కోట్లు బడ్జెట్‌లో పెట్టి అందులో 10 శాతం కోత విధించారు. ఈ సంవత్సరం కూడా నామమాత్రంగా బడ్జెట్ పెట్టారు. ఎట్లా ఖర్చు చేస్తారు అనేది ముస్ముందు తెలుస్తుంది. ముఖ్యంగా బిసి స్కాలర్‌షిప్స్ విషయంలో , పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి రు. 141 కోట్లు రిక్వయిర్‌మెంట్ వుంటే రు.84 కోట్లు ఎలాట్ చేశారు.అంటే రు. 57 కోట్లు తగ్గించారు. రియంబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజ్‌కి సంబంధించి 2005-06 సంవత్సరంలో సుమారు రు. 57 కోట్లు రిక్వయిర్‌మెంట్ వుంటే రు. 6 కోట్లు మాత్రమే కేటాయించారు. బిసి హాస్టల్ ఛార్జెస్ విషయంలో 2005-06 సంవత్సరంలో రు. 52 కోట్ల 72 లక్షలు కేటాయించి అందులో రు. 46 కోట్ల 56 లక్షలు మాత్రమే యిచ్చారు. ఇంకా రు. 113 కోట్ల అడిషనల్ అమౌంట్ అవసరం వుంది అధ్యక్షా. ఆ ఎమౌంట్ రిలీజ్ చేయాలని, నేను మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. సంక్షేమం విషయంలో భారీగా ఆదుకోవలసిన ప్రభుత్వం కోత విధించడం మంచిది కాదు. బిసి కులాలను తగ్గించే వుద్దేశంతో జీవోయంయస్ నం . 23 యిస్యూ చేశారు. ప్రభుత్వానికి బిసి కులాల మీద ఎంత కోపం వుందనేది దీన్ని బట్టి అర్థం అవుతుంది. ‘ ఆదరణ’ కు పేరు మార్చి‘ రాజీవ్ అభ్యుదయ యోజన’ అని నామకరణం చేశారు. పేర్లు మార్చడం వీరికి ఒక ఫ్యాషన్ అయింది. మేము పెట్టిన స్కీమ్స్ పేర్లన్నింటిని మార్చుతూ పోతున్నారు. కొన్నింటికి రాజీవ్ పేర్లు, కొన్నింటికి యిందిరమ్మ పేర్లు పెడుతున్నారు. రేపు సోనియా పేరు తగిలిస్తారేమో. మీరు ఏ పేరైనా తగిలించండి, నాకు అభ్యంతరం లేదు. కానీ మీరు కేటాయింపులు కూడా తగ్గిస్తున్నారు. ‘ ఆదరణ ’ విషయంలో రు. 5 కోట్లు 21 వేల మంది బెనిఫిషిరీస్‌కు అందించవలసి వుంది. మీరు ఆనాడు ఎన్నికలకు ముందు చెప్పింది ఎంత? ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తాము అని చెప్పారు ? కానీ రు. 5 కోట్లు ఖర్చు చేస్తున్నారు. వారిపై మీకు ఎంత కోపం వుందనేది దీన్ని బట్టి అర్థం అవుతోంది.

అదేవిధంగా జీవో నం . 767 ద్వారా గీత కార్మికులకు కడుపుకొట్టారు. అందువల్ల 15 మంది పేద గీత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఈ జీవోను వెంటనే ఉపసంహరించి గీత కార్మికులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

ఆర్థికమంత్రి రోశయ్య గారు ఈనాడు మంత్రిగా యిక్కడ కూర్చున్నారంటే , శాసనసభ్యునిగా ఎన్నికయ్యారంటే , చేనేత కార్మికుల ఓట్లతోనే ఎన్నికయి యిక్కడ కూర్చున్నారు. కానీ వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. రోశయ్య గారి గెలుపుకు

చేనేత కార్మికులు ప్రధాన పాత్ర వహించారు. రాష్ట్రంలో 364 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలామంది చేనేత కార్మికులు ఆకలి చావులకు గురియగుచున్నారు. వీరి ఆత్మహత్యలకు సంబంధించి రోశయ్య గారు ఒక కమిటీ వేశారు. రు. 300 కోట్లతో ప్రత్యేక ప్యాకేజ్ సిఫార్స్ చేశారు. ఆ ప్యాకేజ్ విషయం ఏమయిందో వివరించవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా గత సంవత్సరం సునామీ వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు. దాదాపు 105 మంది మత్స్యకారులు చనిపోయారు. ఆ కుటుంబాలను ఆదుకోవడం కోసం కేంద్రప్రభుత్వం రు. 317 కోట్లు యిచ్చింది. కానీ ఆ నిధులను యితరత్రా మళ్లించారు. యస్‌సి, యస్‌టి నిధులను జీవోయంయస్ నం . 26 ద్వారా ఎంఎల్ఏస్ ఫండ్‌కు మళ్లించిన విధంగా రు. 317 కోట్లు కేంద్రం మత్స్యకారుల కోసం కేటాయించింది యితర ప్రయోజనాల కోసం, ప్రాజెక్టుల కోసం మళ్లించిన విషయం మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ' ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చింది' అన్నట్లు ఈ సంవత్సరం అత్యధికంగా వర్షాలు వచ్చాయి. అందువల్ల 12 లక్షల గొర్రెలు చనిపోయాయి. ఇప్పటికీ చనిపోతున్నాయి. అందువల్ల 20 లక్షల కుటుంబాలు వీధిన పడ్డాయి. ఆ కుటుంబాలను పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వం ఏ విధంగాను ఆదుకునే ప్రయత్నం చేయలేదు. వారిని ఆదుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

అదే విధంగా మైనారిటీస్ విషయం తీసుకుందాము. మైనారిటీస్‌కు సంబంధించి 2003-04 సంవత్సరంలో రు. 63 కోట్లు ఖర్చు చేశారు. ఈనాడు 2004-05 సంవత్సరంలో రు. 38కోట్లు కేటాయించి, ఖర్చు చేశారు. 2005-06 సంవత్సరంలో రు. 48 కోట్లు రివైజ్డ్ ఎస్టిమేట్ వేసి అది ఖర్చు చేశారు. ఈ సంవత్సరం రు. 69 కోట్లు పెట్టారు కాని ఏ విధంగా ఖర్చు చేస్తారనేది చూడవలసి వుంది. ఈ ప్రభుత్వం మైనారిటీస్ సంక్షేమం పట్ల అలసత్వం వహిస్తున్న విషయం మనవి చేస్తున్నాను. ముస్లిం రిజర్వేషన్స్ విషయంలో ఆనాడు రాజ్యాంగానికి లోబడి 3 శాతం రిజర్వేషన్స్ పెట్టవలసి వుండగా 5 శాతం రిజర్వేషన్స్ పెట్టాము. సభలో దేవేందర్ గౌడ్ క్లియర్‌గా చెప్పారు . ఎవరితోను ఆలోచించకుండా ఈ జీవోలు తేవడం వల్ల నష్టం వాటిల్లుతోంది . ఈ యాక్ట్ తేవడం వల్ల నష్టం జరుగుతుందని చెబితే వినలేదు. ఈనాడు ఈ రాష్ట్ర మైనారిటీస్‌నే కాకుండా, ఇతర రాష్ట్రాలలోని మైనారిటీస్‌ను కూడా దెబ్బతీసే విధంగా వీరి చర్యలు వున్న విషయం మనవిచేస్తున్నాను. కానీ మునిసిపల్ ఎలక్షన్స్‌లో ఇందువల్ల కాంగ్రెస్ పార్టీ భారీగా లాభపడిందనే విషయం మనవి చేస్తున్నాను.

మహిళాభ్యుదయానికి సంబంధించి పావలా వడ్డీకి రుణాలు యిస్తామని అన్నారు. మే 2004 తరువాత వచ్చిన గ్రూప్స్‌కు మాత్రమే రుణాలు యిచ్చారు. గతంలో వున్న మహిళా గ్రూప్స్ ఓట్లు వేయకుండానే శాసనసభ్యులై వచ్చారా? ప్రభుత్వం ఏర్పడిందా? మహిళా రుణాల కోసం ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారు? నా కాన్‌స్టిట్యుయెన్సీలోని ఒక మండలంలో రు. 27 వేలు పావలా వడ్డీ క్రింద యిచ్చే రుణానికి గాను ఖర్చు చేశారు. ఈ విధంగా ఎవరిని మోసం చేస్తున్నారు? ఈనాడు ప్రపంచంలో, భారతదేశంలో మొట్టమొదటగా మహిళలకు సాధికారతను యిచ్చింది ఆంధ్ర రాష్ట్రంలో ఆనాడు వున్న తెలుగు దేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో మాత్రమే అని మనవి చేస్తున్నాను. మహిళలు ధైర్యంగా ఫైల్స్ చేత పట్టుకొని , బ్యాంకర్స్‌ను, అధికారులను నిలవేసి పనులు చేయించుకునే శక్తిని మేము మహిళలకు యిస్తే , ఈ రోజు ఆ గ్రూప్స్‌ను సర్వనాశనం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను.

బలహీన వర్గాల గృహాల విషయంలో గవర్నర్ గారు ఏమి చెప్పారు అధ్యక్షా? మొత్తం 10 లక్షల గృహాలు అని ఆయన చెబితే , సియం గారి రిప్లయ్‌లో అవి 11 లక్షలకు పెరిగాయి. లక్ష గృహాలను అదనంగా కట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదే. వారు 56 లక్షల ఇళ్లు కూడా ఆరు నెలల్లో కట్టగలరు. అంత శక్తి వారికి వుంది. చేనత నడ్డి విరిగింది. మగ్గం విరిగింది. కమ్మరి కొలిమి

పోయింది. కుమ్మరి వామి పోయింది. గత 22 నెలలుగా వారు గ్రామాలను విస్మరించారు. లోకల్ బాడీస్ ఎలక్షన్స్ రాబోతున్నాయి. ఇప్పుడు వారికి అందరూ జ్ఞాపకం వస్తున్నారు. ' మీకు లోన్ కావాలా? ఇల్లు కావాలా? బియ్యం కావాలా? రేషన్ కార్డు కావాలా' అని అడుగుతున్నారు. ' రోడ్డు కావాలా? మోరీ కావాలా?' అని అడుగుతున్నారు. అవన్నీ ఈరోజు జ్ఞాపకం వస్తున్నాయా? అధ్యక్షా, స్థానిక సంస్థలను గురించి మాట్లాడదలచుకున్నాను.
మ.12.20

అధ్యక్షా, ఈ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. అన్ని సంక్షేమ కార్యక్రమాలకు కోత విధిస్తోంది. పేద వాళ్లకు, చేతి వృత్తుల వారికి, కుల వృత్తుల వారికి గాని, బి.సి.లకు గాని నరకం చూపిస్తోంది అని నేను మనవి చేస్తున్నాను. సంక్షేమ రంగమే పూర్తిగా సంక్షోభంలో పడిపోయింది. సంక్షేమ రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని చెప్పి నేను ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. వీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. ఈరోజున కొన్ని వందల, లక్షల ఇళ్లు కట్టిస్తున్నామని ఇక్కడ ఫిగర్స్ ఇస్తున్నారు. కాని వాస్తవానికి తగ్గించే కడుతున్నారు. వాటి గురించి డిమాండ్స్ సమయంలో మాట్లాడుకుందామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, సంక్షేమ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. నేను మొన్ననే చెప్పాను ఒక్కొక్కరి దగ్గర 5 వేల రూ.లను జలగల్లాగా పీడించి వసూలు చేస్తున్నారు.

ఇక ఇరిగేషన్ రంగానికి వస్తే, 8 కోట్ల ప్రజల నుండి వసూలు చేసిన డబ్బుతో బడ్జెట్ స్టేట్ ట్యాక్స్ 19 వేల కోట్ల రూ.లకు పెంచి, ఇరిగేషన్ రంగానికి పది వేల కోట్ల రూ.లు పెట్టారు. ఒక వైపున సంక్షేమానికి కోతలు విధించారు. ఇక్కడేమో పది వేల కోట్ల రూ.లు పెట్టారు. మంచిదే. ఇరిగేషన్‌కు పెద్ద పీట వేశారు. అది ప్రభుత్వ విధానం. మేము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు, ఆహ్వానిస్తున్నాము. 8 కోట్ల మంది ప్రజల నుండి వసూలు చేసి ప్రాజెక్టులకు ఖర్చు పెడుతున్న సొమ్ము దోపిడీకి గురి కాకూడదన్నదే నా ఆవేదన. కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుగా పేదల్ని దోచుకుని సంపన్నులకు పెడుతున్నారు. అయ్యా, మీ కంట్రాక్టు విధానం చూస్తుంటే, డబ్బును దోచుకునే విధానం చూస్తుంటే..... క్యాటగిరి 1 కంట్రాక్టరుకు చెందిన సంస్థ ఒకటి మొన్న హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌లో గజం స్థలాన్ని రూ.1.42 లక్షలు పెట్టి కొన్నది. ఆ సొమ్ము ఎక్కడిది? ఆ సంస్థ దగ్గర అంత డబ్బు ఏ విధంగా సమకూరిందో ఒకసారి అర్థం చేసుకోండి. పేదల డబ్బు ఈ రోజు ఏ విధంగా కంట్రాక్టర్ల వద్దకు చేరి, భూముల ధరలు ఎట్లా ఆకాశాన్ని అంటుతున్నాయో ఒకసారి గుర్తు చేసుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను. 26 వేల గజాల స్థలాన్ని రూ.330 కోట్లకు కొనుగోలు చేయడమయింది. అందులో 30 కోట్ల రూ.లు కేవలం రిజిస్ట్రేషన్ ఛార్జీల కిందే కడుతున్నారు. దీనిని బట్టి వారి దగ్గర అంత డబ్బు ఎట్లా చేరుతున్నదో ఒకసారి ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నది. కాబట్టి ప్రజల పక్షాన, as a Legislator నేను కొన్ని విషయాల్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజున మీరు ప్రీ క్వాలిఫికేషన్ అన్నారు. ఇది తప్పుల తడక. మొత్తం ఒక ఫార్స్. కంట్రాక్టర్లు ఇచ్చిన experience certificates ను ఎవరైనా ఎప్పుడైనా వెరిఫై చేశారా? మీరు వచ్చి దాదాపు 20 నెలలు అవుతున్నది. అవకతవకలు జరిగినట్లుగా బయటకు వచ్చిన తరువాత ఆ సర్టిఫికేట్లను వెరిఫై చేసి అవి సక్రమంగా ఉన్నాయా లేదా అని ఈ ప్రభుత్వం ఎప్పుడైనా చూసిందా అని మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. స్కాన్‌స్కో సంస్థ తప్పుడు సర్టిఫికేటు ఇచ్చిందని మేము నిరూపించినా ఇంత వరకు ప్రభుత్వం ఆ సంస్థ మీద ఎటువంటి చర్య తీసుకోలేదు. మీరు సీతాపతిరావును అక్కడ పెట్టారు. చర్చల్లో కేవలం ఎదురు దాడి తప్ప ఇంకొకటి జరగలేదు.......

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి) : సీతాపతిరావును మీరు పెట్టారు?

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం మొదట నవగ్రహాలను ఎంపిక చేశారు. ఆ తరువాత దశగ్రహాలయ్యాయి. వీరి యొక్క Bank Guarantees, . E.M.D., F.S.D., Mobilisation of Advance తీసుకోవడంలో గాని వెరిఫై చేసిందా ఈ ప్రభుత్వం అని అడుగుతున్నాను. రేపొద్దున అవన్నీ తప్పు అని తేలితే ఏమి చేస్తుంది ఈ ప్రభుత్వం అని అడుగుతున్నాను. ఈ రోజున నేషనల్ హైవే 7 మీద పనులు ఆగిపోయాయి, దొంగ బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని. ఇప్పుడు మేము ఆ రోడ్డు గుండా వెళ్లలేని పరిస్థితి ఉంది. అదే విధంగా తప్పుడు సర్టిఫికేట్లు ఇచ్చిన సంస్థలకు ప్రాజెక్టు పనులు అప్పజెప్పితే, ప్రాజెక్టుల గతి ఏమిటి అనేదే నా ఆందోళన. అదే విధంగా మొబిలైజేషన్ ఆఫ్ అడ్వాన్స్ తీసుకున్న క్యాటగిరి 1 కంట్రాక్టర్లు స్వంతంగా పనులు చేస్తున్నారా? 100 పర్సెంట్ తీసుకున్న సంస్థలు, కేవలం 30,40 శాతానికే ఈరోజున వారు వేరే కంట్రాక్టర్లకు ఇచ్చి చేయిస్తున్నారు. నేను ఈ రోజున ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను--ప్రభుత్వానికి ఎక్కడైనా నష్టం జరుగుతంటే, ఎక్కడైనా ప్రజాధనం దోపిడీకి గురవుతుంటే, దానిని నిరోధించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. కంట్రాక్టర్లు ఒక్క మెషినరీని కూడా కొనలేదు. కేవలం ప్రయివేట్ వ్యక్తులతో చేయిస్తున్నారు. నేను ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను--మీరు ఇచ్చిన మొబిలైజేషన్ ఆఫ్ అడ్వాన్స్ ఉపయోగించుకుని ఎంతవరకు యుటిలైజ్ చేశారు, ఎంత మేరకు పనులు జరిగాయి అనే విషయాన్ని మీరు ఎప్పుడైనా విచారించారా? విచారించినట్లయితే, ఎక్కడైనా సక్రమంగా వినియోగించబడిందా? ఆ రిపోర్టు ఏమైనా ఉంటే సభ ముందు ఉంచుతారా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. మొబిలైజేషన్ ఆఫ్ అడ్వాన్స్ కింద రూ.30 వేల కోట్లకు గాను రూ.1452 కోట్లు ఇచ్చారు. ఇప్పుడేమో దాదాపు 93 వేల కోట్ల రూ.లు అంటున్నారు. నిన్న ముఖ్యమంత్రేమో నెల్లూరులో లక్ష కోట్ల రూ.లు అన్నారు. మరి ఏయే ప్రాజెక్టులకు ఎంతెంత పే చేశారు? వాటిని ఎంత మేరకు సద్వినియోగం చేసుకుంటున్నారో ఒకసారి తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

ఇంకొక విషయం అధ్యక్షా. Internal Bench Mark అన్నారు. అది వై.ఎస్.ఆర్. మార్క్. ఈ ప్రభుత్వాన్ని సూటిగా అడుగున్నాను. Internal Bench Mark అనేది ఎస్టిమేట్ కాదు. అలా అని ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రులు అందరూ చెపుతున్నారు. డి.పి.ఆర్.లు ఎక్కడా లేవు. ఈరోజున ఒక్క డిజైన్ లేదు. Internal Bench Mark అనేది ఒక ఇంజనీరు యొక్క ఊహ మాత్రమే. ఒక ఇంజనీరు 120 కోట్ల రూ.లు అనొచ్చు, ఇంకొక ఇంజనీరు రూ.300 కోట్లు అనొచ్చు. దానికి ఎటువంటి నిబద్ధత లేదు. Authenticity , sanctity లేదు. అన్నింటి కంటే ముఖ్యమైనది, Internal Bench Mark పెట్టినపుడు, దానికి గవర్నమెంట్ ఆమోదం ఇవ్వాలి, అనుమతులు ఇవ్వాలి కదా ! లేదా సి.ఇ. అయినా అనుమతి ఇవ్వాలి కదా ! అటువంటి అనుమతులు లేకపోతే దానికి చట్టబద్ధత ఎక్కడ ఉంది? ఒక్క దానికి కూడా టెక్నికల్ శాంక్షన్ లేదు. టెక్నికల్ శాంక్షన్ లేకుండా ఎట్లా పేమెంట్ చేస్తున్నారు. రోశయ్యగారు చెప్పాలి. పి.డబ్ల్యూ.డి. కోడ్ ప్రకారం టెక్నికల్ శాంక్షన్ లేకుండా ఒక్క రూపాయి అయినా చెల్లించే అధికారం ఏ ఇంజనీరుకైనా ఉందా అని అడుగుతున్నాను. టెక్నికల్ శాంక్షన్ లేకుండా ఈనాడు కోట్లాది రూపాయల చెల్లింపులు జరుగుతుంటే, దానికి పి.ఎ.ఓ. అబ్జెక్టు చేసి పేమెంట్ చేయమని అంటే 20 నెలల తరువాత ప్రభుత్వం ఇప్పుడు టి.ఎస్. ప్రకాష్‌రావు నాయకత్వంలో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ ఇప్పుడు ప్రాజెక్టులకు టెక్నికల్ శాంక్షన్ ఉందా లేదా అని వెరిఫై చేస్తోంది. ప్రపంచంలో ఎక్కడా లేదు ఇటువంటి విధానం. నా దగ్గర 44 ప్యాకేజీలకు సంబంధించిన సమాచారం ఉంది. ఐబిఎమ్ లోపల టెండర్లు తయారు చేశారు. దాంట్లో A,B,C,D,E, F అని ఉన్నాయి. D ఏమో బేసిక్ ప్యారామీటర్స్, E ఏమో ప్రాజెక్టు ప్రొఫైల్, F ఏమో ప్రైజ్ బిడ్ అని పెట్టారు. దీంట్లో As per APSS, BIS Codes, IRC, CWC Manuals, గవర్నమెంట్ సర్క్యులర్స్‌తో EPC, Turn-Key పద్ధతిలో కంట్రాక్టు చేయాలని షెడ్యూల్ ఏ లో చెప్పారు. దీంట్లోని ఒక నిబంధనను చదివి వినిపిస్తాను. దయచేసి సభ్యులందరూ వినవలసిందిగా మనవి చేస్తున్నాను. In case of violation in the total price quoted in the letter of tender, a total price bid to arrive at from the break up of contract price, the price quoted from the letter of tender shall govern.

రెండవది చాలా ముఖ్యమైనది అధ్యక్షా. The price indicated in this Schedule break up will be considered for bid evaluation purpose. The total bid value should be reflected in this schedule and shall over compete the scope of contract.

మ.12.30

ముఖ్యమంత్రి గారికి సవినయంగా చేతులు జోడించి మనవి చేసుకుంటున్నాను. మీరు పిలిచిన ఈ టెండర్సును అన్నింటినీ చూడండి. అన్నీ ఖాళీవి. ఒక బ్రేకప్ షెడ్యూల్ ఫిలప్ చేయకపోతే ఎవల్యూషన్ నిబద్ధత ఏమిటి? దానికి శాంక్టిటీ ఎక్కడుంది? పూర్తిగా ఖాళీ పెట్టారు. ఏ ఒక్క ప్రాజెక్టులోనో కాదు మొత్తం అన్ని ప్రాజెక్టులూ చూడండి. కొంత సమయం ఇవ్వండి. బ్రాంచి కెనాల్సు ఎంత? డిస్ట్రిబ్యూటరీ ఫీల్డు ఛానల్సు కింద ఎంత? సిడి వర్క్స్ ఏమి? ఫార్మేషన్ ఆఫ్ రిజర్వాయర్స్ దేనికి ఎంత అనేది తీసుకున్నాక ఎవాల్యుయేట్ చేసి, ఇంటర్నల్ బెంచ్‌మార్క్ పెట్టినపుడు వాళ్లు డాక్యుమెంట్ తయారు చేసిన వాళ్లు రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకుని చేసింది. ఒక్క ఐపిఎంతోనే పోతాను అంటే కాదు. అందుకని బ్రేకప్ షెడ్యూలు పెట్టారు. సూటిగా అడుగుతున్నాను అధ్యక్షా. ఒక ఎగ్జాంపుల్ ఇస్తున్నాను. మీకు పంపిస్తున్నాను.

3వ లిఫ్ట్‌లో సర్జిపూల్ ఉంది. మా వద్ద గుడిమెల్లికట్ట వద్ద 94 మీటర్ల పొడవు, 40 మీటర్ల వెడల్పు, 117 మీటర్ల లోతు. 5 లక్షల క్యూబిక్ మీటర్సు కు ఆయన ఇచ్చింది ఎంత? 10 లక్షల క్యూబిక్ మీటర్సు. క్యూబిక్ మీటరుకు ఎంత ? 35 కోట్లు అయితే మీరు 73 కోట్లు ఎట్లా పే చేస్తారు? మీరు అన్నారు ఒక్క సాక్ష్యాధారం కూడా చూపలేదని. మా వద్ద సాక్ష్యాలు కోకొల్లలుగా ఉన్నాయి.

ముఖ్యమంత్రి గారూ, నవ్వకండి సార్, దయచేసి వినండి. మీకు దణ్ణం పెడతాను. సార్, నేను ముఖ్యమంత్రి గారితో సవినయంగా మనవి చేసుకుంటున్నాను. ఈ ప్రాజెక్టులు అంతా కూడా మన రాష్ట్ర ప్రజల కోసం. అన్ని టెండరు డాక్యుమెంట్సు తెప్పించండి. ఏ విధంగా ఎవల్యూషన్ చేసుకుంటారో చూడండి. ఈ రోజు ఎడ్వయిజర్‌గా ఎవరిని పెట్టుకుంటారు?

( డా. జి. చిన్నారెడ్డి నుంచి అంతరాయం)

చిన్నారెడ్డి గారూ మీరుండండి. మీరైతే కాంట్రాక్టర్సుతో బాగుంటుంది. నాకు అభ్యంతరం లేదు. ఈ ఎవల్యూషన్సు అన్నీ బోగస్ అండీ, ముఖ్యమంత్రి గారూ. ఇంత పని చేయాలి అని పార్ట్ ఎఫ్‌లో ఉన్నపుడు బ్రేకప్ షెడ్యూల్ లేనపుడు మీరు ఎట్లా పనిచేయాలో చెప్పకపోతే ఎట్లా వాల్యూ చేస్తారు? ఇంత క్వాంటం అని మీరు ఎట్లా వచ్చారు? ఇది పూర్తిగా దోపిడీ జరుగుతోంది ముఖ్యమంత్రి గారూ. దీనిని మీరు నిశితంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఇంకా, హై పవర్ కమిటీ ఉంది. ఇన్ని పొరబాట్లు ఉంటే, హై పవర్ కమిటీ వాటిని అన్నింటినీ క్లియర్ చేసింది. ఏ లెవెల్లో అవినీతి జరుగుతోంది? ఏ లెవెల్లో అక్రమాలకు సపోర్టు జరుగుతోంది? ఏ లెవెల్లో అక్రమాలకు ఆమోద ముద్ర వేస్తున్నారో తెలుసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఈ రోజు కల్వకుర్తి. ఉదాహరణకు పులిచింతల, ఎల్లంపల్లిలో there are several deviations. Several designs are changed. కోట్లాది రూపాయల ప్రాజెక్టుల ధనం దుర్వినియోగం అవుతోంది. ఈ విషయాలను అన్నింటినీ తెప్పించుకోమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కల్వకుర్తి విషయానికి వస్తే మోటర్లు 5 క్యూసెక్కుల నీటిని తోడుతాయి. కాల్వలు 3200 తోడుతాయి. టన్నెల్సు 7 మీటర్లు 4 వేలు అంటున్నారు. ఎక్కడ? సాక్ష్యాధారాలు ముఖ్యమంత్రి గారికి పంపిస్తున్నాను. డాక్యుమెంట్సు పంపిస్తున్నాను.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

కృష్ణారావు గారూ, మీరే కదా ఇప్పుడు దానికి రింగ్ మాస్టర్. ప్రుడెన్షియల్ బ్యాంకు నుంచి తెచ్చి, మొత్తం కట్టేసుకోండి.

ఈ వేళ డెలివరీ టైమ్సు తగ్గిస్తున్నారు. సర్జిపూల్ తగ్గిస్తున్నారు. మొత్తం అంతా ఒక పిటిషనుగా తయారు చేశాను. జరుగుతున్న అక్రమాలు, జరుగుతున్న అవినీతి, లోపాలు అన్నింటినీ ఒక పిటిషను రూపంలో తయారు చేశాను. ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా సమర్పిస్తున్నాను. దయచేసి, ముఖ్యమంత్రి గారు వీటిని అన్నింటినీ ఎవాల్యుయేషను చేయించి, పరిశీలించి, మీ ద్వారా మాకు సమాధానం ఇవ్వాలని మనవి చేసుకుంటున్నాను.

(గౌ. సభాపతికి కొన్ని పుస్తకాలు పంపించారు.)

ముఖ్యమంత్రి గారూ, కొంచెం వినండి సార్. కల్వకుర్తి లిఫ్ట్ 1 లో కాంట్రాక్టర్సుకి మొట్టమొదట ఎస్టిమేట్ రూ.316 కోట్లు. దానిని రూ.476 కోట్లకు మార్చారు. మళ్లీ టాక్సేషను అని రూ.579 కోట్లకు తీసుకుపోయి, రూ.495 కోట్లకు అగ్రిమెంటు చేసుకున్నారు. దీనిని మీకు పంపిస్తున్నాను. అదే విధంగా ఈ బ్రేకప్ షెడ్యూల్ ప్రైస్ లిస్ట్‌ల కోసం రూ.80 లక్షలు ఒక సంస్థకి ఇచ్చి, డీటెయిల్డు ఇన్వెస్టిగేషన్ చేయించి, దీనిని పూర్తిగా ఎట్లా డిజైన్ చేయాలో నిర్ణయించడం జరిగింది. నిర్ణయించిన తర్వాత ఇవి ఈ విధంగా ఉండాలని, ప్రైస్ షెడ్యూల్ లో 8 ఐటెమ్సు పెట్టారు. పెడితే, లిఫ్ట్ 3 చూడండి. అక్షరాలలో ఒకటి, అంకెలలో ఒకటి. రూ.130.75 అని అంకెలలో ఉంటే రూ.108 కోట్ల 14 లక్షలు అని అక్షరాలలో ఉంది. అది టన్నెల్ కోసం. సర్జిపూల్ కోసం రూ.73 కోట్లు అంకెలలో ఉంటే, అక్షరాలలో రూ.56 కోట్లు అని ఉంది. ఒక ప్రాజెక్టులో రూ.44 కోట్లు అక్షరాలలోను, అంకెలలోను తేడా ఉన్నాయి. పాపం మా స్పోర్ట్సు మినిస్టరు గారు అసంతృప్తిగా ఉన్నారు. రోశయ్య గారు కాంట్రాక్టర్సును పిలిచి మాట్లాడి, ఎం. సత్యనారాయణరావు గారికి ఇస్తే ఆయన అయినా సంతోష పడతాడు.

ఇక లిఫ్ట్ 1లో ఈ సర్జిపూల్ చూడండి. లిఫ్ట్ 1లో 5 లక్షల 70 వేలు ఉంటే, లిఫ్ట్ 2లో 1 లక్షా 78 వేలు ఉంది. లిఫ్ట్ 3లో 10 లక్షల క్యూబిక్ మీటర్సు ఉంది, ఎర్త్ వర్కు. దానిలో రాక్ చూపించారు. ఇంత వేరియేషను ఉంటే ఇంజనీర్లు ఎందుకు దీనిని చూసుకోలేకపోతున్నారో ఒకసారి అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఏం జరుగుతోంది ఈ ప్రాజెక్టులలో. లిఫ్ట్ 2కి వస్తే ' ఎనగ్జర్ కె ' అని ఉంది. ఒక సెంటెన్స్ చదివి వినిపిస్తాను. నోట్ పెట్టారు. The bids of the companies which do not give the information called for in these proformae along with part bid will be considered as unfortunate offer and non-responsive and will be rejected. ఖాళీది పెట్టారు. తర్వాత ఎగ్రిమెంటు మార్చారు.

మ . 12 . 40

(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్షస్థానంలో ఉన్నారు )

ఎగ్రిమెంట్‌ను మార్చే అధికారం ఇంజనీర్‌కు ఉందా ? ఇది చైనా వంటి దేశంలో అయతే నడిరోడ్డు మీద నిలబెట్టి షూట్‌చేసే వారు . ఈ డాక్యుమెంట్స్ మొత్తం వాస్తవాలు మీ దగ్గరకు పంపుతున్నాను .

( కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యుడు శ్రీ ఎన్ దివాకర రావు లేచి అభ్యంతరం తెలుపసాగారు )

ఇవి మేము చేసిన తప్పులా ? ఆయనను మాట్లాడమనండి సార్ నేను కూర్చుంటాను .

ఛైర్మన్ : మీరు మాట్లాడండి జనార్థన రెడ్డిగారూ,

డా ఎన్ . జనార్ధన రెడ్డి ః సార్, ఇంత పెద్దఎత్తున అవినీతి జరుగుతుంటే, ఇన్ని సాక్ష్యాలు ఉంటే , ఇవన్నీ రుజువులే . ముఖ్యమంత్రిగారు అంటారు ఒక్క రుజువయినా చూపండి అంటారు . ముఖ్యమంత్రిగారూ, నవ్వవద్దు, మేము బాధతో చెబుతున్నాము . మీరు నవ్వితే రాష్ట్రంలో ప్రజలు హర్షిస్తారు అనుకుంటే అది పొరబాటు . ఏమన్నా ధైర్యం ఉంటే ముందుకు వచ్చి విచారణ జరిపిస్తాననీ, తప్పు ఉంటే చర్య తీసుకుంటాను అంటే బాగుంటుంది . ఇన్ని కోట్లు నష్టం జరుగుతున్నది, దీనిని బిసి సంక్షేమానికి, లేకపోతే స్పోర్ట్స్‌కు ఖర్చు పెడతానని మాటఇవ్వండి ముఖ్యమంత్రిగారూ , ఈ రెండవ లిఫ్ట్‌లో ఇదన్నా చూడండి చివరగా . ఏ ఒక్క కాలం కూడా ఈ స్టేట్‌మెంట్‌లో నింపలేదు . ఆయన ఏమని రాశారు అంటే, The price schedule will be submitted after award of the work. అంటే ప్రైస్ షెడ్యూలు చూచి వర్క్ ఆవార్డు చేయాలి కానీ ఆ విధంగా చేయకుండా ఆ మొనగానికి వర్క్ ఎలాట్ చేశారు అంటే ఇందులో పొందుపరిచారు . రెండవ లిఫ్ట్‌కు సంబంధించి సభ్యులు అవినీతి జరుగుతుందని మంత్రిగారి దృష్టికి తెస్తే మరుసటి రోజే ఎక్కడ అవినీతి బయటపడుతుందో అని పిసిసి అధ్యక్షుడుని తీసుకుని వచ్చి మంత్రిగారు ఫౌండేషన్ వేయించారు . ఇంత తప్పుడు ఎగ్రిమెంట్ చేసుకున్నా దానికి ఆమోదం తెలిపారు . ఎగ్రిమెంట్ తరువాత ప్రైస్ షెడ్యూలు అని సంతకాలు పెట్టారు . ఇంత పచ్చిగా, ట్రాన్స్‌పరెంట్‌గా అవినీతి జరుగుతుంటే ఎట్లా అధ్యక్షా ? ఎవరు అరికట్టాలి ? అరికట్టాల్సిన ముఖ్యమంత్రిగారే నవ్వుతుంటే ఎట్లా ? ఈరోజు ముఖ్యమంత్రిగారికి మరొక విషయం విన్నవిస్తున్నాను . మొదటి క్యాటగరీకి రెండవ క్యాటగరీకి 25 నుండి 30 శాతం తేడా ఉంది . క్యాటగరీ తక్కువకు వస్తే ఒక కెనాల్ 40 కిలోమీటర్లు త్రవ్వితే మొదటి క్యాటగరీ కంటె తగ్గింది . తగ్గుతున్నపుడు మొదటి దాని నుండి రెండవది మార్చాల్సిన అవసరం ఉందా లేదా ? ప్రజాధనం తగ్గించడానికి ఈ మొదటి క్యాటగరీలో ఫ్లడ్ ఫ్లో కెనాల్ రెండవ క్యాటగరీలో పిలిస్తే దాదాపు రు . 324 కోట్లు వచ్చేదానిని రు . 600 కోట్లకు ఈ రోజు అధికంగా మొదటి క్యాటగరీలోకి మార్చి ఈ ప్రభుత్వం దోచి పెడుతున్నది . దీనిపై ఈ రోజు ఒక విజ్ఞాపన చేస్తున్నాను . ఈ మొత్తం ప్రాజెక్టు అన్ని ప్యాకేజ్‌లు 1, 2 టెండరు డాక్యుమెంట్లు, టెక్నికల్ బిడ్స్, ప్రైస్ బిడ్స్, వాల్యుయేషన్ రిపోర్టు, ఎగ్రిమెంట్‌ను హై లెవెల్ కమిటీ ఎట్లా చేసింది . బ్యాంకు గ్యారంటీ, ఇఎండిసి మొబిలైజేషన్ ఇవన్నీ సభముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నాను . ఇన్ని వేల కోట్లు 30 పర్సంట్, 25 పర్సంట్ డిఫరెన్స్ మొదటి ఫేజుకు, రెండవ ఫేజుకు ఉందంటే ఇన్ని వేల కోట్లు నష్టపోతుంటే సభ ముందు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను . ఇండిపెండెంట్‌గా ఐ ఐ టి స్టాండర్డ్ వారు ఇనస్పెక్షన్‌కు ఎవరైనా వచ్చారా ? కేవలం కంట్రాక్టర్ల ఏజెంట్లు థర్డ్‌పార్టీ ఇనస్పెక్షన్‌కు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని ఏమిచేస్తున్నారు ? ఎక్కడకు తీసుకుని పోతున్నారు ? దీనికి ఎవరైనా వాల్యుయేషన్ చేస్తున్నారా ?

( కాంగ్రెస్‌పార్టీ నుండి అభ్యంతరం రావడంతో డా ఎన్ జనార్ధన రెడ్డి తమస్థానంలో కూర్చున్నారు )

ఛైర్మన్ ః త్వరగా పూర్తిచేయండి .

డా ఎన్ . జనార్ధన రెడ్డి ః నాకు రెండు గంటలు కావాలి . 45 నిముషాలు చాలదు . చాలా విషయాలు ఉన్నాయి . ఒకటే డిమాండ్ చేస్తున్నాను . లాయిడ్స్ ఇండియా, టాటా ప్రాజెక్టు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ వీరిలో ఎవరన్నా ఉన్నారా ? ఒక్క రెప్యూటెడ్ సంస్థ కూడా లేకుండా చేస్తున్నారు . భూసేకరణ విషయంలో కూడా చాలా తక్కువ చేస్తున్నారు . మా దగ్గర రు . 30, 40 వేలకు ఎకరా అయితే 2002 లో మేము రు . 40 వేలు ఇస్తే ఇప్పుడు రు.. 50 వేలు ఇచ్చామని అంటునానరు . అప్పుడు , ఇప్పుడు భూమి ధరలలో చాలా మార్పు వచ్చింది . 10 ఎకరాలు పోతుంటే, 2, 3 ఎకరాలు కూడా రైతు కొనుక్కోలేక దుర్భర దారిద్ర్యంలో బ్రతకాలా ? మీరు ఏమిచేస్తారో చేయండి, భూసేకరణ విలువ పెంచాలని కోరుతున్నాను . పునరావాసం విషయంలో కూడా సూటిగా అడుగుతున్నాను . పోలవరం ఇంకా ఏమన్నా గానీ సరైన విధంగా ఉండాలి, వారు సంతోషపడే విధంగా ఉండాలని జివో 68 ఇచ్చారు . పునరావాసంలో అందరూ సంతోషంగా ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు . దానిని అమలుచేయాలని డిమాండ్

చేస్తున్నాను. ఒక శాసనసభ్యురాలి భర్త అయితే మా దగ్గర పేపర్లో చూశాను, ఎం. ఎల్. ఏ అయితే ఒకటిన్నర శాతం, ఎం. ఎల్. ఏ కాకపోతే 3 శాతం అడుగుతూ లేకపోతే మిషన్లు దించవద్దు అంటున్నారు. ఈ ప్రాజెక్టులకు టిడిపి అడ్డం పడుతున్నదా ? అధికారపార్టీ శాసనసభ్యులే అడ్డం పడే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారూ, ఈ రోజు రాఘవులు గారిమీద పరువు నష్టం దావా ప్రభుత్వం వేసింది. ఎవరో మూర్ఖుడు ప్రభుత్వానికి సలహా ఇచ్చాడు. ఆయనమీద పరువు నష్టం దావా వేశారు. కానీ ఎవరో మళ్లీ సలహా ఇచ్చారు. వారిని నేను అభినందిస్తున్నాను. పరువునష్టం దావా వేస్తే అక్కడి డిపార్ట్‌మెంట్ పరువు పోతుంది అనుకున్నారు గానీ కోర్టులో చర్చ జరిగితే ముఖమంత్రిగారి పరువు, ప్రతిష్ట మీ పవర్ కూడా పూడే పరిస్థితి వస్తుంది.

(అంతరాయం )

ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న మొన్ననే కాలచక్ర ఉత్సవాలు జరిగాయి. ఎంతోమంది బౌద్ధ భిక్షువులు, సైయింట్స్ వచ్చారు. ఆ ప్రభావం ఇంకా ఆ స్థలం, అమరావతిలో ఉంటుంది. ఈ ప్రాజెక్టులలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి కుదించాలంటే ఒకసారి ముఖ్యమంత్రిగారూ, అక్కడకు వెళ్లండి. రెండురోజులు ధ్యానం చేసుకోండి. రాష్ట్రానికి మంచి చేస్తున్నామా, చెడు చేస్తున్నామా, ప్రాజెక్టుల పేరుమీద, జలయజ్ఞం, ధన కైంకర్యం జరుగుతుంటే, ఒకసారి ఆలోచించండి. ప్రశాంతంగా కూర్చుని కాలచక్ర, అమరావతి దగ్గర ధ్యానం చేసి మంచిమనసుతో తిరిగిరండి. రాష్ట్రాన్ని మంచిగా పరిపాలించండి అని మనవిచేసుకుంటున్నాను.

మ.12.50

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

సర్, ఇక వ్యవసాయం విషయానికి వస్తాను. 2005-06 సంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో రు.1684 కోట్లు కేటాయింపు చూపించారు. ఈ పుస్తం మీరు ఇచ్చిన పుస్తకమే. మరి ఈ సంవత్సరం ఇచ్చిన బడ్జెట్ ప్రసంగంలో, 2006-07 సంవత్సరంలో అదే మొత్తాన్ని తగ్గించి చూపించారు. ఏది నమ్మాలో చెప్పాలని రోశయ్య గారిని మీ ద్వారా నేను కోరుతున్నాను. టేబుల్ 9, యాన్యువల్ ప్లాన్‌లో 2005-06 సంవత్సరంలో చూపించిన దానికీ, 2006-07 సంవత్సరంలో చూపించిన దానికీ చాలా వ్యత్యాసం వుంది. ఏది నమ్మాలో చెప్పాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రి గారినీ కోరుతున్నాను.

ఆ రోజు మేము 2003-04 సంవత్సరంలో బడ్జెట్ ఎస్టిమేట్స్ క్రింద రు.1069 కోట్లు చూపిస్తే, యాక్చువల్ అమౌంట్ స్పెంట్ రు.1252 కోట్లు. అంటే కేటాయించిన దాని కంటే రు.183 కోట్లు ఎక్కువగా ఖర్చు చేసాము. 2004-05 సంవత్సరంలో రు.1542 కోట్లు కేటాయిస్తే, సుమారు రు.121 కోట్లు తక్కువగా రు.1381 కోట్లు ఖర్చు పెట్టారు. 2005-06 సంవత్సరానికి రు.1684 కోట్లు కేటాయిస్తే, రు.1230 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అంటే, రు.447 కోట్లు తగ్గింది. ఈ సంవత్సరం రు.1700 కోట్లు కేటాయించారు, కాని ఎంత ఖర్చు చేస్తారో తెలియదు.

అదే విధంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి విషయంలో చాలా గొప్పలు చెప్పుకున్నారు. మనకు ఈ సంవత్సరం వర్షాలు చాలా బాగా పడ్డాయి. కడప జిల్లాలోనూ, అనంతపురం జిల్లాలోనూ వేరుసెనగ పంట పూర్తిగా నాశనమైపోయింది. దోమ పోటుతో కోస్టల్ ఏరియాలో వరి పంట మొత్తం నాశనమైపోయింది. అందువల్ల పంట ఉత్పత్తి పెరగాల్సింది పోయి బాగా తగ్గిపోయింది. 2000-01 సంవత్సరంలో 160 కోట్ల మేరకు అత్యధికంగా దిగుబడి వచ్చింది. ఈనాడు ఎంత పంట నష్టం జరిగింది ? మరి మన రాష్ట్రంలో ఒక్క రైతుకైనా పంట నష్ట పరిహారం చెల్లించారా ? ఆ రోజున మేము ఒక్క అనంతపురం జిల్లాలో ప్రతి సంవత్సరం రు.60 నుంచి 70 కోట్లు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

గతంలో మేము అధికారంలో వున్నపుడు, ముఖ్యమంత్రి గారు ఇటు వైపు వున్నపుడు రబీ సీజన్‌లో 50 శాతం సబ్సిడీ మీద విత్తనాలను 2 పాకెట్ల చొప్పున ఇచ్చినపుడు, గంగిరెడ్డి గారు, పులివెందుల నుంచి కడప వరకూ పాద యాత్ర చేసారు. ఈ రోజు వారు ఆ విషయమే అడగడం లేదు, ఎవరూ ఏమీ అనడం లేదు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : సర్, స్పీకర్ గారు తెలుగుదేశం పార్టీకి 2 గంటలు టైమ్ ఎలాట్ చేసారు. మరి కన్‌క్లూజన్, స్టార్టింగ్ జనార్ధన రెడ్డి గారే చేస్తారా, లేక మళ్లీ ఇంకొకరు మాట్లాడతారా ? మరి సమయాన్ని బట్టి హౌజ్‌ను నడపాలి కదా.

చైర్మన్ : మీరు లాస్ట్ 10 మినిట్స్‌లో వున్నారు, త్వరగా మాట్లాడండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సర్, ఈ హౌజ్‌లో 26 మంది కాంగ్రెస్ సభ్యులు వున్నపుడు కూడా వారు గంటలకు గంటలు మాట్లాడారు. ఇదే ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో వున్నపుడు మూడున్నర గంటలకు పైనే మాట్లాడారు. మేమేమైనా తప్పుగా మాట్లాడుతున్నామా ? బడ్జెట్ ఏ విధంగా వుందనేది ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రతిపక్షానికి లేదా ?

సర్, ఉచిత విద్యుత్‌కు సంబంధించి, ఆ రోజు ధనికులు, పేదలకు తేడా లేకుండా అందరికీ ఇస్తామని చెప్పారు. మరి వాస్తవానికి ఈ రోజు కొన్ని కట్ చేసారు. అక్రమ కనెక్షన్ల మాటే తేలేదు. వాటిని కూడా కట్ చేసేందుకు ప్రయత్నించారు కాని మేము యాజిటేట్ చేసేసరికి వెనక్కి తగ్గారు. అప్లయ్ చేసుకున్న నెల రోజులలో విద్యుత్ కనెక్షన్ ఇస్తామని అన్నారు. దాని జాడే లేదు. ఫుట్ వాల్వ్‌లు అంటున్నారు, కెపాసిటర్లు అంటున్నారు, ఐ.ఎస్.ఐ. మోటార్లు అంటున్నారు. నేను సూటిగా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. మీరు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను 9 గంటల నుంచి 7 గంటలకు ఎందుకు తగ్గించారు ?

రోజుకి 2 గంటల చొప్పున సంవత్సరం పొడుగునా 3,219 మిలియన్ యూనిట్లు తగ్గించుకుంటే, వాటి విలువ సుమారు రు.869 కోట్లు అవుతుంది. మీరు 2 గంటల సేపు విద్యుత్ సరఫరాను తగ్గించి రు.869 కోట్లు ఆదా చేసుకుని, రైతులకు మేలు చేసారా, కీడు చేసారా ? రైతులు కూడా చాలా తీవ్రంగా వున్నారు. ఈ రోజు రాష్ట్రంలో పంటలు ఏ విధంగా ఎండిపోతున్నాయంటే, నేను నిన్ననే గద్వాల, ఇచ్చారం పోయి వచ్చాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : గౌరవ సభ్యులు జనార్ధన రెడ్డి గారు ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఎలక్షన్లు అయి, గవర్నమెంట్‌లోకి వచ్చిన తరువాత కాదు, ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో 7 గంటలు నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తామని చెప్పాము. అందుకే ప్రజలు మాకు ఓట్లు వేసి అధికారంలోకి తెచ్చారు. వారి పరిపాలనలో కూడా ఎప్పుడూ 4, 5 గంటల కంటే ఎక్కువ సేపు ఇవ్వలేదు. 9 గంటలు ఇచ్చామని కథలు చెబుతున్నారే కాని, ఎప్పుడూ ఇవ్వలేదు. కాని మేము కమిట్ అయిన ప్రకారంగా 7 గంటలూ విద్యుత్ సరఫరా చేస్తున్నాము, కాని వారు వాస్తవాన్ని వక్రీకరించి మాట్లాడుతున్నారు.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : సర్, నిన్న గద్వాల నియోజక వర్గంలోని గద్వాల, ఇచ్చారం ప్రాంతాలకు వెళ్లి వచ్చాను. అక్కడ రైతుల పంట చేలు ఎండిపోతే విషం త్రాగి ఆసుపత్రి పాలయ్యారు. ఒక రైతు చేను ఎండిపోయింది. సర్, ఇది అలసంద విత్తనాల కోసం పెట్టుకున్నారు.

( విత్తనాల ప్యాకెట్‌ను అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు )

రు.3 లక్షల రూపాయలు ఒక రైతు నష్టపోయారు, మా శాసన సభ్యురాలు అక్కడనే వున్నారు. దయచేసి మనమందరమూ కలసి వారి పంటలను కాపాడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రం మొత్తం అట్లానే వుంది పరిస్థితి. 1993-94లో ఇదే ప్రభుత్వం డబ్బులు తీసుకుని ఇచ్చిన కరెంట్, 5 నిమిషాలు ఇస్తే, అర్థగంట పోయింది. మళ్లీ

ఇప్పుడు అదే పరిస్థితి వచ్చింది. కాలువ వారనే వున్న చేలు ఎండిపోయాయని రైతులు నాకు చెప్పారు నిన్న. ఉచిత విద్యుత్ అని చెప్పి ఈ ప్రభుత్వం పూర్తిగా రైతులను అధోగతి పాలు చేస్తోంది. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరుచుకోవడం లేదు. ఈ సభలో 2 రోజుల పాటు చర్చించినా ఈ అధికార యంత్రాంగంలో కదలిక లేదు. ఇక రైతుల ఆత్మహత్యల విషయానికి వస్తే ....

శ్రీమతి డి.కె. అరుణ : సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మ.1.00

డా. ఎన్. జనార్ధనరెడ్డి : ఈనాడు రైతులు ఆత్మహత్యలు ఒకవైపు చేసుకుంటూ ఉంటే, సైక్రాటిస్ట్‌లు వారికి అండగా ఉంటారని టి.వి. ఛానల్స్‌లో ....

( అంతరాయం )

శ్రీమతి డి.కె. అరుణః వారు మాట్లాడుతూ ఇంతకుముందు చెప్పడం జరిగింది. రైతు ఆత్మహత్యా ప్రయత్నం చేశారని చెప్పడం జరిగింది. ఆత్మహత్యా ప్రయత్నం దేని కోసం చేసుకొన్నారనేది వారు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇక్కడికిక్కడే అందరం కలసి వెళదాము. దానికి కారణం కేవలం రైతు పంట వాడిపోవడ మా, లేక ఇతర వ్యసనాలా అని చెప్పవలసిన అవసరం ఉంది. కేవలం ప్రభుత్వం మీద రాజకీలు చేయాలనే ఉద్దేశ్యంతప్ప మరొకటి కాదు. అక్కడ వారి పార్టీ ఉనికి కోల్పోతున్న సందర్భంలో లేని పోని రాజకీయాలు చేస్తూ, అక్కడ వారు ఆత్మహత్యకి పాల్పడ్డారని చెప్పారు. వారి మాజీ శాసనసభ్యులకి ఆయన బంధువు. ఆ విధంగా మొన్న రెండు రోజుల క్రింద ప్రెస్‌లో కూడా వచ్చింది. పంట ఎండిపోయినందుకు ఆత్మహత్యా ప్రయత్నం చేశారని చెప్పారు. వాస్తవంగా అందర్ బాహర్ ఏమో నాకు తెలియదు. వ్యసనాలతో డబ్బులు కోల్పయి , ఆత్మహత్యా ప్రయత్నం చేశారని నాకు తెలిసిన విషయం. ఇక్కడి నుండి కమిటీగా వెళ్లి చూద్దాము. వారు దేని కోసం ఆత్మహత్యా ప్రయత్నం చేశారనేది అర్ధమవుతుంది.

( గౌ.వ కాంగ్రెస్ పార్టీ వైపు నుండి షేమ్, షేమ్అని అనసాగారు )

డా. ఎన్. జనార్ధనరెడ్డిః నేను, డాక్టర్ జగన్నాధ్‌గారు, రావుల చంద్రశేఖర రెడ్డిగారు అక్కడికి వెళ్లాము. వెంకన్నఅనే అతను మాజీ యం.యల్.ఏకి బంధువు. కుమ్మరి నర్సింహ బంధువా? అదే విధంగా గుడిపాడి ఆసన్న బంధువా, కాదా? వారు చెప్పింది ఏమంటే వారు ఆమె దగ్గరకి వెళితే, మీరు ఎందుకు వేసుకున్నారు, కరెంటు ఇస్తామని మేము ఏమైనా గ్యారెంటి ఇచ్చామాఅని ఆమె అన్నారట. చేను ఎండి పోయింది వాస్తవం కాదా? కావాలంటే ఇప్పుడే మొత్తం ఇక్కడ స్విచ్ ఆఫ్ చేద్దాము. అక్కడికి బయలుదేరి వెళదాము. ఒకవేళ పంట ఎండిపోయి, కొడుకు బెంగుళూరు వెళ్లిపోతే బాధతో ఆత్మహత్య చేసుకున్నారా లేకుంటే వేరే వ్యసనాలతోనాఅని అడుగుతున్నాను. ఇది నిజం కాకపోతే వారు రాజీనామా చేస్తారా? వారు చేసిన ఆరోపణ ఏమంటే, రైతు వ్యసనంతో అన్నారు. అంటే రైతులు వ్యసనాలకు పోతారా? ఆ విధంగా అవమానపరచే విధంగా...

( అంతరాయం )

ఇది సిగ్గుచేటు విషయం. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే శాసనసభ్యులు సిగ్గుతో తలవంచుకోవాలి. ఆ విషయం మాట్లాడడం లేదు. రైతులందరూ ఇలా చేయడం ఈ కాంగ్రెస్‌వారి విధానమా?

ఛైర్మన్: సబ్జక్ట్ డీవియేట్ అవుతోంది.

శ్రీమతి డి.కె. అరుణః వారేమో చెబుతున్నారు. శాసనసభ్యురాలు చెప్పారని అంటున్నారు. ఇక్కడికి వచ్చి, అసెంబ్లీకి వచ్చి, ఇప్పుడే వారితో చెప్పించమనండి. నా దగ్గరకు వచ్చి ఎవరైతే మాట్లాడిఉంటారో, వారిని ఖచ్చితంగా ఆ విధంగా నేను అవమానపరచి ఉంటే ఏ విధమైన శిక్షకైనా నేను అర్హురాలుగా సిద్ధంగా ఉంటాను. కేవలం రాజకీయాలు చేయడానికి ఇలా చేస్తున్నారు. అక్కడున్న రైతులు కార్యకర్తలతో చెబితే, ఏదో రాజకీయం చేయడానికి చేస్తున్నారు. వారి ఉనికి చాటుకోవడానికి తప్పుడు సమాచారం ఇస్తే పరిగెత్తుకు వచ్చారు. చెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి చెబుతున్నాను. అసలు ట్రాన్‌ఫార్మర్ క్రింద 33 మంది రైతులు ఉన్నారు. అందులో 28 మంది మాత్రమే అథరైజ్డ్ ఫార్మర్స్. మిగతా 5గురికి ఇల్లీగల్ కనెక్షన్స్ ఉన్నాయి. అందులో చివరగా ఉన్న రైతు ఈయన. అందులోనూ వీరి మోటర్ లో వోల్టేజ్‌తో కాలిపోయింది. రిపేరు చేయించుకోలేక వ్యసనాలకు లోబడి డబ్బులు పోగొట్టుకొని ఈనాడు సాకు దొరుకుతోందని రైతు ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నారని అంటున్నారు. వారి కార్యకర్తలు ఫోన్ చేసి....

( అంతరాయం )

నేను ఇంకా పూర్తి చేయలేదు. నాకు అవకాశం ఇప్పించండి....

డా. ఎన్. జనార్ధనరెడ్డిః రైతులు టి.వి.లలో ఇంటర్వ్యూలు ఇచ్చారు. నేను ప్రూఫ్‌గా ఉన్నాను. అక్కడికి అందరం కలిసి పోదాము. గతంలో ఇలాగే చేను ఎండిపోతే వీరు ( చంద్రబాబునాయుడుగారి సీటుని చూపుతూ ) ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హుటాహుటిన మా జిల్లాకు వారంతా వచ్చి చూసారు. రైతుల పరిస్థితి మా జిల్లాలోనే, కాదు, కరీంనగర్‌లోనూ ఇలాగే ఉంది. శాసనసభ్యులందరూ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈరోజు రాష్ట్రంలో కరెంటు విషయం గురించి అతలాకుతలం అవుతోంది.

( అంతరాయం )

వ్యవసాయ టెక్నాలజి మిషన్ విషయానికివస్తే ఆనాడు ఏమి చెప్పారంటే, గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేసి వాటిని పునరుద్ధరించడం, వ్యవసాయ ఉత్పత్తులను తక్షణం తగ్గించే విధానాలను అమలుచేయడం. రైతులకు రక్షణ ఏర్పాట్లు చేయడం, భూమి నీటి వినియోగంలో అధిక ఉత్పత్తిదాయకాలు శాశ్వత రూపాలుగా ఉండేటట్లు ప్రోత్సహించడం. గ్రామీణ జనాభాకి శాశ్వత జీవనోపాధి ఏర్పాటు చేయడం, గ్రామీణ ప్రజల ఆశలను మెరుగుపరచడం, ఈ మిషన్ మౌలిక లక్ష్యం.వ్యవసాయానికి సంబంధించిన రంగాలకు, రైతులు వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన విధానాలన్నింటిని ప్రణాళికా రచన చేయడంలో నిర్దేశం వహించడంలో అమలు పరచడంలో ఏసియం., బోర్డ్‌కి సంస్థ సహకరించాలిఅని ఉంది. ఇది వివిధ శాఖల కార్యక్రమాలు. టెక్నాలజీ మిషన్ గురించి చెప్పారు.

( అంతరాయం )

ఈ రోజు జయతీఘోష్ కమీషన్ రిపోర్ట్ పెట్టారు. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు , జరిగిందల్లా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక టెక్నాలజి మిషన్‌ను వేశారు. ఈనాడు ఊళ్లలో నకిలి విత్తనాలు, నకిలీ మందులు, పంట పండినప్పుడు ధర ఉండదు. విత్తనాలు కొనేటప్పుడు ధర అధికంగా ఉంటోంది. రైతు వాడి బ్రతుకు వాడే పూర్తిగా బతుకుతున్నాడు. ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదు.

మ.1.10

వ్యవసాయశాఖ మంత్రి గారి విషయానికి వస్తే..... మా దగ్గర ఒక కథ చెపుతారు. ప్రతి పల్లెలో రైతుల దగ్గర ఒక కుక్క ఉంటుంది, రైతు పొలానికి వెళితే ఆ కుక్క ప్రతి రోజూ రైతు వెంట పొలానికి వెళుతుంది. అలా ఆయన వెంట, ఆయన బండి క్రింద నీడన వెళుతూ, వస్తుంటుంది. ఆ బండి బరువు తానే మోస్తున్నట్లు, తానే తీసుకువెళుతున్నట్లు ఆ కుక్క అనుకొంటు

ఉంటుంది. మన రైతులు పంటలను వారు కష్టంచేసి పండించుకొంటుంటే ఈ మంత్రి గారు నేను అన్నీ చేయడం వల్లే వారు పండించుకొంటున్నారని అనుకొంటుంటారు.

(అంతరాయం)

వైద్య రంగానికి వస్తే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల పూర్తిగా నమ్మకం పోయింది. వైద్యం సరిగా అందడం లేదు. శ్యానిటేషన్ మరీ అధ్వాన్నంగా తయారైంది. ప్రజలు కార్పోరేటు ఆసుపత్రి వైపు వెళుతున్నారు. వారు రాబందుల్లా రోగులను పీక్కు తింటున్నారు. రోగికి జబ్బు నయమైతే, వారి వద్ద ఒక్క పైసా లేకుండా రోడ్డున పడుతున్నారు. గతంలో మేము స్టేట్ ఇల్‌నెస్ ఫండ్‌ని క్రియేట్ చేయడం జరిగింది. ఎవరికైనా ప్రమాదం జరిగితే వారి వద్ద డబ్బు లేకపోవచ్చు. ప్రభుత్వం వెంటనే వైద్యం చేయించి నయం చేయాలి. గుండె జబ్బుతో ఎవరైనా జాయిన్ అయితే, డబ్బు లేదని వాపస్ పంపవద్దని మేము చెప్పాము. ప్రభుత్వం ఆ రోజు ఆ స్టేట్ ఇల్‌నెస్ ఫండ్ ని ఖర్చు చేసి వారికి వైద్యం చేయమని చెపితే, ఈ రోజు ఈ ప్రభుత్వం దానికి ఒక్క రూపాయి కూడా నిధులు సమకూర్చడం లేదు. పేద వారిని ఆ రోజు అడ్మిట్ చేసుకొంటే, నేడు వీరు బయటకు పంపించి వేస్తున్నారు. రోశయ్య గారి వద్ద ఆర్థిక శాఖ మరియు వైద్య శాఖ ఉన్నాయి. కాబట్టి ఈ 'స్టేట్ ఇల్‌నెస్ ఫండ్'ని పునరుద్ధరించాలి. ఆ విధంగా పేద వారికి సకాలంలో వైద్యం అందించి మందులు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. చిన్న పిల్లల గుండె ఆపరేషన్స్ విషయానికి వస్తే..........

(అంతరాయం)

అధ్యక్షా, గణేష్ అనే వ్యక్తి ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ గార్కి ఒక అర్జీ పెట్టుకొన్నాడు. '' నా పేరు మాలోతు రవి, గ్రామం బాబూ నగర్, అమీనా బాద్ మండలం, జిల్లా వరంగల్ జిల్లా, నేను నిరుపేద లంబడ కమ్యునిటీకి చెందిన వాడను, నాకు భూమి లేదు. అంత్యోదయ స్కీమ్‌లో లబ్దిదారుడను, నాకు ముగ్గురు పిల్లలు. అందులో ఒకడు గుండెజబ్బుతో బాధ పడుతున్నాడు. సుమారు ఒకటిన్నర సంవత్సరం నుండి హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తీసుకురావడం జరుగుతోంది. ప్రతి పర్యాయం నాకు మూడు నుండి నాలుగు వందల రూపాయలు ఖర్చు అవుతోంది. కాబట్టి ప్రయాణపు ఖర్చు నిమిత్తం అప్పు చేయాల్సివస్తోంది. దయచేసి ఆర్థిక సహాయం చెయాల్సిందిగా మనవి'' అని అర్జీ పెట్టుకొన్నాడు. ఆరోజు రెండు లక్షల మందికి గుండె ఆపరేషన్స్ చేయిస్తామని అన్నారు. మరి ఎందుకు చేయడం లేదు.

(అంతరాయం)

మంచి పనిచేసినప్పుడు మెచ్చుకొంటాము. లేకపోతే చెపుతాము.

ఛైర్మన్ :- మీరు 1.20 ని.లకు ముగించాలి. లేకపోతే మీరే డిసైడ్ చేసుకోండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి :- మీరు కేవలం 562 మందికి మాత్రమే ఆపరేషన్స్ చేయించిన పరిస్థితి ఉంది. టీచింగ్ ఆసుపత్రుల్లో సిబ్బంది లేరు. మందుల కొరత చాలా ఉంది. హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగం తీవ్రంగా వ్యాప్తి చెందుతోంది. జనాభాలో ఒక శాతం మందికి ఈ రోగం ఉంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రం ఎంతో నష్టపోతుంది. ప్రొడక్టీవ్ ఏజ్ గ్రూప్ అంతా దీని బారిన పడే పరిస్థితి ఉంది. హెచ్.ఐ.వి. ఎయిడ్స్‌పై ప్రచారం గ్రామ గ్రామానికి తిరిగి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రజలను చైతన్యవంతులను చేసి దీనిని అరికట్టాల్సి ఉందని తెలియజేస్తున్నాను.

విద్యా రంగానికి వస్తే, 2004 నుండి డి.ఎ.సి. జరగలేదు. దాదాపు ఒకటిన్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. బదిలీల్లో రాజకీయ జోక్యం బాగా పెరిగింది. కౌన్సిలింగ్‌లో అక్రమాలు జరుగుతున్నాయి. ఆదర్శవంతంగా పాఠాలు చెప్పాల్సిన టీచర్లు

పోట్లాడుకొంటున్నారు.  పాఠాలు చెప్పవలసిన వారిపై లాఠీ చార్జీ చేయిస్తున్నారు. ఈ ప్రభుత్వానికి విజన్ లేదు.  మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు.  వంట వారిని కూడా మారుస్తున్నారు.  ఇది ఏక్కడి రాజకీయం.  'ఉట్టికి ఎక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కినట్లు' నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సును ప్రవేశపెడతామని అంటున్నారు.  విద్యార్థి లోకాన్ని ఆందోళనకు గురిచేస్తున్నారు.   అంతా రాజకీయమే.  విద్యా వ్యాపారంపై హైకోర్టు మొట్టికాయలు వేసింది.

స్థానిక సంస్థల విషయానికి వస్తే , ఎన్నికల ముందు స్థానిక సంస్థలను బలోపేతం చేస్తామని అన్నారు.  మొట్టమొదటి ఫైలు పై సంతకం చేస్తామని, అన్ని అధికారాలు, ఫండ్స్ బదలాయిస్తామని చెప్పి, సర్పంచ్‌ల  చెక్ పవర్‌ని రద్దు చేశారు.   మహిళలని కూడా చూడకుండా సర్పంచులపై లాఠీ ఛార్జీ చేయించారు.  బూట్లతో తొక్కించారు.   స్థానిక సంస్థలను బలోపేతం చేస్తామని చెప్పాలని కోరుతున్నాను.  అధికారం  విషయం చూస్తుంటే,  ఇందిరమ్మ గ్రామాల ఎంపికలో స్థానిక సంస్థలకు ఒక్కదానికైనా మీరు ప్రాతినిధ్యం ఇచ్చారా. అంతా కాంగ్రెస్ కార్యకర్తలదే ఈ రోజ వారు సర్వాంతర్యాములుగా అయిపోయారు.

ఛైర్మన్ :-  రెండు నిమిషాలు.  ముగించండి.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, వారు (పాలకపక్షం) నన్ను ఇబ్బంది పెడుతున్నారు.  నాకు మాట్లాడడానికి మరింత అవకాశం ఇవ్వాలి.   మునిసిపలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 'నగరబాట' కార్యక్రమాన్ని పెట్టారు.  దీని ద్వారా ప్రజలకు రూ. 7149 కోట్ల విలువైన హామీలను ఈ ప్రభుత్వం ఇచ్చింది.  శిలాఫలకాలను వేశారు.  నేను వనపర్తి వెళ్లి చూశాను.  అక్కడ ఆ శిలాఫలకాలు స్మశానంలో ఫలకాల్లాగా ఉన్నాయి.  ఒక్క దానికి మోక్షం లేదు.   వరల్డ్ బ్యాంకు లోను రూ.1380 కోట్లు వస్తుందని అన్నారు.  అది సాధించడంలో విఫలమయ్యారు.  పిలిచిన టెండర్లు నిలిచిపోయాయి.  ఎన్నికల్లో హామీలు ఇచ్చారు.   నగరబాట ఉద్ధేశ్యం మరచి, నగర బాటలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేయకుండా,  కేవలం మీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం పనిచేసినట్లు కనిపిస్తోంది.  మండల పంచాయితీ ఎన్నికలు వస్తున్నాయి.  ఇప్పటికే 25 పల్లెబాట కార్యక్రమాలు చేశారు.  45వేల  అర్జీలు తీసుకొన్నారు.  వీటిని ఆర్థిక తదితర శాఖలకు పంపించామని చెప్పారు.  మా దగ్గర నుండి వెళిపోయాయి అని అనుకొంటున్నారు.  కాని అవి ఆయా శాఖల్లో దుమ్ముకొట్టుకుపోతున్నాయి.  ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైన విధానం.  మునిసిపల్ ఎన్నికల్లో పాటించిన విధానాన్నే  పంచాయితీ ఎన్నికల్లో కూడా పాటించాలని వారు అనుకొంటున్నారు.  మునిసిపల్ ఎన్నికల ముందు ఇచ్చిన  రేషన్ కార్డులకు రేషన్ ఇచ్చారా,  ఈ రోజు ఐరిష్ టెక్నాలజీ పేరుతో పది లక్షల కార్డులను తొలగించే కార్యక్రమం చేపట్టలేదా. ఇది వాస్తమా, కాదా.  పంచాయితీ ఎన్నికల్లో  ఈ రోజు ఇందిరమ్మ పథకం, ఆదర్శ గ్రామాలు అంటున్నారు.  ఈ రోజు అనుమానాలు వస్తున్నాయి.

ఛైర్మన్ :-  మీరు ముగించండి.

మ.1.20

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, వీళ్ల ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, ఇది కాంగ్రెస్ హస్తం, పేదల హస్తం అన్నారు.  ఇది పేదల మీద భస్మాసుర హస్తం అయినది. ఇప్పుడు బడ్జెటులో చెప్పాను.   కాంగ్రెస్ పార్టీ వారు 144 హామీలు ఇచ్చారు.  హామీల సంగతి చూస్తే, అవి ఇవాళ బుట్టదాఖలా అయినాయి. ఒక్క హామీ అయినా మీరు నెరవేర్చారా?  ఇవాళ ఉచిత విద్యుత్ చూడండి దానికి తూట్లు పొడిచారు.  ఒక బల్బు ఉన్నవారికి, బీద వారి ఇంటికి  ఉచిత కరెంటు,  డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకే రుణం,  రాష్ట్రంలో ఖాళిగా ఉన్న ఉద్యోగాలు, ఎస్.సి., ఎస్.టి.,  బాక్‌లాగ్ పోస్టులు 6 నెలలో భర్తీ. ఎపిపిఎస్‌సి ద్వారా ప్రతి సంవత్సరం పోస్టులు భర్తీ, 8 లక్షల గృహాలు నిర్మించడం,  మహిళల పేరట ఆస్తులు కొనుగోలు చేస్తే  రిజిస్ట్రేషన్ చార్జీలలో బారిగా రాయితీ. డ్వాక్రా మహిళలకు గ్యాస్ సిలండర్‌పై సేల్సు ట్యాక్స్ తగ్గింపు. బెల్టు షాపులు రద్దు  అది రోశయ్యగారికే తెలుసు. రైతులు తీసుకున్న రుణాలపై వడ్డీ మాఫీ. జాతీయ బ్యాంకుల్లో వలే సహకార బ్యాంకులలో రైతాంగానికి ఒన్ టైమ్ సెటిల్‌మెంటు.  90 శాతం సబ్సిడిపై డ్రిప్ ఇరిగేషన్,

కాలపరిమితి మించి పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి. సంవత్సరానికి 180 రోజులు వ్యవసాయ కార్మికులకు పని. వృద్ధాప్య పెన్షన్ను 225 రూపాయలకు పెంపు.

చైర్మన్: నేను ముందరేచెప్పాను 1.20 నిమిషాలకు మీరు క్లోజ్ చేయాలి. మీకు అడ్వాన్సుగాచెప్పాను, మీరు క్లోజ్ చేయాలని, కన్‌క్లూడ్ చేయండి.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఏమో మస్తుగా హామీలు ఇస్తున్నారు కాని రోశయ్యగారు ఒక్క పైసా ఇవ్వరు. ఇది ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నది.

(అంతరాయం)

(ఈ దశలో డా.ఎన్.జనార్థన రెడ్డి తనకు తగినంత సమయం కేటాయించడం లేదని గౌ. సభాపతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు)

చైర్మన్: మీరు కన్‌క్లూడ్ చేయండి, మీరు చైర్‌న్ త్రెటన్ చేస్తారా? మీకు స్పీకర్‌గారు వన్ అవర్ ఇచ్చారు. మీరు మాట్లాడకపోతే కూర్చోండి. మీరు ఆ విధంగా త్రెటెన్ చేస్తే మంచిది కాదు.మీరు కన్‌క్లూడ్ చేయండి.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం 4,507 ఎకరాలు రైతుల దగ్గర తక్కువ ధరకు కొని కంపెనీలకు నామ మాత్రం రేటుకు కేటాయించారు. ఎకరానికి కోటి రూపాయలు విలువచేసే భూములు, పేద ప్రజలకు ఉపయోగపడే భూములు ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంది. నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. హౌసింగ్ బోర్డు ఎవరి కోసం ఏర్పాటు చేశాము? పేద,మధ్య తరగతి కుటుంబాల కోసం,పేదల దగ్గర, రైతుల దగ్గర అతి తక్కువ ధరకు ఈ భూములు తీసుకొని లక్షల రూపాయలకు మధ్యవర్తులకు అమ్మి కోట్ల రూపాయలు రియల్ ఎస్టేట్ వ్యాపారం, కమర్షియల్ పర్పస్ కోసం వాళ్లు ఉపయోగించుకుంటున్నారు. ఈ రోజు పట్టణ భూపరిమితి పందారం చేసి వేస్తున్నారు. రైతుల భూమి 3 వేలు 4 వేల రూపాయలు గజం వున్నది. ఇవాళ ఎకరాలు, ఎకరాలు అక్రమంగా పర్మిషన్ ఇచ్చి వేసి కోట్ల రూపాయలు ప్రభుత్వానికి రావలసిన దానిని మొత్తం కొట్టి వేస్తున్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు చూస్తే అంతా ఎట్లా వున్నది. రాజకీయ లబ్ది కోసం పాము మెలికలు తిరిగినట్లు తిరుగుతుంది. 198 ఎకరాలు ఎవాక్యు ప్రాపర్టీ క్రింద చూపించి గొందరగోళం చేశారు. దానిని ఆ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దానిని మానుకోమని చెబుతున్నాను. రత్నాల ఆభరణాల పార్కు, ఫార్మాఫార్మసి, ఇట్లా అన్నీ మొత్తం 4507 ఎకరాలు ఉన్న లిస్టు మీకు పంపిస్తున్నాను. పోలీసు శాఖకు కేటాయించిన బడ్జెటు ప్రభుత్వ ఖజానా నుంచి ఇవ్వాలి. కొంతమంది పోలీసు ఆఫీసర్సు ఎట్లా అయినారు అంటే, వాళ్లు ఏదో గాంధీభవన్ నుంచే జీతాలు వస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు కాంగ్రేస్ పార్టీ అయితే మాట్లాడు లేకపోతే లేదు అని చెప్పి ఎవరైనా అన్యాయం జరిగితే పిటిషన్ తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళితే పిటీషన్సు తీసుకోకుండా ఉల్టా వాళ్ల మీదే కేసు పెట్టే విధంగా శాంతిభద్రతలు ఉన్నాయి అని చెప్పి మనవిచేస్తున్నాను. ఇవాళ అధికార పార్టీ ఎంఎల్ఏ ఏది చెబితే అదే జరుగుతుంది. మొన్న మా మండల అధ్యక్షురాలి భర్త మీద అక్రమంగా కేసు పెట్టి జైల్‌కు పంపించారు.నేను ఇక్కడ దీని మీద స్పీచ్ ఇస్తావుంటే, అక్కడ అక్రమ కేసు పెట్టి జైల్‌కు పంపించారు. ఇక్కడ మేము ఉండకూడదా? ప్రతిపక్షం వాళ్లు నిల్వకూడదా? రాష్ట్రంలో బ్రతకకూడదా? ఈ రాష్ట్రాన్ని విడిచిపెట్టి వేరే రాష్ట్రంలో బ్రతకాలనా? ఇంత దుర్మార్గం పరిపాలన గతంలో ఎన్నడూ లేదు. ఇవాళ సతీష్‌రెడ్డిని ఏ విధంగా జైల్‌కు పంపించారు? అది కూడా చెప్పమని చెబుతున్నాను. కాంగ్రెస్ వారికి ఎవరెవరికో గన్‌మెన్‌లు ఇస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో లైఫ్ త్రెటన్ ఉన్న వాళ్లకి సెక్యూరిటి ఇవ్వడం లేదు చెప్పి నేను మనవిచేస్తున్నాను. ఈ రోజు 4 వేల మంది రౌడీ షీటర్సును గాలికి వదిలివేసినారు. ఇప్పుడు ఎట్లా వున్నది అంటే మాఫియాలుగా తయారు అయిపోయి భూకబ్జాలు చేస్తున్నారు ఈ రాష్ట్రం పూర్తిగా అన్ని పట్టణాలలో దుర్భరంగా ప్రజల పరిస్థితులు ఉంటున్నాయి. వాళ్లు అందరిని భయభ్రాంతులను చేస్తున్నారు. మాభూములు ఆక్రమించుకుంటున్నారు ఈ రోజు సామాన్యులకు బ్రతుకుతెరువు లేకుండా పోయింది, రక్షణ లేకుండా పోయింది. కేంద్రంలో రాష్ట్రం తరుపున 29 మంది కాంగ్రేస్

ఎంపిలు ఉన్నారు. ఇద్దరు క్యాబినెట్‌లో ఉన్నారు, 8 మంది ఎంఎయుస్‌లుగా ఉన్నారు. ఈ రాష్ట్రానికి ఏమి జరిగిందని చెప్పి అడుగుతున్నాను. ఒక ఆయన ఏమో ఇంట్లో నుంచి బయటకు వెళ్లడు, టిఆర్ఎస్ ఆయన. ఇంకో ఆయనకు రాష్ట్రం పట్టదు. ఈ8 మందికి ఏమి అధికారాలు ఉన్నాయో తెలియవు. ఒక ఫ్యాన్, ఒక ఫోన్, ఒక విమానం, ఒక ప్యూన్ మాత్రమే వుంది. మన ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రానికి ఏ విధంగా నిధులు తీసుకుని పోతావున్నది. బడ్జెటులో యాలకేషన్ కేంద్రం నుంచి వస్తావున్నదా? ప్రాజెక్టుల గురించి తెస్తామని అన్నారు. అది ఏదని చెప్పి నేను అడుగుతున్నాను. ఇవాళ శాసన సభ్యులు అందరు నా సోదరులు, అందరికి కొన్ని హక్కులు ఉన్నాయి, కాదనను. కాని ముఖ్యమంత్రిగారు అధికార పార్టీ శాసన సభ్యులు చెప్పినట్టు నడుచుకోవాలని చెప్పడం స్థానికంగా రెవెన్యూ, పోలీసు అధికారులు కేవలం రూలింగ్ పార్టీ ఎంఎల్ఏలు చెప్పినట్టు నడుస్తున్నారు. ఇవాల ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను ఇష్టం వచ్చినట్లు బదిలీ చేసి వాళ్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు. ఇవాళ ప్రచారానికి అని పెద్ద పెద్ద హోర్డింగ్స్ పెట్టినారు. ఈ యొక్క ప్రభుత్వం అడ్వైజరీలను నియమించుకోవచ్చు, తప్పు ఏమి లేదు. ఇవాళ జి.ఒ.ఎం.ఎస్. నెం .128 ప్రకారం డాక్టర్ కె.వి.పి. రామచంద్రరావుగారిని అపాయింమెంటు చేశారు.

మ.1.30

శ్రీ నాదెండ్ల మనోహర్: అధ్యక్షా, సుమారు 2 గంటలసేపు సభ్యులు అనేక అంశాలపైన మాట్లాడారు. బడ్జెట్‌పైన మనం చర్చించుకోవాలి. ఎలక్షన్ మేనిఫెస్టోపైన చర్చ కోసం మనం ఇక్కడకు రాలేదు. రాష్ట్ర బడ్జెట్‌గురించి, ప్రభుత్వ విధానాలగురించి రాబోయే రోజులలో చేయబోయే కార్యక్రమాలగురించి వివరించే బాధ్యత మాపైన కూడా ఉన్నది.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ……………….. (అంతరాయం)

ఛైర్మన్: కూర్చోండి.

శ్రీ నాదెండ్ల మనోహర్: నాలుగు రోజులుగా చర్చ సాగుతున్నది. గత నాలుగు రోజులుగా ఇదేవిదంగా సభను స్థంభింపచేసి బడ్జెట్‌పై చర్చను కొనసాగనీయకుండా చేస్తున్నారు. సుమారు రూ.65,000 కోట్లతో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రత్యేకమైన బడ్జెట్ ఇది. రాష్ట్రంలోని ప్రజలు గమనిస్తున్నారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ……………….. (అంతరాయం)

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e., Tuesday, the 28th Day of 2006.

(Then the House adjourned at 1.32 a.n. to meet again at 8.30 a.m. on Tuesday, the 28th Day of 2006.)